A-000249

Vol: I
No: 1

19th January, 1974.
(Saturday)
29th Paush, 1895 S.E.

# ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| Announcements: | Pages |
|---|---|
| re: (1) Placing of a True copy of Governor's Address on the Table of the House. .. | 1 |
| (2) Panel of Chairmen. .. | 1 |
| **Condolence Motions:** | |
| re: Demise of Sri C. Rajagopalachari, Ex-Governor-General of India. .. | 2 |
| re: Demise of Sri Kakani Venkataratnam, M.L.A. .. | 14 |
| re: Demise of Sri A. Balarami Reddy, Ex-M.L.A. .. | 33 |
| re: Demise of Sri Arege Ramaswamy, Ex-M.L.A. .. | 33 |
| re: Demise of Sri D. Anjaneyulu Naidu, M.L.A. .. | 40 |
| re: Demise of Sri T. Chandrasekhara Reddy, M.L.A. .. | 40 |
| re: Demise of Sri V. Kasi Ram, M.L.A. .. | 40 |
| re: Demise of Sri A. Madhava Rao, Ex-M.L.A. | 40 |
| re: Demise of Sri Siddaiah Naidu, Ex-M.L.A. .. | 40 |
| re: Demise of Sri B. P. Sesha Reddy, Ex-M.L.A. .. | 40 |
| re: Demise of Sri Kalluri Subba Rao, Ex-M.L.A. .. | 40 |
| re: Demise of Sri D. V. Ramaswamy, Ex-Member of Composite Madras State Legislative Assembly. .. | 40 |
| re: Demise of Sri Addakula Lakshmi Naidu, Ex-M.L.A. .. | 40 |


PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1975

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri P. Ranga Reddy

**Deputy Speaker :** Sri G. Jagannath Rao

**Panel of Chairmen:**
1. Sri Kaza Ramanatham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary :** Sri A. Shanker Reddy, B.A., LL. B.

**Assistant Secretary :** Sri E. Sadasiva Reddy.

*Chief Reporter* : Sri K. Kutumba Rao

Vol. I.
No. 2

21st January, 1974.
(Monday)
1st Magh, 1895 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| | | PAGES. |
|---|---|---|
| Point of Order : | | |
| re: Delegation of Business standing in the name of Chief Minister to other Ministers. | .. | 53 |
| Oral Answers to Questions. | .. | 54 |
| Written Answers to Questions. | .. | 83 |
| Unstarred Questions and Answers. | .. | 83 |
| Announcements : | | |
| re: Return of the A. P. (Andhra Area) Tenancy (Amendment) Bill, 1970 by the President of India for reconsideration. | .. | 90 |
| re: Furnishing of uncorrected and unedited extracts of speeches of Members of the House on 27-11-71 to the High Court of Judicature, Hyderabad. | .. | 91 |
| re: Resignation of the Membership of the Assembly by Sri B. Ratnasabhapathy. | .. | 91 |
| re: Change in the Party position | . | 91 |
| Business of the House. | .. | 91 |
| Calling attention to Matters of Urgent Public Importance: | | |
| re: Death of three persons on Car Festival Day at Tirumala Hills on 6-10-73. | .. | 92 |
| re: Execution of minor irrigation schemes in Srikakulam district. | .. | 96 |


(Contd. on 3rd Cover.)

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD.
1975

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri P. Ranga Reddy

**Deputy Speaker :** Sri C. Jagannatha Rao

**Panel of Chairmen :**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary :** Sri A. Shanker Reddy, B.A., LL. B.

**Assistant Secretary :** Sri E. Sadasiva Reddy.

*Chief Reporter :* Sri K. Kutumba Rao

CO'TFNTS– Contd.


| | Pages |
|---|---|
| ›int of Order : | |
| re: Continuance of Deputy Speaker after the appointment as Chairman of the Planning and Development Committee .. | 98 |
| aders laid on the Table of the House: | |
| re: Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Ordinance, 1974 (A. P. OrdinanceNo. 1 of 1974.) .. | 98 |
| re: Thirtieth Annual Report of M/S. Hyderabad Chemicals and Fertilizers Ltd for 1971-72. .. | 98 |
| re: G. O. Ms. No. 1402, Home (Transport-I) Dept. dt. 27 10–73 containing amendment for the A. P. Motor Vehicles Rules, 1964. .. | 98 |
| re: Notification issued in G O. Ms No 2580, Home, Dt. 5-11-73 under the A. P. Motor Vehicles Taxation Act, 1963. .. | 99 |
| re: Amendment to the A. P. Municipalities (Duty on Transfers of Property) Rules, 1965. .. | 99 |
| re: Papers laid on the Table of the House in Pursuance of Rule 359- Letter No. Rs. 1/61/73-B dated 7-1-74 from the Secretary General, Rajyasabha. .. | 99 |
| aper Placed on the Table: | |
| re: Report on the decisions of the Business Advisory Committee. .. | 99 |
| re: Presentation of the Supplementary Estimates of Expenditure for 1973-74. .. | 100 |
| Announcement: | |
| re: Time for receipt of cut motions in respect of Supplementary Estimates of Expenditure for 1973-74. .. | 100 |
| Government Bills: | |
| The Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1974. (Introduction) .. | 101 |
| Motion of Thanks on the Address by the Governor. (Discussion continued) .. | 101 |

Vol: I
No: 8

22nd January, 1974.
(Tuesday)
2nd Magh, 1895 S.E

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| Oral Answers to Questions. | .. | 187 |
| (Postponement of question No. 41 (575) | | |
| Matters under Rule 341: | .. | 157 |
| re: Statement of Industries Minister regarding Central Assistance. | .. | |
| re: Meetings of Zilla Parishads during Assembly Sessions. | .. | |
| Point of Information: | .. | 161 |
| re: Intimation of the Arrest of Smt. J. Eswaribai during suspension of the Assembly. | .. | |
| Calling Attention to Matters of Urgent Public Importance: | .. | 162 |
| re: Delay in issuing permission for grant of licences for Millers | .. | |
| re: Law and Order situation in Rayalaseema area. | .. | |
| Papers laid on the Table of the House: | .. | 160 |
| (1) Annual Report of the A. P. Mining Corporation Ltd., Hyderabad for the years ended 31-3-72 and 31-3-73. | .. | |
| (2) Annual Programme and Budget for 1973-74 and Supplementary Budget for 1972-73 of the A. P. Housing Board | .. | |

Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH.
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1975

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri P. Ranga Reddy

**Deputy Speaker :** Sri C. Jagannatha Rao

**Panel of Chairmen :**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary :** Sri A. Shanker Reddy, B.A., LL. B.

**Assistant Secretary :** Sri E. Sadasiva Reddy.

*Chief Reporter :* Sri K. Kutumba Rao

CONTENTS—contd.

PAGES.

(3) Amendment to Schedule I to the A. P. Housing Board Rules, 1959. .. 169

(4) Notification issued with G.O. Ms. No. 761, Revenue, dated 28-8-73 amending the A. P. General Sales Tax Rules, 1959. .. 169

:ament Motions:

(1) Constitution of the Committee of Privileges. .. 169

(2) Constitution of the Committee on Subordinate Legislation.. 170

-rnment Bills:

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1974 (Introduced). .. 171

.on of Thanks on the Address by the Governor .. 171
(Discussion Continued.)

Vol. I
No. 4

23rd January, 1974.
(Wednesday)
3rd Magh, 1895 S. E.

# ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. .. | 219 |
| Ruling of the Speaker: | |
| re : Allocation of Business amongst Ministers. .. | 248 |
| Point of Information: | |
| re : Diversion of chemical fertilizers from Visakhapatnam port to other States. .. | 249 |
| Calling attention to Matters of urgent Public Importance : | |
| re: Availability of chemical fertilizers at Government rates. . | 258 |
| re: Diversion of water from Vamasadhara for the use of Steel Plant at Visakhapatnam. .. | 267 |
| re: Enhancement of unit rate of electricity for agricultural consumption. .. | 269 |
| Announcement: | |
| re: Nomination of Members to the Business Advisory Committee. .. | 273 |
| Papers laid on the Table of the House: | |
| 1. Annual Administration Report of the A. P. Khadi and Village Industries Board for 1971-72. | 274 |

(Contd. on 3rd Cover.)

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1975

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker** : Sri P. Ranga Reddy

**Deputy Speaker** : Sri C. Jagannatha Rao

**Panel of Chairmen**:
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary** : Sri A. Shanker Reddy, B.A., LL. B.

**Assistant Secretary**: Sri E. Sadasiva Reddy.

*Chief Reporter* : Sri K. Kutumba Rao

CONTENTS—contd. PAGES.


2. 52nd Annual Report of M/s The Singareni Colleries Co. Ltd. for the year ended 31-3-1973. .. 274

3. Notifications re : amendments to A. P. Motor Vehicles Rules, 1964. .. 274

Government Motions:

re: Constitution of the Committee on Public Undertakings. .. 274

Government Bills:

1. The A. P. General Sales Tax (Amendment) Bill 1974 (Introduced) .. 275

2. The A. P. General Sales Tax (Second Amendment) Bill, 1974 (Introduced) .. 276

3. The A. P. Entertainments Tax (Amendment) Bill, 1974. (Introduced) .. 276

4. The A. P. Motor Vehicles Taxation (Amendment) Bill, 1974. (Introduced) 276

Motion of Thanks on Address by the Governor (Discussion Continued). .. 277

Vol. I

No. 5.

24th January, 1974
(Thursday)
4th Magh, 1895, S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. | .. 305 |
| (Question No. 66 (1507-S)-Postponed) | |
| Short-Notice Questions and Answers | .. 326 |
| (Question. No. 7:-B (3447-2) Postponed) | |
| Written Answers to Questions. | .. 333 |
| Announcement: | |
| re : Time for receipt of amendments to the A. P. Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1974. | .. 347 |
| Calling attention to matters of Urgent Public Importance : | |
| re : Acquisition of land at Yousufguda from a private party by the Housing Board. | .. 347 |
| re : Need to fill up all vacancies in the Panchayat Raj Department. | .. 350 |
| re : Strike notice served by the workers of Jute Mills in the State. | .. 351 |
| re : Need to fill up all categories in Government Colleges. | .. 352 |

[ Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1975

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri P. Ranga Reddy

**Deputy Speaker :** Sri C. Jagannatha Rao

**Panel of Chairmen :**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary :** Sri A. Shanker Reddy, B.A., LL. B.

**Assistant Secretary :** Sri E. Sadasiva Reddy.

*Chief Reporter :* Sri K. Kutumba Rao

rs Laid on the Table of the House :

. Andhra Pradesh Excise (Mohwa Flowers) Rules, 1973. .. 3..

Notification issued in G. O. Ms· No· 1235, F & A (For III) Dept. Dt. 14-11-73 under the Forest Act, 1967. .. 353

Annual Report of the working of the Nizam Sugar Factory Ltd., for the year ended 30-9-71. .. 353

Annual Report of the working of the Nizam Sugar Factory Ltd., for the year ended 30-9-72. .. 353

sentation of the Report of the Committee on Public Accounts. .. 354

vernment Bills :

The Andhra Pradesh Excise (Amendment) Bill, 1974 (Introduced). .. 354

The Andhra Pradesh Districts (Formation) Bill, 1974 (Introduced)· .. 354

otion of Thanks on the Address by the Governor (Discussion Concluded). .. 354

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

First day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 19th January, 1974.

The House met at Half-Past Eight of the clock.
(Mr. Speaker in the Chair)

### ANNOUNCEMENTS

re : (1) Placing of a True Copy of Governor's Address on the Table of the House.

మిస్టర్ స్పీకర్ :—సభవారికి ఒక ప్రకటన చేయవలసి యున్నది. జనవరి 18 వ తేదీ గవర్నరుగారు సభవారికి చేసిన ప్రసంగము యొక్క ప్రకటన మేజాపై పెట్టబడినది.

re : (2) PENAL OF CHAIRMEN.

మిస్టర్ స్పీకర్ :—ఈ మూడవ సెషన్‌కు ఈ క్రిందివారు తాత్కాలిక అధ్యక్షులు.

1. శ్రీ కె. రామనాధం.
2. శ్రీ బి. ఎల్లారెడ్డి.
3. శ్రీమతి డి. ఇందిర.
4. శ్రీ ఎమ్. ఎల్లప్ప.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అధ్యక్షా, ఈ ప్రొసీడింగ్సులో నిన్న అసెంబ్లిలో ఏమేమి జరిగిందో రికార్డులో రావాలిగదా ? గవర్నరుగారు వచ్చారు చదివారు, వెళ్ళారు అని యున్నది.

మిస్టర్ స్పీకర్ :—పూర్తి ప్రొసీడింగ్స్ వచ్చినప్పుడు అవి కనపడతాయి. అప్పుడు కనబడకపోతే అధ్యక్షుని దృష్టికి తీసుకురండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అసెంబ్లి మెంబరు ఏమిమాట్లాడినాగాని రావాలి. అది ఎందుకురాలేదు ?

మిస్టర్ స్పీకర్ :—బులెటిన్ అంటే వివరాలు రావు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—వాక్ అవుట్ చేసినట్లయినా రావాలిగదా ?

---

An asterisk before the name indicates correction by the Member.

## CONDOLENCE MOTIONS

### re : DEMISE OF SRI C. RAJAGOPALACHARI, EX-GOVERNOR GENERAL OF INDIA

Sri J. Vengal Rao :—Sir, I beg to move :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri C. Rajagopalachari, former Governor General of India and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker :—Motion moved.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, శ్రీ రాజగోపాలచారిగారి మరణంపట్ల ఈ సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. తమకు తెలియనిదికాదు. భారతదేశంలోనే గాక ప్రపంచంలో కూడ రాజగోపాలచారిగారిని ఎరగనటువంటివారు లేరు. మన కాలంలో మన దేశంలో జన్మించిన మహాపురుషులలో వారు ఒకరు. వారు మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాకముందు గవర్నరు జనరల్‌గా యున్నారు. వెస్టుబెంగాల్ గవర్నరుగా కొంతకాలం ఉన్నారు. సెంట్రల్ హోమ్ మినిష్టరుగా ఉన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటిలో 20 సంవత్సరాలు పైగా యున్నారు. అనేకరంగాలలో అగ్రగామి నాయకులలో ఒకరు. చాల ధైర్యం కలిగినటువంటి వారు. ఏ సమస్యను అయినా ఆయన నమ్మినదానిని చెప్పడానికి మహాత్మాగాంధిగారిని కూడ వ్యతిరేకించిన సమయాలు ఉన్నాయి. వారు ఏమిఅనుకుంటే అది నిర్భయంగా చెప్పగలిగినవారు. యుగ పురుషులు. ఈ యుగంలో జన్మించిన వారిలో వారు మహా మేధావి. పుణ్యపురుషుడు. పూర్ణాయుర్దాయాన్ని కూడా అనుభవించారు. అటువంటవారి మరణంవల్ల మన దేశానికి చాల నష్టం. వారి మరణానికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :— అధ్యక్షా, శ్రీ రాజగోపాలచారిగారు జాతీయ విముక్తి ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించారు. మన భారతదేశంలో మేధా సంపత్తులు కలిగినవారిలో ఒకరు. చాల పదునైన ఆలోచన కలిగిన వ్యక్తి. ఆయన భావాలు నిష్కర్షగా, బహిరంగంగా చెప్పగలిగిన వ్యక్తి. రాజకీయాలలో మా పార్టీకి ఆయనకు చాల డైవర్జంట్ అభిప్రాయాలు, మద్రాసులో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మనమందరం శాసనసభలో ఉన్న అనుభవం ఉంది. నిండుకుండ వంటి వారు. ప్రోవోక్ చేయాలని ఎవరు ఏమి చేసినప్పటికి ప్రొవోక్ అయ్యేవారు కాదు. ముక్కుమీద కోపం ఉండేది కాదు. ఒక్కసారి ఆయన ప్రొవోక్ అయ్యారు. ఓపెన్‌గా అసెంబ్లిలో కమ్యూనిష్టు పార్టీ ఎనిమి నెం. 1 అని అన్నారు. రాజకీయాలలో అట్లాంటి వైఖరి మా ఉభయుల మధ్య ఉండేది. ఆయన చెప్పింది వాస్తవం కూడ. సూటిగా మాట్లాడే వారితో మేము కూడ డీల్ చేయడం సులభం. అడ్మినిస్ట్రేషన్‌లో అనేక విధాల వారు చొరవ చూపించారు. వృద్ధాప్యత. ఒక ముఖ్యమైన వ్యక్తిని భారత దేశం కోల్పోయింది. ఆయన మరణమునకు సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు) :—అధ్యక్షా, చక్రవర్తి రాజగోపాలచారిగారు యింటిపేరు, స్వంతపేరు కూడ సార్థకం చేసుకొన్నవ్యక్తి. ఇంటిపేరు చక్రవర్తి. గవర్నర్ జనరల్‌గా ఆ రోజులలో ఉండడం అంటే చక్రవర్తి కన్న పెద్ద. పరిపాలనా దక్షుడు. అనిపించుకున్నారు. అసలు పేరు రాజగోపాలచారి, రాజుతో ప్రారంభం అయింది. రాచరికం మర్యాదతో రాజరికం పదవి నిర్వహించడమే కాకుండా రాజకీయదక్షుడు, మహా మేధావి, ప్రజారంజకుడు అనిపించుకున్నారు. న్యాయశాస్త్ర కోవిదుడుగా రాణించారు. రాజకీయవాదిగా, ప్రజాశాలిగా పేరుపొందారు. క్లిష్టపరిస్థితులలో రాజకీయాలనుంచి విరమించిన తరువాత కూడ ముఖ్యమంత్రిగా ఉండడానికి, నేను గవర్నరు జనరల్‌గా ఉన్నాను మంచిది కాదేమోనని అనుకోలేదు. అవిభక్త మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మంచి పేరు సంపాదించుకున్నారు. మతాలకు కులాలకు అతీతుడుగా ఉండాలనే ఉద్దేశ్యంతో మహాత్మాగాంధితో వియ్యమందడం జరిగింది. స్వతంత్రపార్టీ స్థాపకులుగా కూడ వారు చిరస్థాయిగా నిలిచి పోయారు. వారులేని లోటు తీరనిది. దేశం ఒక మహావ్యక్తిని కోల్పోయింది. వారి మరణానికి సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియ జేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (یاقوت پور) - صدر صاحب - شری راجگوپال چاری کی تعزیت کے تعلق سے جو قرارداد ایوان میں پیش کی گئی ھے میں اپنی پارٹی کی طرف سے اسکی تائید کرتا ھوں - سچ تو یہ ھے کہ پیدا ھونا ھی موت کی دلیل ھے - لیکن پیدا ھونے سے موت تک لوگ جو کام کرجاتے ھیں انکے نقوش دلوں پر رھجاتے ھیں - شری راجگوپال چاری نے ھندوستان کی جو خدمت کی ھے، ھندوستان کے گورنر جنرل کی حیثیت سے جو کام کیا ھے، اسکے لئے میں اپنے دلی جذبات کا اظہار کرتا ھوں -

Sri. CH. Parasurama Naidu (Parvathipuram):-Chairman Sir, Rajaji is a real Rajarshi. His name brings to our memory the entire name of the Ghandhian Congress, the Congress of the glorious struggle of Independence, of attaining freedom from slavery lying dominated by the foreigners. His was role that was a standing inspiration for generation to come. He is one for intellect, for thinking, for exposition and for all qualities that a man is to deserve. His is a composite personality that is unparelled in the recent history of India. He is a man who could stand up to any opposition any debate. any issue; really one whom the nation has lost and can never be filledup. It is a very rare example of incarnation of great personalities in the sub-continent of India. It was in the year 1924 he had his historic role in the development of the Congress. That was the period that no changers and pro-changers were ranged agaist each other very sharply as to whether they should enter the Parliament or be outside and fight the foreign-domination. Rajaji and Ghandhiji these types of persons were all no-changers and not to enter. Why? There was Motilal Nehru, a great Constitutional Lawyer and C. R. Das, the man whose eloquence was famous for all its expression and exposition.

In 1924, in the Congress Session the debate was going on as to who should be the person for answering these greatmen, these gaints and intellectuals. Mahathmaji suggested Rajaji for the purpose. Rajaji, with his luster, exposition, clarity of thought, simplicity of style, terse language, was chosen for the purpose of answering these stalwarts on the opposition side and single-handed he managed with the thumping majority and no-changers had won and that was one of the critical periods of the Congress. It was his role in the Congress and it was with his courage of conviction, and in those days when our masses had been enslaved with his devotion to the poor, he stood as a guiding luminary.

In the year 1942 when the whole Nation was in struggle fighting with the foreigners and when the war was going on, this man had the courage to differ from Mahathmaji and other stalwarts of the Congress, and take the stand of offering a sort of compromise to the Britishers. That was the very unpopular step. But he took the courage into his hands and did it. All those who differred from the initial stand were converted ultimately. Ultimately he won and the people were converted. He took the most unpopular cause of the question of partition of India. Nobody was in favour of the partition of India. It was he who came forward with the solution and everybody had to ultimately accept it. No doubt, nobody was willing for it but still everybody had to accept it. That was his greatness. He is the man who is always a fearless thinker and till the last day he was like that. Even when he set up the Swathanthra Party, his courage of convition had to be really admitted.

When the Congress was in power and Panditji was at the height of his glory, he differred from him. He was 82 when he established the Swatanthra Party. 82nd year is an year of rest, is an year when a man requires rest. When he thought something he thought of putting it into practice, whether it was wrong or right. But still he had the courage of doing it. He carried on his struggle till the last moment. His thoughts were clear though he was old. I had the occassion to be him a number of times in the last stages. His is voice was qiute all right, and his voice did not falter. That is the great man we have lost It is no doubt normally to say 'May his soul rest in peace'. India not say that. I say, "May his soul not rest in peace but always guide us from above" and I bow to him.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :— అధ్యక్షా, నిన్న అగ్నిసంస్కారంతో ప్రారంభమైన అసెంబ్లీ నేడు తిలోదకాలదినంగా పరిణమించడం దురదృష్టకరం. శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచార్యుల వారి గురించి భారతదేశములోనేగాక, ప్రపంచములో తెలియని వారెవరూ లేరు. 'జగమెరిగిన బ్రాహ్మణునికి జందెమేల' అను సామెత ప్రకారంగా, వారిని గురించి మనం ఎంత చెప్పుకున్నప్పటికి అది తక్కువే అవుతుంది. ఆయన పుణ్యపురుషుడు, మేధావి. భారతదేశానికేగాక, ప్రపంచానికే అనేక సందర్భాలలో మార్గాలు చూపిన వ్యక్తి. అటువంటి మహాపురుషుడు యీనాడు మన మధ్యలో లేడు. ఇది మన దేశానికి తీరని లోటు. అటువంటి మహనీయుడు మరణించడం మద్రాసు రాష్ట్రానికి, భారతదేశానికేగాక, ప్రపంచానికి కూడా తీరని లోటు అని

నేను భావిస్తు, సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును హృదయపూర్వకముగా బలపరుస్తు, నా సంతాపమును తెలియజేస్తు, యీ సంతాపతీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును నేను బలపరుస్తున్నాను. రాజగోపాలాచారి గారు చాల పెద్దవారు: గొప్ప వారు. ఇది అందరికీ తెలిసినటువంటి విషయమే. 1952 లో నేను కౌన్సిలర్‌గా వుండగా, గవర్నరుజెనరల్‌గా వారు యిక్కడకు వచ్చినప్పుడు సికింధరాబాద్, హైదరాబాద్ కార్పొరేషన్స్ సంయుక్తంగాకలిసి, వారికి రిసెప్షన్ యివ్వడం జరిగింది. ప్రత్యేకమైన విషయమేమంటే ఆయన షెడ్యూల్డు కాస్ట్సువారిని తన దగ్గర బంధువులుగా చూసుకునేవారు. తండ్రిగారు చనిపోతే, బ్రాహ్మిన్స్ ప్రొటెస్టు చేసి వెళ్ళడానికి బాయ్‌కాట్ చేస్తే, షెడ్యూల్డుకాస్ట్సువారిని ఆయన ఆనాడు ఇంట్లో పెట్టుకుని, తన చేతులతో స్వయంగా వడ్డించారు. ఈనాడు మనమంతా కూడా ప్లాట్‌ఫారం మీద ఒకటి అంటాము, ఇంటికి పోగానే దానికి వేరుగా చెబుతాము, కానీ వారిలో అటువంటిదిలేదు. భాషా విషయమై పెద్ద గడబిడ జరిగినప్పుడు వారు నెహ్రూకు సలహా ఇచ్చారు. ప్రభుత్వ విధానం బాగా లేదు, దానివల్ల బ్లడ్‌షెడ్ వస్తుందని చెప్పారు. వారు చాల గొప్పవారు. ఈ సందర్భంలో నేనింతకంటే ఎక్కువగా చెప్పకుండా వారి మరణం పట్ల నా తరఫున, మా రిపబ్లికన్ పార్టి తరపున సంతాపం తెలియజేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—అధ్యక్షా, కీర్తిశేషులు రాజాజీ గారిని గురించి మాట్లాడడమంటే సూర్యునికి దివిటీ చూపడం వంటిది. వారిని గురించి మాట్లాడడం నా వంటివానికి నిజంగా ఒక సాహసమే అవుతుంది. మహాత్మగాంధీజీ తరువాత మహాత్మ కోవకు చెందిన మహానాయకుడు ఆయన. ఆయన రాజర్షి, గొప్ప తపస్వి. యావత్తు జాతికోసం తపస్సుచేసిన మహానాయకుడు ఆయన. గాంధీజీ వలెనే మాటలకు, చేతలకు, తారతమ్యం లేని నాయకుడు. అకళంక దేశ భక్తుడు, రాజనీతిజ్ఞుడు. ఈ దేశంకోసం, యీ జాతియొక్క నైతిక విలువలను కాపాడడం కోసం తపస్సుచేసిన మహానాయకులలో వారొకరు. ఆయన యావజ్జీవితం యీ దేశ స్వాతంత్ర్య సముపార్జనకోసం కృషిచేశారు. గొప్ప త్యాగాలు చేశారు. వారు కాంగ్రెసు పార్టీలో వుండి తాను నమ్మిన సిద్ధాంతాలకు, ఆశయాలకు ఆ పార్టీ ప్రక్కతోవ పట్టుతున్నదని అనిపించినప్పుడు యీ దేశంలో కాంగ్రెసు పార్టీకి ప్రత్యామ్నాయంగా స్వతంత్ర పార్టీని స్థాపించి ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి, నైతిక విలువలను కాపాడడానికి కృషి చేయగలననే మనస్థయిర్యం కలిగిన మహానాయకుడు ఆయన. ఆయన గొప్ప మనస్థైయిర్యం కలిగిన మహానాయకులనడంలో ఏ మాత్రం సందేహము లేదు. జాతీయ జీవనములో దేశపు నైతిక విలువలను కాపాడడానికీ, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికీ కృషిచేయడమే గాక, కేవలము ఒక రాజకీయముగా ఒక పార్టీని స్థాపించడమే కాక దేశంలో చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు అన్ని రంగాలలోని వ్యక్తులకు వారి సందేశాలను వినిపించడానికి వారు స్వరాజ్య పత్రికద్వారా వైజ్ఞానికంగా, సాంస్కృతికముగా చేసిన కృషి ఒక్క మనజాతివారే కాదు, ప్రపంచం

పరిష్కారం కావాలన్నా నైతిక విలువలకే ప్రాధాన్యత ఇచ్చేవారు. 1938లో ఆయన మద్రాసు రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయినారు. ఆ రోజులలో పదవులు ఎందుకు స్వీకరించాలనే ప్రశ్న ఉండేది. రాజ్యాంగాన్ని రెక్ చేయడానికే పదవులు స్వీకరిస్తున్నామని చెప్పి పదవులు స్వీకరించడం జరిగింది. ఆ విషయాలన్నీ తమకు తెలుసు. పాకిస్థాన్ స్వరూపం జిన్నాగారికే స్పష్టంగా లేని కాలంలో రాజగోపాలాచారి గారు ఆ డిమాండును కన్‌సీడ్ చేయడం మంచిదని చెప్పినారు. ఆ నాడు వల్లభాయి పటేల్ వంటి పెద్దలు రాజగోపాలాచారిగారి మీద విరుచుకుపడ్డారు. ఆయన దేశ ద్రోహి అనుకోడం కూడా జరిగింది. తదుపరి జరిగిన సంఘటనలు వారి దూరదృష్టికి నిదర్శనం. వల్లభాయి పటేల్‌వంటివారు వారి దూరదృష్టికి ధన్యవాదాలు అర్పించారు, క్షమార్పణచెప్పుకున్నారు. మహర్షులవలె దూరదృష్టి కలిగినవారు రాజగోపాలచారిగారు. వారుఎన్నో పదవులు అలంకరించినారు. గవర్నరుజనరలుగా పనిచేసారు. 1952 లో అదృష్టవశాత్తు నేనుకూడ మద్రాసు శాసనసభలో సభ్యునిగా ఉన్నాను. నేను ప్రతిపక్షంలో ఉన్నాను. పి. సి. సి. ఎన్నికల తరువాత ప్రకాశం పంతులుగారు రంగాగారు విడిపోయిన తరువాత ఏర్పడిన కె. ఎమ్. పి. పార్టీ తరపున ఎన్నికయి వచ్చాను. శ్రీకృష్ణగారు చెప్పినట్లుగా, అప్పటి పరిస్థితులలో భారతదేశం అంతటా కమ్యూనిస్టు పార్టీ ఆధిపత్యం వస్తుందేమోనని కమ్యూనిస్టు పార్టీవారు తమ హెడ్‌క్వార్టర్సును కలకత్తానుంచి మద్రాసుకు మార్చడానికికూడా ఆలోచించారు. అట్టి సందర్భంలో దేశాన్ని రక్షించిన వారు రాజగోపాలాచారి గారు. ఆ రోజులలో పది నిమిషాలు కూడా శాసన సభ నుంచి వెళ్లనిచ్చే వారు కాదు. ఆ నాడు రాజగోపాలాచారి గారు నెంబర్ వన్ ఎనిమీ కమ్యూనిష్టు పార్టీ, నెంబర్ టూ పి. డబ్ల్యు. డిపార్టుమెంటు అని చెప్పడం జరిగింది. సి. వి. కె. రావు గారు కూడా అప్పట్లో సభ్యులుగా ఉన్నారు. అట్లా అన్నప్పటికి రాజగోపాలాచారి గారు శ్రీకృష్ణ గారు. నాగిరెడ్డి గారు వంటి వారిపై మాకంటె కూడా ఎక్కువ గౌరవం చూపెట్టే వారు. ఏదైనా మంచి పని చేయాలన్నా, చేయతగినది. అనుకున్నప్పుడు వెంటనే నిర్ణయం తీసుకునేవారు. ఆ సందర్భంలో వృత్తి విద్య గురించి వారు నిర్ణయం తీసికోడం జరిగింది. డి ఎమ్. కె. డి. కే. పార్టీలవారు రాజగోపాలాచారి గారిని దుయ్యబట్టారు. ఆయన బ్రాహ్మణుడు కాబట్టి శ్రీవైష్ణవుడు కాబట్టి ఆవిధంగా చేసారని చాకలి వాడు చాకలివృత్తే ఎప్పటికి చేయాలా అని ఆయన్ను దుయ్యబట్టారు. వారిపై అభాండాలు వేశారు. వారు చెప్పింది ఒకటే-ఏదైనా వృత్తి విద్య చిన్నతనం నుంచి అలవాటు కావాలి అని. ఆ రోజున మాకు అందులోని ఇంప్లికేషన్స్ అర్థం కాలేదు కాని ఈ రోజున దేశంలోని నిరుద్యోగ సమస్య చూస్తుంటే వారుచెప్పిన దాని పరమార్థం తెలుస్తుంది. వ్యవసాయ కుటుంబం లోనైనా చిన్నతనం నుంచి నేర్చుకుంటే ఏదైనా వస్తుంది. అందరూ ఉద్యోగాలకు ప్రాకులాడవలసిన గతి పట్టదు. ఈ నాడు వృత్తి విద్యలు నేర్చుకోక పోక, వేరే విద్యలువల్ల ఉద్యోగాలు రాక ఉభయభ్రష్టత్వం ఉపరి సన్యాసం మాదిరి పరిస్థితులు మనం చూస్తున్నాం. ఆనాడుమాత్రం అర్థం చేసుకోలేకపోయాం. వారు గట్టిగా విశ్వసించినదానికి ధైర్య సాహసాలతో నిలబడేవారు. గాంధీజీనికూడా ఎదిరించినవారు కంట్రోల్సు విషయంలో వారు ఏమి చేసారో [illegible]గారు చెప్పారు. జవహర్లాలు నెహ్రూగారు కూడా కంట్రోల్సు తీసివేయడానికి వ్యతిరేకించారు. కిద్వాయిగారిని

మద్రాసు పిలిపించి నా రాష్ట్రానికి సంబంధించినంతవరకు నాకు వదిలివేయండి అని చెప్పి కంట్రోల్సు ఎత్తివేసారు. అటువంటి ధైర్యమైన నిర్ణయాలు ఆయన తీసుకునేవారు. ఆయన అమెరికా వెళ్ళినప్పుడు కెనడీగారిని కలిసారు. ఏ రాజకీయవేత్త ఏ మేధావి కూడా కెనడీగారిపై అంతటి ఇంప్రెషన్ను కలిగించలేదనే ఖ్యాతి పొందారు. అటువంటి రాజాజీ పోవడం ఎంతటి లోటో చెప్పనక్కరలేదు. వారు రామాయణం, భారతం, భాగవతం, తమిళంలోని కురల్ గ్రంథాలను చిన్నపిల్లలకు సైతం అర్థం అయ్యేట్లు అనువాదం చేసి ఘనతవహించారు. వారు చెప్పినవాటిని అంతోయింతో అనుసరించినట్లయితే దేశం బాగుపడుతుంది. వారిని స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— అధ్యక్షా, రాజగోపాలాచారి గారి మరణానికి సభా నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. తమకు తెలుసు—మీరు, నేను, ట్రెజరీ బెంచీలలో ఉన్న ఇద్దరు సభ్యులు, ప్రతిపక్షంలో ఉన్న ఒకరిద్దరు రాజ్యాంగం వచ్చిన తరువాత జరిగిన మొదటి ఎన్నికలలో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసన సభ ఏర్పడినప్పుడు సభ్యులుగా ఉన్నారు. సుమారు 22 సంవత్సరాల క్రితం విషయం. ఈ కాలంలో కొద్దిగానో గొప్పగానో మనం బ్రతికి ఉన్నాము. రాజగోపాలాచారి గారు చనిపోయినప్పటికి బ్రతికి ఉన్నావారిగానే మనం లెక్కవేయాలి ఎందుచేత ? ఏ మనిషి తన జీవిత కాలంలో సత్యానికై పోరాటం చేసి దానిని ఋజువు చేస్తారో వారు బ్రతికి ఉన్న వారికి ఆదర్శంగా నిలుస్తారు మీకు తెలుసును. అధ్యక్షా, రాజాజీ సభానాయకత్వంలో ఉండేటప్పుడు ఏ పద్ధతిలో ఆయన వ్యవహరించారో తెలుసును. అయితే మేము ప్రతిపక్షంలో ఉన్నా అప్పుడు కూడా. క్షమించండి మీరు ఏపక్షంలో ఉండేవారో నాకు తెలియదు. బహుశా ప్రతిపక్షంలో ఉండిఉంటారు.

మిస్టర్ స్పీకర్ :— లేదు నేను కాంగ్రెస్ పక్షంలోఉన్నాను.

శ్రీ సి.వి.కె రావు :— మీరు అప్పుడు కూడా కాంగ్రెసుపక్షంలో ఉండినారని సభానాయకులు సంతోషిస్తున్నారు. నేను కూడా సంతోషిస్తున్నాను. మీరు ఒక విషయం గమనించి ఉంటారు. నేను కూడా గమనించాను. ఆయిన శాసనసభ నడిపేటప్పుడు ఏ విధముగా ఒక విద్యార్థివలె శాసనసభలో సంపూర్ణంగా పాల్గొనేవాడో, సభానాయకుడుగా ఏ విధముగా ప్రవర్తించేవాడో శాసనసభలో సభానాయకుడిగా ఉన్నప్పటికి కూడ కొన్ని పరిస్థితులలో ప్రతిపక్షంలో ఉన్నట్లు ఏ విధముగా నటించేవాడో మీకు తెలుసును. ఇందాక మన మంత్రిగారు సుబ్బారాయుడుగారు ఒక విషయము చెప్పారు. ప్రతిపక్షం కమ్యూనిస్టులు నాకు ఎనిమీ నంబరు వన్ అన్నారు. పి.డబ్ల్యూ.డి. కరప్టు అడ్మినిస్ట్రేషన్ ఏదయితే ఉందో దానికి ఉదాహరణగా ఎనిమీనంబరు టూ అన్నారు. ఇక ఎనిమీ నంబరు త్రీ గురించి ఆయిన చెప్పలేదు. కాంగ్రెసు ఎనిమీ నంబరు త్రీ అంటున్నారు. కాంగ్రెసు పక్షంగురించి వేరు విధముగా అనడంలేదు. ఏదయితే అవినీతికి స్వార్థానికి ఆలవాలం అవుతున్నదో అందులో వాటి పాళ్లు ఎక్కువ ఉన్న విషయం గమనించినప్పుడు అలా అనక తప్పదు. ఆయన తన

సహచరులను ఎన్నుకునేటప్పుడు ఆరితేరిన ముఠానాయకులను ఎన్నుకోనలేదు. నిజానికి ఎక్కడా పేరు ప్రఖ్యాతి లేనటువంటి సామాన్యమైన సాదా మనుష్యులను మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. దాని మంచి చెడ్డల గురించి వ్యాఖ్యానం చేయబోవడంలేదు. రాజకీయాలు 22 సంవత్సరాల క్రితం కూడా చాలా క్లిష్టంగానే ఉంటూ ఉండేవి. ఎందుచేతనంటే రాజకీయాల పేరుతో స్వప్రయోజనం కోసం స్వార్థ పరులు తాపత్రయపడడం, పదవీ వ్యామోహంతో తాపత్రయపడడం పరిపాటిఅయినది. రాజాజీ ముఖ్యమంత్రిగా పదవిని ఆక్రమించలేదా? ఆయన ఆదర్శాలకోసం పోరాటం సాగించారు. పదవులను కోరేవారిని ద్వేషించడంలేదు. కాని పదవిలోకి మనిషిని తీసుకునేప్పుడు ఆ మనిషి యొక్క లక్షణాలు ఏమిటి? ఏ ధోరణితో వ్యవహరించాడు అని గమనించాలి అలాగమనించే మంచి ప్రవర్తన గల మనుష్యులనే తీసుకునేవారు రాజాజీ ఏ పార్టీకి చెందినప్పటికీ కూడా భారత దేశంలో ఒక యుగానికి చెందిన నాయకుడు. నేను ఆయన సిద్ధాంతాలతో ఏకీభవించడంలేదు, ఆయనను సంపూర్ణంగా విమర్శించేవాడిని. ఆయనకు మాకు వయస్సులో ఎంత తేడా ఉన్నప్పటికీ కూడా మేము చెప్పే ప్రతి మాటను ఆయన ఎంతో శ్రద్ధతో వినేవారు. విమర్శలను కూడ అతి జాగ్రత్తగా వినేవారు. ప్రతి పక్షంచేసే విమర్శలను ప్రత్యేకంగా వినేవారు అని చెప్పడానికి నేను గర్విస్తున్నాను. ఎందుచేతనంటే ప్రతిపక్షం రకరకాల విమర్శలు చేస్తుంటారు ప్రతిపక్షం అంతా విజ్ఞానానికి నిలయం అనే వాదంలేనే లేదు. ప్రతిపక్షంలో అనేక ధోరణులుంటాయి. కాని ప్రతిపక్షానికి వారు ప్రత్యేకత యివ్వడానికి కారణం వారు పరిపాలనా బాధ్యత వహించినప్పుడు లోపాలు తెలుసుకోవడం వారి ధర్మం కనుక ప్రతిపక్షం చెప్పేది ప్రతి విషయం ఆయన వినేవారు. శాసనసభ ప్రారంభించినప్పటి నుంచి అయిపోయేవరకు మంచినీళ్లు త్రాగడానికికూడా బయటకు వెళ్ళేవారుకారు. ఒక పీసాలోతెప్పించి త్రాగేవారు. ప్రతిపక్షం చెప్పే ప్రతిమాటా వినేవారు. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే ఆదర్శమైన శాసనసభా నాయకుడుగాఉంటూ శాసనసభ గౌరవ ప్రతిష్ఠలకు ప్రజాప్రతినిధులకు విలువలివ్వడం మరువరానిది. బహుశా వెంగళరావుగారు కూడ ఆదర్శ సభానాయకుడుగా ఆయనకున్నటువంటి కొన్ని లక్షణాలను అలవరచుకుంటున్నారనుకుంటున్నాను. ఇంకా చూడవలసి ఉంది, నిన్నటినుంచి చూస్తున్నాను ఆయన సీటులో కూర్చుని ఉండడం. ఏమయినప్పటికి కూడా అదేమీ పుష్పపాన్పు అనుకోవడంలేదు. అది ముళ్ల కంచె అని రాజాజీ భావించారు. ఆ విధముగా వెంగళరావుగారు కూడా భావిస్తున్నారనుకుంటాను. ఆయన చరిత్ర మహత్తరమైన చరిత్ర. గాంధీజీ సహచరులు, నెహ్రూ సహచరులు, నెహ్రూ గారిని ప్రశ్నించే హక్కు కలిగిన మనిషి, ఆయన రాజకీయ జీవితం గురించి వివరాలలోకి పోవడానికి సమయం కానే కాదు. ఈ జీవిస్తున్న ప్రతి రాజకీయవేత్త ఆయన సిద్ధాంతాలతో ఏకీభవించనప్పటికీ కూడ నైతిక విలువల గురించి ఆయన జరిపిన పోరాటం అందరినీ ఆకర్షించింది. వారి సిద్ధాంతాల గురించి ఆయన పడిన పాట్లు చూసినప్పుడు మనం ఎన్నో గుణ పాఠాలు నేర్చుకోవలసి ఉంది. చనిపోవడం సామాన్యమైన విషయం. ఆయన చనిపోవడం కూడా ఆంధ్ర ప్రజలు మహత్తరమైన పోరాటంలో ఉన్నప్పుడు

చనిపోయారు. ఆంధ్రులు అంధకారంలో ఉంటూండగా వారు ప్రాణాలు చాలించారు. అందరూ చనిపోవలసినదే కాని వారు అలా ఆ సమయంలో ఒక విధమైన నీతి ఉందేమో అనిపిస్తుంది. వారు ఆ రోజులలో సభానాయకులుగా ఉండినప్పుడు పొట్టి శ్రీరాములు గారు నిరాహార దీక్ష పూని ప్రత్యేక రాష్ట్రం గురించి ప్రాణాలు త్యాగం చేశారు. అయితే ఆయన కొన్ని నాళ్లలొంగలేదు. చివరకు లొంగారు. అయితే అప్పటి రాజకీయవేత్తలకు యిప్పటివారికి చాలా తేడా ఉంది. అప్పుడు మొండి పట్టు ఉండకుండా న్యాయమనిపించినప్పుడు వదిలేవారు. ఇప్పుడు పదవీ వ్యామోహం తప్పితే యింకోటి ఏమీ లేదు. అందుచేత పదవి గురించి ప్రజలను దేశాన్ని సిద్ధాంతాన్ని, మిమ్ములను నన్ను త్యాగం చేయడానికి సిద్ధపడతారు. కాలం మారింది. ఆ రోజులలో ఆంధ్రులం పోరాటం సాగిస్తుండగా వారు మరణించడం ఏమిటనిపిస్తున్నదంటే సఖ్యతా అనైక్యతా అనే సమస్య కానే కాదు, కొన్ని విలువల గురించి జీవించండి అది మీ ప్రథమ సమావేశంలో ఆ మాట మరిచిపోకుండా చెప్పడానికి మరణించారేమోననిపిస్తుంది. ఆయన మనకు సభానాయకులు. వాస్తవానికి భారతదేశంలో పుట్టిన పెద్దనాయలలో ఒకరు. ఎన్నో త్యాగాలు చేశారు. సౌఖ్యం అనుభవించారు. పదవులనుభవించారు కన్నీరు కార్చారు. ఏ పార్టీనైతే ప్రాణంపోసి పెంచారో ఆ పార్టీలో అన్యాయంకనిపించినప్పుడు దానిని ధైర్యంతో పదవీ వ్యామోహం లేకుండా పోరాడినటువంటి మనిషి. ఆయన చనిపోయినందుకు మనం నివాళులు అర్పిస్తున్నాం. వెంగళరావుగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సమర్థిస్తూ ఆయన కుటుంబానికి నా సంతాపాన్ని తెలియపరుస్తున్నాను.

శ్రీ వి.పాలవెల్లి (చోడవరం) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును బలపరుస్తూ శ్రీరాజగోపాలచారిగారి పైనవున్న గౌరవమును పురస్కరించుకొని రెండు మాటలు చెప్పాలనుకొంటున్నాను. భారత రాజకీయ చరిత్రలో ఒక తరానికి చెందిన మహోన్నతమైన శ్రేణిలోవీరే చివరివారేమో అనుకొంటాను, ఇంకా ఒకరిద్దరు మిగిలేరేమో చెప్పలేను. రాజాజీగారు అనేక రూపాలలోమనకు కన్పిస్తారు. మహామేధావి, మహారాజకీయవేత్త మహారచయిత మహావక్త, వారి చరిత్ర మహాపదప్రయోగ సంభరితమై వుంటుంది. ఏ సమస్యను తీసుకొన్నా అత్యంత సమర్థతతో, సమగ్రముగా, సంపూర్ణముగా ఆకలింపు చేసుకొనే మహామనీషి. వారు మన దేశానికి అనేక రకాలుగా సేవ చేశారు. వాటిని మరచిపోలేము, వారు సూది మొదలు కొని మహోన్నతమైన విషయాలవరకు వ్యాఖ్యానాలు చేశారు. రాజకీయ వేత్త కాకుండా చిరస్మరణీయమైన రచయితగా కూడ వారిని పేర్కొనవచ్చును. శతాధి గ్రంథకర్త, రామాయణము, భారత, భాగవతాదులు, నీతి చంద్రిక మొదలైన అనేక విషయాలలో అతి మధురమైన, సామాన్యమైన శైలిలో అనేకపుస్తకాలను ప్రచురించారు. కథను నడుపుటలో అత్యంతమైన నేర్పును ప్రదర్శించారు. వారి మేధాశక్తి సంపతులు ఎటువంటివిఅంటే ప్రతి విషయాన్ని అతి సున్నితముగా పరిశీలనచేసి అందరికీ అర్థమయ్యే భాషలో చెప్పగలిగేవిధంగా వారి అభిప్రాయాలు వుండేవి. రాజగోపాలాచారిగారికి తెలుగుకూడా వచ్చును. తెలుగులో ప్రసంగించడము చాల తక్కువ. ఒకసారి విశాఖపట్టణములో రాజగోపాలాచారిగారు ఇంగ్లీషులో మాట్లాడు తున్నప్పుడు లచ్చన్నగారు తెలుగులోకి అనువాదము చేశారు. యూనిటీ అనే

పదానికి ఐకమత్యము అని, రూట్ అనే పదానికి మూలము అని అనువాదాలు చేసినప్పుడు ఒక్కటిగా అని, ధాతువు అని వెంటనే శ్రీ రాజాజీగారు అందుకొని చెప్పడము జరిగింది. అంటే మన తెలుగుభాషపైన వారికి అంత పలుకుబడి వుందని చెబుతున్నాను. కాని వారు హెచ్చుగా ఇంగ్లీషులోనే మాట్లాడేవారు. యు. యన్. ఓ. లో యం. ఎస్. సుబ్బలక్ష్మిగారు విశ్వమానవ సమైక్యతను ఆకాంక్షిస్తూ పాడిన గేయము అత్యంత ప్రశంసనీయమైనది. రాజకీయాలలోనే కాకుండా ఉత్తమమైన సంస్కారముతో అనేకవిధాలుగా కష్టపడి పనిచేసి ఒక నిదర్శనముగా నిలచివున్నారు 90 సం. లు పైబడిన తరువాత వారు మరణించారు. వారు మనలను విడిచిపెట్టి పోవడము చాల దురదృష్టకరమైన విషయము. వారి ఆత్మకు శాంతి లభించాలని భగవంతుని ప్రార్థిస్తూ శలవుతీసుకొంటున్నాను.

Sri K.Subbarao (Proddutur):-Mr.Speaker Sir; This House has to be really proad to place on record its deep sense of sorrow at the demise of Sri Chakravarthi Rajagopalachari, popularly known as C.R. He was born at Salem, graduated from Bangalore. He was an eminent lawyer at the bar. He plunged into the freedom struggle at the call of the Father of the Nation; a world renowned intellect with deep insight, broad vision. He is popularly known everywhere all over the world. He is really a genius of the highest order and acknowledged by the greatest philosophers of the world. He is an erudite scholar in both Sanskrit and Tamil and he has brought great works of the Indian philosophy Indian epics and gave the greatest Upanishads to the common man in the simplest language possible. He is realy known to each and everybody, not only in our country but all over the world. Really he is a man of board vision. Whatever he predicts his prophesies have come true after a few years. That is his intellect. Even in his 90th year he had a sharp intellect. He was very clear on verious problems, not only of our country but of the world. He is always revered by his great contemporaries even by the great Mahatmaji (Father of the Nation). Such was the greatness of Rajagopalachari. It is a great loss not only to our country but to the entire world. I assosiate myself with the sentiments expressed by our Chief Minister.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా మహాశయా, రాజాజీగారి మరణసందర్భములో మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును బలపరుస్తూ వారిజీవితము నుంచి రాజకీయవాదులుగా కొన్ని మంచి అనుభవాలను జ్ఞాపకము చేసుకొని తీసుకొనడము ఉచితమని అనుకొంటున్నాను. ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో రెండు సార్లు వారు ముఖ్యమంత్రిగా వున్నప్పటి కొన్ని ఘట్టాలను నోట్ చేసుకొనవలసిన అవసరము వుందనుకొంటున్నాను. కాంగ్రెసు పార్టీకి సింగిల్ పార్టీగా మెజారిటీ లేని సందర్భములో, రాజాజీగారు అనాడు రాజకీయాలనుంచి దూరముగా వున్న సందర్భములో వాడో తకరముగా కాంగ్రెసుపార్టీ [illegible] నిలబెట్టుకో [illegible] ఇండియా కాంగ్రెసుకమిటీ [illegible] రంగములోకి తీసుకువచ్చి అప్పుడు [illegible] మేము [illegible] [illegible] [illegible] [illegible]

ఫ్రంట్‌లో వుండి ఎదిరించిన వారిలో మన సుబ్బారెడ్డిగారు కూడ వున్నారు. రాజాజీకి ఆ పదవిని యివ్వడము పైన చాల సీరియస్ అభ్యంతరమును రెయిజ్ చేసిన వారిలో సుబ్బారెడ్డిగారు ఒకరు. వారు పదవిని అలంకరించినపుడు వాక్ అవుట్ చేసినవారిలో వారు ఒకరు. మేము కూడ వాక్ అవుట్ చేశాము. కేంద్రములో వుండే కాంగ్రెసుపార్టీ అనుబంధముగా వుండే పార్టీ మద్రాసులో సింగిల్ పార్టీగా మెజారిటీ లేనపుడు దానిని రక్షించుకోడానికి చేసిన చర్యను ప్రజా వ్యతిరేక చర్యగా మేము ఎదిరించాము. మహా మేధావి. కృషిక్‌లోక్ పార్టీ సహకారముతో ప్రభుత్వాన్ని నడిపారు. వారు మైనారిటీ పార్టీలో వున్నప్పటికి చాల జాగ్రత్తగా ప్రభుత్వమును నడుపుకొచ్చారు. ఆ సందర్భంలో వారు కాంగ్రెసుపార్టీకి ఒక సలహాను యిచ్చారు. మనము మైనారిటీలో వున్నాము. ప్రతిపక్షము చాల బలముగా వుంది. ప్రజల కష్ట సుఖాలను జనరల్ బాడీలో పెట్టండికాని ఏ కాంగ్రెసు సభ్యుడు అడ్మినిస్ట్రేషనులో ఇంటర్ ఫియర్ కారాదు అని, లేకపోతే కరప్షన్ ప్రవేశిస్తుంది అని వారు వారన్ చేశారు. అదే విషయాన్ని ప్రతిపక్షాలకు కూడ చెప్పారనుకోండి. ఆ ముఖ్యవిషయాన్ని ఈ సందర్భములో కాంగ్రెసువారు గుర్తుంచుకొనడము మంచిదనుకొంటాను. మా మాట అంటారేమో మేమూ అంతే. వారి భావాలతో మేము ఏకీభవించనప్పటికి కొన్ని సందర్భములలో వారి మంచి ట్రెడిషన్స్‌లో మాకు సదభిప్రాయము వుంది. కమ్యూనిస్టు పార్టీని వారు ఎనిమీ నంబరు వన్ అని చెప్పారు. అట్లా చెప్పినవారిలో హిట్లర్, ముసోలినీ మొదలైనవారు వున్నారు. "మీరు వెళ్లేదారి ప్రమాదకరమైనది. మరల భారతదేశము కమ్యూనిస్టు దేశాల సపోర్టుని తీసుకొనవలసి వుంటుందని" ఆనాడు మేము చెప్పాము.

ఆయన చెప్పిన వాటిలో కొన్ని మంచివి వున్నాయి, కొన్ని చెడ్డవి వున్నాయి. మన మంత్రివర్గం చెడ్డవి తీసుకోకూడదు. ఆనాడు వారు కంట్రోల్స్ తీసేశారు. ఈ వేళ మన ముఖ్యమంత్రిగారు కొన్నిటి మీద కంట్రోల్స్ తీసేశారు. చెక్‌పోస్టులు రద్దు చేశారు. ధరలు అందుబాటులో లేకుండా పోయిన తరువాత కంట్రోల్స్ వచ్చాయి. మనం ఏమి చేసినా ఆయన చేసిన మంచిని, ఆయన యాస్పెక్ట్‌లో అమలు చేయాలి. రాజగోపాలాచారిగారు తమ జీవితాంతం కరప్షన్‌కు వ్యతిరేకంగా పని చేశారు. ఆయన క్లియర్ ఎడ్మినిస్ట్రేషన్‌తో పని చేశారు, నేషనల్ యూనిటీ కోసం పని చేశారు. అటువంటివాటిని ఆదర్శంగ తీసుకొని, ఆయన చేసిన మంచి పనులను దృష్టిలో పెట్టుకొని వాటిని ఆచరణలో పెట్టాలని మనవిచేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానముతో పూర్తిగా ఏకీభవిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జి. కమలాదేవి (పామర్రు) :— అధ్యక్షా, జగమెరిగిన బ్రాహ్మణునకు జంధ్యమేల అన్నట్లు రాజగోపాలాచారిగారి గురించి తెలియనివారు వుండరు. వారు మేధా సంపన్నులు. వారు సాంఘికంగా, రాజకీయంగా, సాంస్కృతి పరంగా కూడా భారతదేశానికేకాక యావత్ ప్రపంచానికే వన్నె తెచ్చారు. మన దేశ శ్రేయస్సుకోసం

జీవితాంతం పాటుపడిన మహాయోధులు. వారి మరణానికి నా సంతాపాన్ని తెలియ చేస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతి అందజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానముతో సంపూర్ణముగా ఏకీభవిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—సభానాయకులు కీర్తిశేషులు చక్రవర్తుల రాజగోపాలాచారిగారి మరణంపట్ల ప్రవేశపెట్టిన సంతాప తీర్మానముతో, అలాగే వివిధ పక్షాల గౌరవసభ్యులు చేసిన ప్రసంగాలు, వెలిబుచ్చిన అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. వారి సంతాపములో నేను భాగస్వామిని అవుతున్నాను. రాజగోపాలాచారిగారి గొప్పదనం గురించి, అనేకరంగాలలో వారుచూపిన విశిష్టతను, విజ్ఞానాన్ని గురించి చెప్పటానికి సరైన మాటలు నాలోలేవని సవినయంగా చెబుతున్నాను. వారి 95 సంవత్సరాల జీవితకాలంలో అనేక రంగాలలో ఈ దేశానికి, ప్రజలకు ఆయన చేసిన సేవ అపారమైనది. అనేక దృక్పథాలలో వారు సేవ చేసియున్నారు. వారు ఇంకా కొన్ని సంవత్సరాలపాటు జీవించి వుంటే దేశానికి ఇంకొంత మేలు జరిగివుండేదని నమ్ముతున్నాను. అటువంటి సమయంలో వారు మరణించడం విచారకరం. 1952 వ సంవత్సరంలో మద్రాసులో వారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వారితోపాటు శాసనసభ్యుడిగా వుండేభాగ్యం నాకు కల్గింది. ఆయన సభానాయకులుగా ఏవిధంగా వుండేవారో అనేకమంది చెప్పారు. గాంధీజీకి ఇష్టమైన మధ్యపాన నిషేధాన్ని, దేవాలయ ప్రవేశాన్ని ఈయన ప్రవేశ పెట్టారు. ఎవరూ జ్ఞాపకంచేయని మాట ఒకటి చెప్పదలచుకున్నాను. భారత దేశంలో విశిష్టబిరుదు అయిన భారతరత్న బిరుదు పొందిన ముగ్గురిలో రాజగోపాలా చారిగారు ఒకరని సభవారికి జ్ఞాపకం చేస్తూ ఈ సంతాప తీర్మానాన్ని ఆమోదించ వలసినదిగా కోరుతున్నాను.

(Pause)

The question is :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri C. Rajagopalachari, former Governor-General of India, and conveys its deep sense of sympathy to the Members of the bereaved family."

The motion was adopted nem con, all the Members standing in silence for one minute.

re: Demise of Sri Kakani Venkata Ratnam, M. L. A.

శ్రీ జె. వెంగళరావు (ముఖ్యమంత్రి) :—అధ్యక్షా, నేను ఈ క్రింది సంతాప తీర్మానము ప్రతిపాదిస్తున్నాను.

"ఆంధ్రప్రదేశ్ విధానసభ సభ్యులు, మాజీ మంత్రి అయిన శ్రీ కాకాని వెంకటరత్నం గారి మృతిపట్ల ఈ సభవారు గాఢ సంతాపమును వెలిబుచ్చుచు శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ఈ సభవారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియ చేయుచున్నారు.

Mr. Speaker :—Motion moved.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, పెద్దలు, కీర్తిశేషులు శ్రీ కాకాని వెంకటరత్నం గారి గురించి ఆంధ్రప్రదేశ్‌లో తెలియనివారు లేరు. ఆయన చాలా పట్టుదల కలిగిన

మనిషి. దేనిని నమ్మితే దానిని దృఢంగా అనుసరించేవారు. జీవితం అంతా ప్రజా సేవలో గడిపినవారు. ఆయన కాంగ్రెసు పార్టీ కార్యదర్శిగా, కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటుగా, జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా, శాసన సభ్యుడిగా వ్యవసాయశాఖా మంత్రిగా పనిచేసివున్నారు. ఏ కార్యక్రమం తీసుకున్నా చాల పట్టుదలతో నిర్వహించేవారు. జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు ఆ జిల్లా స్వరూపాన్నే మార్చేశారు. విద్యా రంగానికి సంబంధించి ఆ జిల్లాలో చాలా హైస్కూల్సు పెట్టడానికి కారకులు అయ్యారు. ప్రతి గ్రామంలో, ప్రతి మనిషికి పరిచయం వున్న మనిషి. ప్రజాసేవకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. నాకు వారితో 26 సంవత్సరాల పరిచయం వుంది. హైదరాబాద్ స్వతంత్ర పోరాట సమయంలో వారు కృష్ణాజిల్లాకు ప్రెసిడెంటుగా వుండి, మా సరిహద్దులో వుండి మాకు ఎంతో సహాయం చేసినవారు. ఆనాటినుండి వారు మరణించే వరకూ నాతో ఎంతో సన్నిహితంగా వున్నారు. అటువంటివారు చనిపోవడం మన రాష్ట్రానికే తీరని లోటు, వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, కీర్తిశేషులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు మా సరిహద్దు జిల్లాకు చెందినవారు. చాలాకాలంనుండి ఆయన రాజకీయ జీవితం నాకు తెలుసు. ఆయన కాంగ్రెసులో సామాన్య వాలంటీరుగా వున్నా, నాయకుడిగా వున్నా కూడా సామాన్య కార్యకర్తగా పనిచేశారు. ఆయన అనేక విషయాలు మాట్లాడి నప్పుడు, శాసనసభలోగాని బయటగాని విషయాన్ని మెలికలు త్రిప్పి మాట్లాడే అలవాటు ఆయనకు లేదు. ఉన్నదేదో సూటిగా మాట్లాడేవాడు. తాను నమ్మినదానికి పట్టుదల చూపించే వ్యక్తులలో ఆయన ఒకడు. ఏ సమస్య వచ్చినప్పటికి ఆడంబరము లేకుండా తనవద్దకు వచ్చిన ప్రతివాడికి—మంచిగాని చెడుగాని తాను అనుకున్నది చేసిచూపించే మనిషి. నాకు తెలిసినంతవరకు ఆయన ఆకారము ఎప్పుడుకూడా ఒకేలాగుండేది. అదే ధోవతి, అదే లాల్చి మడత విప్పని కండువా. రాజకీయాలలో అనేకమంది కాంగ్రెసు మిత్రులు వున్న దూరముకంటే—రాజకీయాలకు సంబంధించి—ఆయన మాకు ఎక్కువ దూరముగా ఉండేవారు. వచ్చే మార్పులతోపాటు కొంతమంది మారుతూ వుంటారు. కాని ఆయన కాలం పరిణామాలనుబట్టి మారేవాడుగాదు. నిష్కర్షగా నిజాయితీగా వున్న వ్యక్తి—వ్యక్తిగత జీవితానికి సంబంధించినంతవరకు ఆయన కళంకము వున్న వ్యక్తి గాదు, ఆనాడు ఆంధ్రదేశము ఎదుర్కొన్న పరిస్థితులలో మేము విభిన్నమైన వైఖరిలో వున్నాము. ఆయన ఆ పరిస్థితులలో ఆకస్మికంగా మరణించడము ఆంధ్ర దేశములో రాజకీయ రంగంలో ఒక వ్యక్తిని కోల్పోయింది. అలాంటి కాకాని వెంకటరత్నం యిప్పుడు వుంటే తన సహచరులతోపాటు ప్రతిష్ట అప్రతిష్టగాని పంచుకోవలసివచ్చేది. ఆకస్మికంగా గుండెపోటుకు గురి అయ్యారు. అది విచారకరము. నిరాడంబరంగా నిష్కర్షగా విషయాన్ని మెలికలు త్రిప్పకుండా తాను నమ్మినదానిని అలవర్చుకుంటే మంచిది. అలాంటి లక్షణాన్ని ఆయనకు సన్నిహితంగా వున్నవారు, అనుచరులు నేర్చుకొని అలా వ్యవహరిస్తారని ఆశిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియపరుస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—అధ్యక్షా, కాకాని వెంకటరత్నం గారు మరణించిన రోజు కృష్ణానది జలాలలో వారి భౌతిక కాయానికి దహన సంస్కారాలు జరిపే రోజు అక్కడ వుండే మహా భాగ్యము నాకు కలిగింది. దాదాపు మూడు లక్షల మంది ప్రజానీకము కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ కృష్ణానది ఒడ్డున వున్నారు. జీవితములో మరువరాని దృశ్యము అక్కడ చేరినటువంటి ప్రతి ఒక్కరు తిరిగి బ్రతికి బయటపడగలరా అనే పరిస్థితి ఏర్పడింది. ఇసుక వేస్తే రాలనంత జనము ఎంతో మహానుభావుడు అయితే తప్ప అటువంటి దృశ్యము కన్పించడానికి అవకాశము వుండదు; చనిపోయిన తరువాత ఎంతో ప్రేమ, ఆదరము, అభిమానము ఆ ప్రాంతములో సంపాదించుకోబట్టి అటువుంటి ఘన సత్కారము ఆ భౌతిక కాయానికి జరిగిందనుకోవలసి వుంటుంది. దహన సంస్కారము జరిగినతరువాత ఒడ్డుకు చేరేప్పుడు ఎక్కలేని పరిస్థితి ఏర్పడింది. బసిరెడ్డిగారికి, గొట్టిపాటి బ్రహ్మయ్యగారికి పూర్తిగా ఎక్కలేని పరిస్థితి ఏర్పడింది. బసిరెడ్డిగారు అయితే నేను ఎక్కలేను అని అక్కడే కూలబడిపోయారు. ఎట్లాగో పైకి ఎక్కడము అక్కడ ఒక సంతాప సభ జరపడము అయింది. మేము అందరము అందులో పాల్గొనే మహాభాగ్యము కలిగింది. వీర కాకాని, ఉక్కు కాకాని, రైతు కాకాని, రైతు బాంధవుడు, కార్మిక నాయకుడు అని పేరుపొంది అనేక రంగాలలో పనిచేసినటువంటి వ్యక్తి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్నప్పటికి సామాన్య కార్యకర్తగా ప్రజలలో దూరి పని చేసినటువంటి వ్యక్తి. చదువు కొద్దిగా లభ్యము అయినప్పటికి దానిని సద్వినియోగము చేసుకున్న వ్యక్తి అనిచెప్పాలి. రాష్ట్ర కాంగ్రెసుఅధ్యక్షుడుగా, జిల్లాపరిషత్తు అధ్యక్షుడుగా, జిల్లా బోర్డు అధ్యక్షుడుగా, అనేక సహకార సంస్థలకు అధ్యక్షుడుగా పని చేసినటువంటి వ్యక్తి. ఏ విషయాన్ని అయినా నిర్మొహమాటంగా చెప్పే వ్యక్తి. నేను శాసన సభ్యుడిని అయిన తరువాత మొదటి సమావేశములోనే అనుకోకుండా ఆయనకు నా ప్రశ్న ఒకటి వెళ్లింది. సమాధానము చెప్పారు. మరునాడు ఎందుకోనేను ఆయన యింటికి వెళ్లితే నేను ఎందుకు చేయాలి అని అడిగారు. అంత నిర్మొహమాటంగా చెప్పిన వ్యక్తి. ఉన్నది ఉన్నట్లు చెప్పే తత్వాన్ని చూచి మనము అభినందించాలి. అటువంటి వ్యక్తి యీనాడు మన మధ్యలో లేడు. వారి లేని లోటు కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా వుంటుందేమో అనిపిస్తుంది. రాష్ట్రానికి వారు లేని లోటు స్పష్టంగా కన్పిస్తున్నది. ఆ ముందు రోజు అనుకోకుండా ఆ దుస్సంఘటన—ఆ కాల్పులు—జరిగి వుండకపోతే వారు బ్రతికి వుండే వారేమో, జరిగిన సంఘటనను తలచుకుంటూ ఆ రోజు మరణించడము జరిగింది. వారికి ఆత్మ శాంతి కలుగాలని వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియపరుస్తూ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی - اسپیکر صاحب - ایوان میں جو رزولیوشن پیش کیا گیا ہے مین اسکی تائید کرتے ہوئے صرف اتنا کہونگا کہ کاکانی وینکٹ رتنم صاحب اپنے اصولوں پر پابند رہے اور ان ہی اصولوں پر جان دی - گو ان سے ہمارا سیاسی اختلاف ہوسکتا ہے لیکن اس تبدیل ہوتی ہوئی دنیا میں اور سیاسی زندگی میں جبکہ سینکڑوں انسانوں کو مروانے کے بعد لوگ اپنے اصولوں کو بدل دیتے ہیں کاکانی وینکٹ رتنم صاحب ایسے وقت اس دنیا سے اٹھ گئے کہ وہ اپنے اصولوں پر قائم رہتے ہوئے ایک یاذگار چھوڑی - اسلئے میں اپنی پارٹی کی طرف سے انہیں خراج عقیدت پیش کرتا ہوں -

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—అధ్యక్షా, స్వర్గీయ కాకాని వెంకటరత్నం గారితో నాకు రమారమి 10, 15 సంవత్సరాలనుండి పరిచయం వుంది. ప్రత్యేకించి ఆయన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్నప్పుడు నేను కార్యదర్శిగా వున్నాను. అప్పుడు వారితో నాకు చాలా సన్నిహిత సంబంధము ఏర్పడింది. తమకు తెలుసు, ఆయన మంత్రిగా వున్నప్పుడు అయితేనేమి అధ్యక్షుడుగా వున్నప్పుడు అయితేనేమి ఆయన పూర్తి ఆత్మాభిమానము, ఆత్మ విశ్వాసము వున్న వ్యక్తి, తాను నమ్మినదానిమీద పూర్తిగా ఆధారపడి కార్యక్రమము జరిపే వ్యక్తి. మంచి ధీరోదాత్తుడు, పట్టుదల గలిగిన మనిషి, ఆత్మనిగ్రహం వున్న మనిషి, తమరికి తెలుసు, అసెంబ్లీలో ప్రశ్నల సమయములో సమాధానాలు చెబుతున్నప్పుడు, తమరు ఏది చెప్పినా సభ్యులు ఏది అడిగినా, దానితో సంబంధము లేకుండా ఆయన నమ్మినదానిని చెప్పేవారు. అంతే గాకుండా విషయాలన్నీ సభ్యులకు వ్యక్తపరిచేవారు. ఆయన ప్రజాసేవకుడు, ధీరోదాత్త సహనశీలి, వీరుడుగానే అస్తమించారుగాని భీరువుగామాత్రం గాదు. ఆయన పోవడము ఆంధ్రరాష్ట్రానికి, కాంగ్రెసుపార్టీకి తీరని లోటు. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానముతో ఏకీభవిస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబసభ్యులకు నా సానుభూతిని తెలియపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. వెంకటేశం (కుప్పము) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన యీ సంతాప తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. 1969 లో పి. సి. సి. ఎగ్జిక్యూటివ్ కమిటీ అభ్యర్థిగా ఎన్నికయినప్పుడు వారి సాహచర్యం కలిగే అదృష్టం కలిగింది. ఆంధ్ర ఉద్యమంలో వారు నమ్మిన ధ్యేయములను అశ్రద్ధ చేయకుండా పనిచేసి వారు నమ్మిన ధ్యేయములను సాధించకుండానే మరణించారు. వారు పదవులను ఆశించక వారు నమ్మిన ధ్యేయముకు నిలబడిన వ్యక్తి. కాని మిగిలిన కాంగ్రెసువారు వారి పదవులను వారు పొంది పార్టిలోనే ఉన్నారు. కాకాని వారి ధ్యేయమును చితాభస్మంతో పాటు కృష్ణానదిలో కలిపారు. కాని వీరకాకాని తన పదవిని త్యజించి చివర వరకూ తన ధ్యేయమును నెరవేర్చుకొనుటకు పోరాడినారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని కోరుతూ వారి కుటుంబమునకు నా సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. వెంకట్రావు (మైలవరం) :—అధ్యక్షా, కాకానిగారి గురించి యీ రాష్ట్రములోనే కాకుండా దేశంలో అందరకూ తెలుసు వారి చరిత్ర చాలా ఘనమైనది. వారు నీతినిజాయితిగల వ్యక్తి. వారు సామాన్య రైతు కుటుంబంలో నుంచి స్వయంకృషి వలన పైకి వచ్చినవారు. వారు సరయిన ప్రజాస్వామ్యవాదిగా నిలబడిన వ్యక్తి. వారు లేని లోటు రాష్ట్రానికి తీరని లోటు. వారితో నేను పన్నెండు సంవత్సరములు కలిసి పనిచేశాను. వారు అనుకున్నదానిని గట్టిగా నమ్మేవారు. వారు పెద్దగా విద్యావేత్త కానప్పటికి విద్యారంగంలో ఎంతో సేవచేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఎన్నో హైస్కూల్సు స్థాపించారు. కృష్ణా జిల్లాకు విద్యారంగంలో ఎంతో సేవచేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులుగానే కాకుండా జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా రాష్ట్ర వ్యవసాయమంత్రిగా వారు ఎంతో సేవచేశారు. రాష్ట్ర వ్యవసాయమంత్రిగా ఉండి పేద రైతులకు ఎంతో సహాయం చేశారు. వారు నమ్మినదానికి నిలబడే వ్యక్తి. శ్రీకృష్ణగారు చెప్పినట్లుగా వారు నమ్మినదానిని ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికి పూర్తి చేయాలనే గట్టి ప్రయత్నం చేసేవారు. వారు వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు వారి ఆరోగ్యం సరిగా లేదని మిత్రులు, డాక్టర్లు విశ్రాంతి తీసుకోమని సలహా ఇచ్చినప్పటికి లక్ష్యపెట్టలేదు. డిశంబరు 24 వ తేదీన వారు గుండెపోటు వలన ప్రాణములు త్యజించడం జరిగింది. శ్రీ వాసులురెడ్డిగారు చెప్పినట్లుగా లక్షలాదిమంది జనసమూహము వారి దహనసంస్కారములకు హాజరైనారు. బెజవాడలో జరిగిన కార్యక్రమము అచ్చటకు వచ్చిన లక్షలాది జనసమూహము మరెచ్చటా చూచి ఉండము. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ సంతాప తీర్మానముతో ఏకీభవిస్తూ కాకానిగారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—అధ్యక్షా, కాకాని వెంకటరత్నంగారు ఆంధ్ర ఉద్యమములో చనిపోయినారు. మంత్రిగా ఉండి తన పదవికి రాజీనామాచేసి వారు సాధించదలచుకున్న ధ్యేయం నెరవేరకుండానే మరణించారు వారి ఆదర్శములను మిగిలిన మంత్రులుకూడ ఇకముందయినా నేర్చుకోవాలి. మిగిలిన మంత్రులుకూడ ఆంధ్ర ఉద్యమంలో పనిచేశారు. ఎంతోమంది పిల్లల ప్రాణాలను పోలీసులచేత తీయించారు. తెలంగాణాలోకూడ ఇలాగే జరిగి ఎంతోమంది పిల్లల ప్రాణాలను బలితీసుకున్నారు. ఎందరో తల్లులుకన్న బిడ్డల ప్రాణాలు ఈ కాంగ్రేసు ప్రభుత్వం, రాక్షస ప్రభుత్వం పోలీసులచేత తీయించింది. ఆంధ్ర ఉద్యమంలో కొంతమంది నాయకులు ఆత్మాహుతి చేసుకుంటాము, రాష్ట్రం సిద్ధించేవరకూ హైద్రాబాదురాము అన్నవారు తమ పదవులకు ఆశించి వారి ధ్యేయము మరచిపోయినారు. పిల్లల రక్తముతో హోలి ఆడుకున్న యీ నాయకులు అక్కడనుంచి ఇక్కడకు ఇక్కడ నుంచి అక్కడకు గంతులు వేసే యీ దొంగమంత్రులు తెలంగాణాలోకూడ అదే మాదిరిగా నడిచినవారు యీ రాక్షస ప్రభుత్వం .....

(ఇంటరప్షన్).

శ్రీ వసంత నాగేశ్వరరావు (నందిగామ) :—రాక్షస ప్రభుత్వం అనడం బాగుండదు. ఇది సంతాప తీర్మానం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నేను ఉన్నది తెలుస్తున్నాను బుడంకాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా ఉంది వాం ఫోజి ఇప్పుడయినా పిల్లలతో చెలగాటమాడవద్దు. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ సానుభూతి తీర్మానమును బలపరుస్తూ వారి ఆత్మకు శాంతికలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు :—అధ్యక్షా, పూజ్యులు కీర్తిశేషులు కాకాని వెంకటరత్నం గారికి సభానాయకుడు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. స్వర్గీయ కాకాని వెంకటరత్నంగారు ఏ జిల్లానుంచి వచ్చారో నేను కూడా ఆ జిల్లానుంచే శాసన సభ్యుడుగా రావడంవల్ల ఆయనతో నాకు కొంత అనుభవం ఉంది. రజాకార్ మువ్‌మెంటు సమయంలో తెలంగాణాకు సరిహద్దులగు నందిగామ, తిరువూరు, నూజివీడులలో ఆయన చూపించినటువంటి కార్యదీక్ష, దక్షత మా జిల్లా ప్రజలు, తెలంగాణా ప్రాంతానికి బోర్డర్సులో ఉన్న ప్రజలు విశేషంగా చెప్పుకుంటున్నారు. కాకాని వెంకట రత్నంగారు ఒక సంస్థగా ఉండేవారు. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు కాకముందు, మంత్రి కాకముందు పెద్ద వ్యాన్ ఒకటి తీసుకొని ఆ ప్రాంతాలలో తిరిగిన రోజులు ఉన్నాయి. ఆయన పెద్దగా చదువుకోలేదు. అయినా చదువులో ఉన్న విలువను అర్థం చేసుకొని ఆయన జీవితం అంతా రాజకీయాలలో ఉండి, కాంగ్రెసులో ఉండి ప్రజా సేవ చేసినారు. ఆయన ఒక సామాన్యమైన రైతు కుటుంబములో జన్మించి ఏమాత్రమూ స్వార్థము లేకుండా ప్రజాసేవ చేసినటువంటి వ్యక్తిగా పేరు గడించినారు. వారు ఏ నిర్ణయాన్ని తీసుకున్నా దానిని తీర్చిదిద్దడానికి తన కాలాన్ని వినియోగించే వ్యక్తి. వారు ఏ గ్రామానికి పోయినా కనీసం ఒక్కొక్కరికైనా పేరు పెట్టి పిలిచే సంబంధాలు వారికి ఉన్నాయి. ఈ మధ్య జరిగిన ఆంధ్ర ఆందోళన సందర్భంగా హక్కుల కోసం పోరాడే పోరాటంలో, కృష్ణా జిల్లాలో పోరాడిన పోరాటానికి ఆయన అగ్రగామిగా నిలబడడమే కాకుండా నాయకత్వం వహించిన సందర్భంలో మేమందరం ఉండడం జరిగింది. మద్రాసులో అన్నాదురై చనిపోయినప్పుడు ఆయన అంతిమ యాత్రలో ఎంతమంది జనం ఉన్నారో కాకాని వెంకటరత్నంగారు చనిపోయినప్పుడు ఆయన అంతిమ యాత్రలో అంతమంది జనం ఉన్నారు, వారి రాజకీయ జీవితంలో ప్రజల హక్కుల కోసం కానీయండి, నిస్వార్థ సేవలో కానీయండి ఆయన ఎన్నో పనులు చేశారు. ఆయన ఆదర్శాలు రాబోయే యువతరానికి ఎంతో ఆదర్శప్రాయంగా ఉంటాయి. ఆయన అంతస్తులు లేకుండా పని చేసేవారు. ఉదాహరణకు-తాలూకా స్థాయిలో ఒక సర్కిల్ ఇనస్పెక్టరుకు చెప్పే విషయంలో ఆయన అక్కడ లేకపోతే సబ్-ఇనస్పెక్టరుగారికి-ఆయన కూడా లేకపోతే ఒక కానిస్టేబుల్‌కు అయినా చెప్పి సబ్-ఇనస్పెక్టరుగారు వచ్చిన తరువాత వారికి చెప్పండి అని అంతస్థులు ఆలోచించకుండా పట్టుదలతో పనిచేసేవారు. అంతపట్టుదల ఉన్నటువంటి యోధుడిని కోల్పోయినందుకు ముఖ్యంగా కృష్ణా జిల్లా ప్రజలు ఎంతగానో విచారిస్తున్నారు. వారి మృతికి ఈ శాసనసభద్వారా వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు తమకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు:—అధ్యక్షా కాకాని వెంకటరత్నంగారి మరణం కృష్ణా జిల్లాకే కాక ఆంధ్రప్రదేశ్ కే తీరనిలోటు. కార్యకర్తగా కాకాని వెంకటరత్నంగారు జీవితాన్ని ప్రారంభించి ఉక్కు కాకానిగా పేరు పొందారు. వారు వీర కాకానిగా మరణం పొందారు. వారు ధన్య జీవి. వారు చాలా కష్టపడి పని చేసారు. ప్రజల యొక్క సమస్యలను పరిష్కారం చేయడానికి ఎంతో ఆతృతతో కృషి చేసారు. ఈ మూడు విషయాలను మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి. ఆ ఆదర్శాలను మనం నిలబెట్టాలి. ఆయన కృష్ణాజిల్లా అధ్యక్షులుగా, మంత్రిగా ఎనలేని సేవ చేసారు. జిల్లా కాంగ్రెసు, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఉండి కాంగ్రెసు సంస్థను పటిష్టం చేయడానికి ఏంతో కృషి చేసారు. వారు చాలా సామాన్య కుటుంబంలో ఉండి సేవ చేసారు. వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ఈ సభద్వారా సానుభూతి తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీమతి కె. మంగతాయారమ్మ (కైకలూరు) :—అధ్యక్షా నేను ఈనాడు ఇక్కడ ఉన్నాను అంటే దానికి కారణం కీర్తిశేషులైన కాకాని వెంకటరత్నంగారే. పి, సి. సి. లో కాంగ్రెసు టికెట్ ఇచ్చినది వారే. వారు నా గురించి ఇంకొకరిని ఎలాంటివారని అడిగినప్పుడు-మాట అంటే మాటే అని ఏ టైములో మీకు కావాలంటే ఆ టైములో ఉంటారు అని చెప్పగా టికెట్ కోసం గట్టిగా కృషి చేసారు. వారు పోయినప్పుడు నేను విజయవాడ వెళ్ళడం జరిగింది. వీర కాకాని ఉక్కు కాకాని అంటూ నినాదాలు చేస్తూ చాలామంది ప్రజలు ఊరేగింపులో వెళ్ళినారు. అంతమంది జనం ఊరేగింపులో వెళ్ళడం నేను అంతకు ముందెన్నడూ చూడలేదు. తిరుపతి దేవస్థానములో దేవుని దర్శనానికి వచ్చినవారిని ఏవిధంగా ఒకరి తరువాత ఒకరిని క్యూలో పంపిస్తారో ఆవిధంగానే వీరి దర్శనము కొరకు ప్రజలు వచ్చినప్పుడు కూడ అందరికి కూడ వారి దర్శనము లభించేటట్లు అందరిని క్యూలో పంపించడం జరిగింది. వారిని మరవడానికి ఏమాత్రము వీలులేదు. నేను ఆమధ్య మీటింగ్సుకు వెళ్ళినప్పుడు అందరూ అంటూఉండేవాళ్లు మీరు ఎంత అదృష్టవంతులు. మీ క్రిష్ణా జిల్లా మంత్రులు ఇద్దరు ఏ అలవాట్లు లేనటువంటి నీతి నిజాయితీ గలిగినటువంటివారుగా ఉన్నారని, వింటున్నాము అది నిజమేనా అని నన్ను అడిగేవారు. వారు చెప్పిందంతా నిజమేనండి అని నేను చెప్పాను. నేను చాలాకాలమునుండి వారిని ఎరిగిఉన్నాను. అలాంటి నీతి నిజాయితీగల వ్యక్తిని ఇదే మొదటిసారి నేను చూడటం జరిగింది. అలాంటివారు మంత్రిమండలిలో ఉన్నారంటే నేను కొంచెము భయపడేదానిని అసెంబ్లీలో మాట్లాడాలంటే. అప్పుడు వారు అనేవారు ఏమమ్మా మీరు మైక్ ముందుకే రావటం లేదు, మీరు మాట్లాడాలి, లాండ్ సీలింగులో మాట్లాడకపోతే లాభము లేదు. కొల్లేరు ప్రాంతము చాలా వెనుకబడి ఉన్నది. దానిని గురించి మీరు మాట్లాడకపోతే ఆ ప్రజలు ఊరుకోరు అని మొదటిసారి వారు నన్ను మైక్ దగ్గరకు పంపించారు. వారి ప్రోత్సాహముతో నేను మాట్లాడటం జరిగింది. అటు వంటివారిని నేను ఎలా మరువాలో తెలియదు. వారి స్థానములో వారి ఇష్టులైన వెంకటరావుగారికి మంత్రి పదవిని ఇవ్వడం కూడ చాలా బాగుంది. ఇప్పుడు వారికి సంబంధించిన వారి ఇష్టులు మంత్రిగా ఉన్నారు కాబట్టి, ఇది మనందరి అదృష్టము

అనవచ్చును. వారి జ్ఞాపకార్థము ఏదైనా చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారు మొన్న బెజవాడలో చెప్పారు. అది విని అందరూ సంతోషించారు. దానిని గురించి అది ఏమిచేస్తే బాగుంటుంది అనే విషయం గురించి మనం నిదానంగా కూర్చొని తప్పకుండా ఆలోచించవలసియున్నది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ అక్కినేని భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. పూజ్యులు వెంకటరత్నంగారు ఒక విశిష్టమైన వ్యక్తి. శత్రువులకు మిత్రులకు అలాగే కనిపించేవారు. బాహాటంగా తనవ్యక్తిత్వంతో, కర్తృత్వముతో స్పష్టంగా గోచరించే టటువంటి మనిషి ఆయన. 32 సంవత్సరాలు వారికి సహచరుడుగా ఉండినటువంటి భాగ్యము నాకు కలిగింది. ఒకనాడు వారు వెరోలుమీద విడుదలై వచ్చినప్పుడు ఒక చోట వారికి స్వాగతము ఇవ్వడానికి వెళ్ళిన సందర్భము నా సహచర్యానికి ప్రథమ ఘట్టము. అది అదృష్టమో, దురదృష్టమో నేను ఎరుగను గాని వారు కీర్తిశేషులైన చివరి గడియలో కూడ వారితో ఉండే అవకాశము నాకు కలిగింది. వారినే ఆదర్శంగా తీసుకొని 32 సంవత్సరాలు నా జీవితాన్ని ధన్యత చేసుకొన్నాను అనే గౌరవముకూడ నేను పొందుతున్నాను. ముఖ్యంగా అనధికారంగా ఆయన కాంగ్రెసు కార్యదర్శి దగ్గరనుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు వరకు మధ్యలో ఉన్నటువంటి స్థానాలన్నింటినీ భర్తీ చేసుకొంటూ సేవచేశారు. అ విధంగానే అధికారంగా, పంచాయితీ బోర్డు అధ్యక్షులు మొదలుకొని, జిల్లాబోర్డు అధ్యక్షులుగాను, రాష్ట్రస్థాయిలో వ్యవసాయ మంత్రిగాను కూడ వారు అధికార పదవులు నిర్వహించారు. అవిధంగా ఆయనది సంపూర్ణమైన జీవితము అని నా అభిప్రాయము ఆయన ఏ పదవి చేపట్టినా, ఈయన ఈ పదవిని నిర్వహించగలడా అనే సందేహము అందరికి కలిగేది. కాని ఆ పదవిని నిర్వహించిన తరువాత చాలా సమర్థుడనే పేరును, కీర్తిని సంపాదించగలిగాడు. వారు క్రిష్ణా జిల్లాబోర్డు అధ్యక్షత పదవిని స్వీకరించినప్పుడు మరి ఏమి చదువుకొననటువంటి ఈ వ్యక్తి ఏవిధంగా ఈ పదవిని నిర్వహిస్తాడని అందరు అనుకొన్నారు. అనాడు జిల్లా బోర్డు ఎన్నికలు చాలా ఉధృతంగా జరిగాయి. ఆ జిల్లాలో తూర్పు, పడమర రెండు భాగాలుగా జిల్లా కాంగ్రెసు కమిటి విడివడి ఉన్నది. అందుచేత పశ్చిమ క్రిష్ణా జిల్లాలో ఆయన నాయకత్వము వహించారు. అప్పుడు పశ్చిమ క్రిష్ణా జిల్లాలో ఉన్న 27 సీట్లు ఏకగ్రీవంగా ఆయన గెలుపించుకొన్నాడు. ఈ భాగాన్ని ఆ భాగాన్ని కలుపుకొని జిల్లా బోర్డు అధ్యక్షత పదవికి ఎన్నుకోవలసి వచ్చినప్పుడు కొంత క్లాష్ వచ్చింది గాని, చివరకు వీరే ఎన్నుకోబడ్డారు. వారు ఎన్నుకోబడిన తరువాత వెంటనే తుఫాను వచ్చింది. అప్పుడు ఆయన కారులో కూర్చొని తుఫానులోనే తిరుగుతూ ఎక్కడెక్కడ ఏ రకమైన నష్టము కలిగిందని జిల్లా నలుమూలలా అన్ని రోడ్లమీద తిరిగారు, చెట్లు పడుతున్నా, రాళ్ళ దెబ్బలు పడుతున్నా, గాలి తరతరాలుగా వీస్తున్నా వాటిన్నింటిని లెక్కపెట్టకుండా తుఫానుకు ఎదురుగా నిలిచినటువంటి మనిషి, ఆవిధంగా జిల్లా అంతా తిరిగి లోటుపాట్లను పరిశీలించుకొని వెంటనే

జిల్లాబోర్డు అధ్యక్షుడుగా ఏమి చేయాలో అది వారమురోజులలో చేసి చూపెట్టినటువంటి ఘనుడు. ఆయన విద్యావిహీనుడైనప్పటికినీ జిల్లాలో ఎన్నో ఉన్నత విద్యా సంస్థలను ప్రవేశపెట్టి ప్రఖ్యాతి వహించారు. ఆయన గ్రామీణ ప్రజల హృదయాలలో వెలసినటువంటి ఆశాజ్యోతి. ఈనాటికి వారి హృదయాలలో అలాగే ఉన్నాడు. ఆయన మరణము కూడ ఒక విశిష్టమైన సమయములో జరిగింది. రాష్ట్ర ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఆయనను దర్శనము చేసుకొన్నారు. మనిషి అయిన తరువాత ఎవరైన ఎప్పుడైనా చనిపోవలసిందే. శాశ్వతంగా ఎవరు జీవించలేరు. కాని ఆయన అమరుడుగా చరిత్రలో కీర్తిని ఆర్జించిన మహా మనిషిగా జీవించి, సేవించి, మరణించాడని మనవిచేస్తున్నాను. ఆయన వ్యక్తిత్వము ఎంతమందిలో ఉన్నా స్పష్టంగా గోచరించేది. అటువంటి వ్యక్తిత్వము తిరిగి మనకు లభ్యమవుతుందనే ఆశ నాకు లేదు. ఆయన ప్రజలకు చేసిన సేవ నభూతో నభవిష్యతి అని చెప్పడానికి నాకు సందేహము లేదు. ఆయనది త్యాగమయ జీవితము. ఆయన స్వార్థము ఎఱుగనటువంటివాడు. అన్ని రంగాలలోను విశేషంగా సేవ చేసినటువంటి మనిషి. అటువంటివారియొక్క ఆత్మకు శాంతిగలగాలని కోరడం తప్ప మాబోటి అనుచరులు చేయగల్గిందేమీలేదు. కనుక వారి ఆత్మకు శాంతిగలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి సేవను మననము చేసుకొంటూ అలాంటి సేవను ప్రతి యువకుడు, ప్రతి విద్యార్థి ఆదర్శముగా పెట్టుకొని ఆ విధంగా సేవ చేయవలెనని కోరుతూ, వారి కుటుంబానికి నా గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కాజా రామనాథం (ముదినేపల్లి) :— అధ్యక్షా, కీర్తిశేషులైన శ్రీ కాకాని వెంకటరత్నంగారు వారి విగ్రహములోను, కట్టుబట్టలలోను, ఉద్రేకములోను, పట్టుదలలోను, నూటికి నూరుపాళ్లు ఆంధ్రుడుగా ఉన్నారు. ఆయన ఆంధ్రులకు ఒక ప్రతిబింబంగా చెప్పుకోడానికి వీలుగా ఉన్నాడు ఆయన ఒక సామాన్య కుటుంబములోనుంచి వచ్చి, ఒక పంచాయితీ బోర్డు ప్రసిడెంటు నుంచి రాష్ట్ర మంత్రి వరకు ఉన్నటువంటి అన్ని పదవులను వారు అలంకరించారు. వారు తమ స్వశక్తివలన, పట్టుదల, కార్యదక్షత వలన పైకి వచ్చినటువంటి వ్యక్తిగాని ఎవరి దయవలననో పైకి వచ్చినటువంటివ్యక్తి కాదు. ఆయనకు ఉన్నటువంటి వ్యక్తిత్వము పూర్తిగా నిరూపించుకోగలిగాడు ఆయన ఏది పూనినా, అది అతిపట్టుదలతో సాధించేటటువంటివారే గాని వెనుకాడే టటువంటి వ్యక్తి కాదు. ఆయన ఇతరులకు ఏమైనా కష్టం కలుగుతుందేమోననేది గమనించకుండా, ఏ మాత్రం కృత్రిమం లేకుండా తన మనసులో ఉన్న విషయాన్ని మాటగా చెప్పే వ్యక్తి. లోగడ గుడివాడ నియోజకవర్గంలో బై ఎలక్షన్ జరిగినపుడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిలబడిన వ్యక్తి కాకాని వెంకటరత్నంగారివద్దకు దండ వేయడానికి వస్తే-వారు నేను దండ వేయించుకోను, నా వద్దకు రావద్దు అని నిర్మొహమాటంగా చెప్పినవ్యక్తి. వారిలో కృత్రిమంలేదు. వారు వీరకాకానిగా, ఉక్కుకాకానిగా పేరు పొంది-చివరకు వీరమరణం పొందారు. వారు బయటకు ఎంత గంభీరంగా కనబడినప్పటికి అంతరంగంలో ఇతరుల ఎడల ఎంతో దయాదాక్షిణ్యం కలిగిన వ్యక్తి. విజయవాడలో జరిగిన కాల్పులే వారి మరణానికి కారణమని గ్రహించినప్పుడు వారు ఎంతటి సుతిమెత్తని హృదయం కలవారో మనకు అర్థం అవుతుంది.

వారు కొద్దికాలం కృష్ణాజిల్లాలో జిల్లాబోర్డు ప్రెసిడెంట్‌గా పని చేసిన తరుణంలో 100 కు పైగా హైస్కూల్సు పెట్టటం జరిగింది. తర్వాత యీ 20 సం. ల కాలంలో 30, 40 స్కూల్సుకు మించి పెట్టలేదంటే—వారికి విద్య లేకపోయినా విద్య పట్ల వారికి ఉన్న అభిమానం, విద్యాభివృద్ధికి వారు చేసిన కృషి కనబడుతుంది. వారు కృష్ణాజిల్లాలో అనేకమైన పనులు చేశారు. కృష్ణాజిల్లా ఎంతో పైకి రావటానికి వారు కారణభూతులు. వారి మరణం కృష్ణాజిల్లాకేకాదు, మొత్తం ఆంధ్రరాష్ట్రానికే తీరని లోటని చెప్పకతప్పదు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ డి. రామారావు(విజయవాడ-ఈస్టు) :—అధ్యక్షా, కాకాని వెంకరత్నంగారి మృతిపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తూ కాకాని వెంకటరత్నంగారి ఎడల నాకు గల గాఢానురాగాన్ని పురస్కరించుకొని నాలుగు మాటలు చెప్పదలచుకొన్నాను. వారితో 1966 వ సంవత్సరం నుంచి నాకు బాగా పరిచయము. వారు కాంగ్రెస్‌లో ఉండి ఎనలేని సేవ చేసిన వ్యక్తి. పట్టుదలతో ధీరోదాత్తతతో కాంగ్రెస్‌కు ఎనలేని సేవ చేశారు. ప్రకాశంగారు ఎ. పి. సి. సి. ప్రెసిడెంట్‌గా ఉండగా, వీరు కృష్ణాజిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఉండేవారు. వారు ఆ తరుణంలో విస్తృతమైన ప్రచారంచేసి అనేక వేల మంది అనుయాయులను సంపాదించుకోగలిగారు. వారు జిల్లాబోర్డు ప్రెసిడెంట్‌గా ఉండగా టీచర్స్‌కు ఎంతో సేవచేశారు. వారి ఎడలి తమకుగల భక్తి ప్రపత్తులను పురస్కరించుకొని టీచర్స్ కాకాని పేరుతో కాకాని గిల్డు హోమ్ ఒకటి క్రియేట్ చేసున్నారు. వారు ఏ కార్యక్రమం చేపట్టినా చాలా సమర్థతతో నిర్వహించారు. ఆంధ్రులకు ఎనలేని సేవ చేసిన వారిలో వారు అగ్రగణ్యులు. వారు లేనిలోటు యీ రోజు రాజకీయ వాతావరణంలో కనబడుతున్నది. వారు మరిణించిన రోజున వారి అంతిమ యాత్రలో కొన్ని లక్షల మంది ప్రజలు పాల్గొన్నారంటే — వారిఎడం ప్రజలకు గల అభిమానం అర్థం అవుతుంది. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ. యీ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, నాకు యీ అవకాశం ఇచ్చిన తమకు కృతజ్ఞతలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు (నూజివీడు) :—అధ్యక్షా, కాకాని వెంకటరత్నంగారు మా కృష్ణా జిల్లాలోనే కాకుండా మొత్తం ఆంధ్ర రాష్ట్రమంతటా చాలా ప్రఖ్యాతి చెందినవారు. వారి జవితంలో 40 ఏండ్లకుపైగా ప్రజాసేవలో గడిపి—చివరకు చనిపోయేటప్పుడు కూడ ప్రజాసేవలోనే చనిపోవటం జరిగింది. వారు మంత్రిగా ఉండగా, వారికిచ్చిన అగ్రికల్చర్, వెటర్నరీ శాఖలలో చాలా అభివృద్ధి సాధించి వారికి ఉన్న అనుభవం అంతా కూర్చి మొత్తం భారత దేశంలో ఉన్న అన్ని స్కీమ్సు కంటే గొప్పగా మిల్క్ డెవలప్‌మెంట్ స్కీమును అభివృద్ధి చేశారు వారు ఏ పబ్లిక్ సర్వీసులో పని చేసినా — సమర్థవంతంగా హృదయపూర్వకంగా పని చేసిన గొప్ప వ్యక్తి. వారు లేని లోటు మా కృష్ణా జిల్లాకే కాదు; ఆంధ్ర రాష్ట్రానికే తీరని లోటు. అటువంటి వ్యక్తి మళ్లీ ఎప్పుడో కొన్ని సంవత్సరాలకు-

గాని దొరకని వ్యక్తి. వారు పోయినందుకు వారి కుటుంబానికి, వారి స్నేహితులకు నా సానుభూతి తెలియజేస్తూ విరమిస్తున్నాను.

శ్రీమతి టి. ఇ. ఎస్. ఆనందబాయి (గన్నవరం) :— అధ్యక్షా, స్వర్గీయ కాకాని వెంకటరత్నంగారి మృతిపట్ల విచారం ప్రకటిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా ఆమోదిస్తున్నాను. శ్రీ కాకాని వెంకటరత్నంగారి జీవిత చరిత్ర పలువురు సభ్యులు చెప్పి ఉన్నారు. కాకాని వెంకట రత్నంగారికి పార్టీ చాలా ముఖ్యము. వ్యక్తి కంటే పార్టీ ముఖ్యమని నమ్మిన మహనీయులు వారు. నేను గన్నవరం నియోజక వర్గానికి చెందకపోవటంవల్ల వేరే వ్యక్తి అక్కడ శాసన సభ్యుడుగా నిలబడాలనే ఉద్దేశ్యం వారికి ఉన్నప్పటికీ — తర్వాత కాంగ్రెస్ పార్టీ నన్ను ఆ సీట్‌కు నిర్ణయించిన తర్వాత వారు నన్ను బలపర్చారు. ఇవాళ నేను ఇక్కడ శాసన సభ్యురాలనుగా ఉన్నాను అంటే దానికి వారియొక్క కృషియే కారణమని సగర్వంగా చెబుతున్నాను. వారు పితృసమానులు. మమ్ములను శాసన సభ్యురాండ్రుగా నలుగురిలో చలామణి చేయటంలో వారు చేసిన కృషి చాలా గొప్పది. వారు రాజకీయ వేత్తగా గంభీరంగా కనిపించినప్పటికి వారి హృదయం పసిహృదయం, చాలా సున్నితమైన హృదయం. ప్రతివారి కష్టసుఖాలలో పాలు పంచుకొనే మహా వ్యక్తి. నిష్కల్మషమైన జీవితం వారిది. కాంగ్రెస్ పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన వ్యక్తి. వారి జీవితాన్ని ఆదర్శంగా పెట్టుకొని మన మందరం నడచుకోవాలని మనవిచేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఎన్. విజయలక్ష్మి (తుని) :— అధ్యక్షా, శ్రీ కాకాని వెంకట రత్నంగారి మృతిపట్ల నా ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేస్తున్నాను. వారు మంత్రిగా ఉన్నప్పటినుంచి వారితో నాకు పరిచయభాగ్యం ఏర్పడింది. వారు ప్రజా సేవలో మంచి కార్యదక్షత, పట్టుదల కలిగిన వ్యక్తి. వారు భారత దేశ స్వాతంత్ర సమరంలోఉక్కుకాకానిగా ఏలాపేరుగడించారో ఆదేవిధంగా ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో వీరకాకానిగా పేరు పొంది వీరకాకానిగానే మృతినొందారు. వారి జీవితం మనకు మార్గదర్శకం కావాలని ఆశిస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. శ్రీరామ్మూర్తి :— అధ్యక్షా, ఒక ఆదర్శం కోసం, అంకితమైన మనిషి, ఒక ఆశయం కోసం ఆత్మార్పణ చేసిన మనిషి, ఒక ధ్యేయం కోసం తన దేహాన్నే ధారపోసిన మహనీయుడు శ్రీ కాకాని వెంకటరత్నంగారు. కాకాని వెంకట రత్నం ధన్యజీవి. కాకాని వెంకటరత్నం అమరజీవి. కాకాని వెంకటరత్నం చిరస్మరణీయుడు; కీర్తికాయుడు. కాకాని వెంకటరత్నంగారిని ఎప్పుడు చూచినప్పటికీ — వారు ఒక పెద్ద మహా సైనికుడువలె కనబడుతూ ఉండేవారు.

ఆయన నడిచి వెడుతూ ఉంటే ఒక దండు బైలుదేరిందా అనిపించేది. ధైర్యానికి పెట్టినది పేరు. సాహసం ఉగ్గుపాలతో పోసినది, నిబ్బరమైన మనిషి. గట్టి మనిషి. పట్టుదలగలవాడు. 1958వ సంవత్సరం అనుకుంటాను. నేను

ప్రతిపక్షంలో ఉన్న రోజులు. మచిలీపట్టణంలో బై ఎలక్షన్ జరుగుతున్న రోజులలో కాంగ్రెస్‌ను ఓడించాలని బ్రహ్మాండమైన ప్రచారం జరిగింది. ఏ పని చేపట్టినా దాని కొన చూసే వరకు నిద్రపోయేవాడుకాదు. పెను తుఫాను మాదిరిగ పని చేసేవాడు. ప్రళయంవలె విరుచుకు పడేవాడు. యువకులు, ప్రజాసేవకులు ఆయన దగ్గర నేర్చుకోదగిన, అలవరుచుకోవలసిన ఎన్నో ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. వ్యక్తిగతంగా వారు ఎంతో ఆదరణ, అభిమానం నా పట్ల చూపిస్తూ ఉండేవారు, ఆ మహానుభావుడు మరణించడం సామాన్యమైనది కాదు. కొందరి మరణం మరుక్షణం మరచిపోతాము. కాని ఆయన బ్రతికి ఉన్నప్పుడు ఎంత ఎత్తున పెరిగాడో, చనిపోయినప్పటికి కూడ అందరి హృదయాలలో నిలిచిపోయేటటువంటి మహాభాగ్యం ఆయనకు లభించింది. ఆయన మరణం పట్ల నా సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభ స్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం):-అధ్యక్షా, వీరకాకాని గురించి చెప్పా లంటే ఆయన అంటే నాకు ప్రత్యేకమైన గౌరవం. ఆయనలో ఉండే ప్రత్యేకమైన లక్షణం సెన్స్ ఆఫ్ డ్యూటి. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు ఎంత సామాన్య వ్యక్తి వచ్చి తన కష్టసుఖాలు చెప్పినప్పటికి, వక్తి హోదా ఎంతటిది అని చూడకుండా వాళ్ళు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి అవసరమైన సహకారం చేయ డానికి ప్రయత్నించారు. ఉదాహరణకు ఒక విషయం చెపుతాను. ఒకసారి నిజామాబాద్ నుంచి ఒక పేద రైతు వచ్చి తన చేనుకు పురుగు పట్టిందని, డిపార్టుమెంటు నుంచి ఏ విధమైన రక్షణ కలగడం లేదని కంప్లయింట్ చేస్తే ఆ వ్యక్తిని ఆ రోజు తనదగ్గర ఉంచుకొని ఆ మరుసటిరోజు తనవెంట తీసుకువెళ్లారు. దగ్గర ఉండి ఆ సస్యానికి రక్షణ ఏర్పాట్లు చేయించి మందులు కొట్టించి యాక్షన్ తీసుకోవడం అంటే నిజమైన సెన్స్ ఆఫ్ డ్యూటీ ఉన్నటువంటి వ్యక్తి. గత 6 సంవత్సరాలనుంచి చూసినటువంటి మంత్రులలో సెన్స్ ఆఫ్ డ్యూటీ ఉన్నటువంటి వ్యక్తి ఆయన. ఆయన వల్లనే మిల్క్ ప్రాజెక్టులు అభివృద్ధి అయినవి. గతంలో ఎంతమంది రైతు బాంధవులు వచ్చినప్పటికీ గ్రీన్ రెవల్యూషన్ మాదిరిగా వైట్ రెవెల్యూషన్ తీసుకువచ్చినది ఆయనే. ఆయన దానికి ఫాదర్ అని చెప్పాలి. విద్య లేకపోయినప్పటికి, ఏ పదవిని అలంకరించినప్పటికి కార్యదీక్ష, ఏ పని చేసినప్పటికి లక్ష్యాన్ని సాధించడానికి దృఢమైన విశ్వాసం ఉన్న వ్యక్తి. ఆ విశ్వాసంతోనే ఆంధ్ర రాష్ట్రానికి సేవచేశారు. ఆయన మరణించిన రోజు మేముకూడ అంతిమ యాత్రలో పాల్గొనే అవకాశం కలిగింది. ఆ వ్యక్తియందు అక్కడ ఉన్న ప్రజానీకానికి ప్రేమ భక్తి ఉన్నాయన డానికి నిదర్శనం—ఆ రోజు సాయంత్రం సూర్యాస్తమయ సమయంలో ఆయన మృతకళేబరాన్ని శ్మశానానికి తీసుకువెళ్లేటప్పుడు కనుచూపు మేరవరకు కొన్ని లక్షలమంది వచ్చారు. అంత ప్రజా వెల్లువగా వచ్చినది గాంధిగారి తరువాత ఆయనకే. తమ ప్రియతమ నాయకుని అంతిమయాత్రకు రావడం అంటే ఆయనయందు ప్రజలకున్న గల ప్రేమాభిమానాలను తెలుపుతుంది. ఉక్కుకాకాని, వీరకాకాని అనిపించుకొన్న [illegible]

ఆఖరికి అంతిమ దశలోకూడ వీరమరణం చెందాడు. ఆయన కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతి తెలియపరుస్తూ, పరమేశ్వరుడు ఆయనకు ఆత్మశాంతి కలుగజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. సోమేశ్వరరావు (నిడుమోలు) :—అధ్యక్షా, స్వర్గీయులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు మా జిల్లావారు. వారితో నాకు చాలాకాలంగా పరిచయం ఉన్నది. వారు కాంగ్రెసు కార్యకర్తగా ప్రవేశించి, అనేక పదవులను అలంకరించి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అలంకరించారు. వారు కార్యదీక్ష, పట్టుదల, మంచి నడవడిగల నాయకుడు పని చేయడమే కాకుండా, పని చేయించేటటువంటి మహా నాయకుడు. వారికి ఏ మనిషిమీద అయినా యిష్టం లేకపోయినప్పుడు ఎదురుపడి నమస్కారం పెట్టినాకూడ ఛీ. పో అనే మనిషి. అంత పట్టుదలగలవాడు. మంత్రి కాకమునుపు కూడ వాన్ పెట్టుకొని ఎన్నికల కార్యక్రమానికి వెళ్ళినట్లుగా వెడుతూ ఉండేవారు. గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసేవారు. గవర్నమెంటు ఆఫీసులకు వెళ్ళి కొన్ని గంటలలో కావలసిన సమాచారాన్ని అందజేయాలని చెప్పేవాడు. అందచేయని పక్షంలో మందలించేవారు, స్వశక్తితో క్రిందనుంచి అన్ని పదవులు అలంకరించినటువంటి మహానాయకుడు. వారు చనిపోవడం కృష్ణా జిల్లాకేకాకుండా ఆంధ్రదేశానికే తీరనిలోటు. వారిది నాది సరిహద్దు నియోజకవర్గాలు. అందువల్ల వారితో నాకు ఎక్కువ పరిచయం ఉండేది. వారు చనిపోవడం తీరని లోటు. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానమును బలపరుస్తున్నాను.

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తాను. కాకాని వెంకటరత్నంగారు సామాన్య కుటుంబంలో పుట్టిన మనిషి, కృష్ణాజిల్లా పెద్ద పెద్ద భూస్వాములు, పెద్ద పెద్ద జమీందారులతో కూడిన జిల్లా, అటువంటి వారితో పోరాడి ప్రజామన్ననలు పొందినటువంటి గొప్ప నాయకుడు. ఒక ప్రక్క జమీందారులతో, మరొక ప్రక్క కమ్యూనిస్టులతో రాజకీయంగా పోరాడిన వీరకాకాని, ఉక్కుకాకాని అని పేరుపొందిన వ్యక్తి. వారితో నాకు 45 సంవత్సరాలనుంచి, విద్యార్థి దశనుంచి సంబంధం ఉన్నది. వారు వారి జిల్లాకే గాక ఆంధ్రరాష్ట్రానికి కూడ ఎక్కువ సేవ చేసి ప్రజా మన్ననలు పొందిన మహానాయకుడు. వారు ఆదర్శవంతులైన మహావ్యక్తి అని నమ్ముతున్నాను, ఆంధ్రోద్యమంలో-షరతులు లేని సమైక్యరాష్ట్రం కావాలి లేక ప్రత్యేక రాష్ట్రం కావాలి'' అనే ధ్యేయం, నమ్మకం కలిగిన నాయకులలో వారు ఒకరని మనవి చేస్తున్నాను. ఆంధ్రోద్యమం చాలా తీవ్రంగా జరుగుతున్న సమయంలో, బెజవాడలో వారొక మీటింగు ఏర్పాటుచేస్తూ, తెల్లవారుఝామున అనంతపురమునకు ట్రంక్‌కాల్ చేసి, మీరందరూ తప్పకుండా ఎక్కువ సంఖ్యలో విజయవాడకు వచ్చి సభలో పాల్గొని, సభను జయప్రదం చేయవలసినదిగా వారు చెప్పారు. వారు ఎంత పట్టుదలతో, ధైర్యముతో, దీక్షతో పని చేస్తారో తెలియజేయడానికి యీ సంఘటనను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. వారు వారి జిల్లాలో అనేక పదవులలో కర్తృసమర్థతతో

పని చేశారు ; మహానాయకులుగా పేరు పొందారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి పదవి నైతేనేమి, అధ్యక్షతపదవి నైతేనేమి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో నైతేనేమి, వ్యవసాయశాఖమంత్రిగా నైతేనేమి వారు కడుసమర్థతతో పనిచేసి ప్రజల మన్ననలను పొందిన మహానాయకుడు. మిత్రులు చెప్పినట్లుగా, వారు ఎక్కువ చదువుకున్నవారు కాకపోయినప్పటికి-వారికి తెలుగు బాగా వచ్చును. ఇంగ్లీషులో ఎక్కువ ప్రవేశం లేకపోయినప్పటికి, వారికి తెలుగులో మంచి ప్రావీణ్యత వుంది. వారు ఏ సమస్య వచ్చినప్పటికి, ఎవరు ఏ విషయం చెప్పినప్పటికి, దానిని క్షణంగా అర్థం చేసుకుని చక్కగా జవాబుచెప్పి మంచి సమర్థతగలిగిన వారనిపించుకున్నవారు, అటువంటి నాయకులు, పోయిన అసెంబ్లీలో వుండి, ఆంధ్రోద్యమంలో ఒక ధ్యేయానికి, ఒక ఆశయానికి కట్టుబడి, ఆ సమయములో వారు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. వారి ఆకస్మిక మరణానికి ఆంధ్రదేశమంతా కూడా చాలా దిగ్భ్రాంతి చెందిన సంగతి తమకు తెలుసు. వారియొక్క మరణం మన రాష్ట్రానికేగాక, మన దేశానికి తీరనిలోటు అని మనవిజేస్తున్నాను. సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చవలసినదిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వి. రాజేశ్వరరావు (హుజూరాబాద్) :—అధ్యక్షా. స్వర్గీయ కాకాని వెంకటరత్నంగారి మరణానికి సంతాపాన్ని తెలియజేసే తీర్మానమును ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించారు. ఆ తీర్మానముతో ఏకీభవిస్తూ, వారిది ధన్యమైన జీవితమని మనవి జేస్తున్నాను. వారు చాలా యదార్థవాది. తాను నమ్మిన సత్యాన్ని, తాను చేపట్టిన కార్యక్రమాన్ని ఎంతో దీక్షతో, ధైర్యంతో, సాహసముతో, నిర్ద్వంద్వంగా కొనసాగించే మనిషి. ఎన్ని ఆటంకాలు వచ్చినా, నిలబడి దీక్షతో తను నమ్మిన, చేపట్టిన కార్యక్రమాన్ని నడిపించుకుంటూ ముందుకువెళ్లే మనిషి. మాబోటి శాసనసభ్యులం ఆయన వద్దకు ఏ కార్యంపై వెళ్ళినప్పటికి కూడా. ఎంతో ఆప్యాయతతో ఆదరించి, తాను చేయగలిగినదేమిటో నిర్ద్వంద్వముగా చెప్పి, హామీ యిచ్చిన ప్రకారం కృషిచేసే మనిషి. ఆయన మరణం మన ఒక్క ఆంధ్రరాష్ట్రమే కాదు, దేశ ప్రజలందరూ కూడా విచారించవలసిన విషయం. ఆయన తన జీవితాన్ని ఉక్కు కాకానిగా కొనసాగిస్తూ, ఆనాడు విజయవాడలో సి. ఆర్. పి. సాగిస్తున్న విలయతాండవంలో అసువులుబాసిన ప్రజలగూర్చి విని, అక్కడ జరిగినదంతాచూసి. గుండెబ్రద్దలై, అమరవీరుడయ్యారు. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానముతో ఏకీభవిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, కీ. శే. కాకాని వెంకటరత్నంగారిని గురించి '48 లో నేను విన్నాను. అప్పుడు కమ్యూనిస్టు ఉద్యమంపై అన్ని విధాలైన నిర్బంధాలూ కొనసాగుతున్నాయి. తరువాత, బహుశా 1959 లో అనుమకొండ-వరంగల్లులో డెమొక్రటిక్ పార్టీ నిర్మిస్తున్న సందర్భంలో వారు వచ్చి ఉపన్యాసం యిచ్చారు ; చాలా ఘాటుగా. కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అప్పుడు వారు ఉపన్యాసం యివ్వడం చూశాను. ఆ తరువాత, శాసనసభలో వేరు వారిని చూడడం

తటస్థించింది. ఒకే ఒక సందర్భంలో, ఒక సమస్యపై వారి దగ్గరకు వెళ్లడం, వారు సానుభూతితో సహాయపడడం జరిగింది. రాజకీయ సిద్ధాంతాలలో వారికి మాకూ భిన్నాభిప్రాయాలున్నాయన్న విషయం, దాచుకున్నా దాగని విషయం. అశేష ప్రజానీకం వారి వెంటవుండే సందర్భంలో వారు మృతిచెందారు. వారి మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానమును నా తరపున, మా పార్టీ తరపున బలపరుస్తున్నాను. వారి కుటుంబానికి మా సానుభూతిని తెలియజేస్తున్నాము.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, మాజీమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం గారి మరణవార్త మేము నెల్లూరులో వుండగా ఆకస్మికంగా విన్నాం. చాలా నిర్ఘాంత పోయాము. ఆయన అంత ఆకస్మాత్తుగా చనిపోతారనుకొలేదు. ఎందుచేతనంటే- వయస్సులో పెద్ద అయినప్పటికి, ఆయన ఆ రోజుల్లో, ప్రజలయొక్క ఉద్యమంలో ఒక యువకుడిగా వున్నట్లు మాకు కనబడేవాడు. ప్రత్యేకంగా ఆయన యెడల ఒక అభిప్రాయం వుండేది ; మంత్రిగా వుండవచ్చు, ఇంత ముసలాయన ఎందుచేత మంత్రి పదవికి ఒప్పుకున్నాడు అని అనుకునేవాడిని. ఎందుచేతనంటే—అధికార పార్టీ విధానాలను సమర్థించవచ్చు ఆ పార్టి సభ్యునిగా, మంత్రిగా, కాని ప్రతిపక్షం అంటే ఆయనకు లోపల ఒక నిరసన భావం వున్నట్లుగా నాకు అనిపించేది. ఇకపోతే, ఆయన అధికారపక్షంలో, మంత్రిగా వున్నప్పుడు, తాను తన పార్టి ద్వైవాంశ సంభూతులుగా అనుకోవడం, పదవులకు తామే అర్హులమని అనుకుంటున్నట్లుగా నాకు కనబడేది. ఆయన ఆ విధంగా ప్రవర్తించడంలో తప్పులేదేమో ; ఎంచేతంటే, నాకు తెలుసు, పార్టీలోని మనుషులుగా, అధికారంలోని మంత్రులుగా ఎలా ప్రవర్తిస్తూవుంటారో. ఆయనదొక సింగిల్ ట్రాక్ బ్రెయిన్. ఉక్కు కాకాని. స్టాలిన్‌లాగా సింగిల్ ట్రాక్ బ్రెయిన్ వున్నవాడు. ఒక పట్టాపట్టుకుని పోతే అదేవిధంగా పోవడం జరుగుతూ వుంటుంది. గోడకు తలకాయద్దీకొన్నా అదేవిధంగా పోతూవుంటారు. సాధారణంగా, ఫ్లెక్సిబిలిటీ లేనివారు. కృష్ణా జిల్లా రాజకీయాలలోనేమి, కాంగ్రెసు రాజకీయాలలోనేమి, ఇక్కడ ప్రతిపక్ష పార్టీలను ఢీకొనడములోనేమి కాకాని వెంకటరత్నంగారు నిర్భయంగా కన బడతారు ; అంటే, యిక్కడ యీ విధంగా యీ రాజకీయాలలో అధికారపక్షం తరపున పనిచేస్తున్న వ్యక్తి, ఆంధ్రోద్యమంలో నేనాయనను చూసినప్పుడు నిజంగా ఆశ్చర్యపడ్డాము. ఎందుకంటే, అంతత్వరగా పార్టీకి వ్యతిరేకంగా మారతాడా ? అని. ఆయన మారాడు. చాలా సాహసకార్యం చేశాడు అనుకున్నాము. వయసులో ఆయన నా కంటే పెద్ద ; రాజకీయరీత్యా అభిప్రాయభేదాలుండవచ్చు. కాని, ఆ ఉద్యమంలో ఆయన ఏకదీక్షతో తన సర్వాన్ని త్యాగంచేయడానికి పూనుకున్నాడు. అతిలోతుగా ఒకసారి అంతా ఆలోచించి రంగంలోకి దిగితే అందులో నిలబడిపోయే ప్రవృత్తి ఆయనది. ముందు తన పదవికి రాజీనామా చేసిన సుబ్బారావుగారికి భిన్నమైనది. అంత ముసలాయన గదా, ఏమిక [illegible] ; [illegible] ఒకసారి, రాత్రివేళ నేను [illegible] వారికి నేను [illegible] అని [illegible] అయినా, ఆయనమాత్రం [illegible] ప్రతిపక్షంలోని వారి అభిప్రాయాలను అధికారపక్షంలోని వారికి కొంత తెలియజేసి [illegible] వుండవచ్చును.

అయితే, నా విషయంలో మరింత వుండవచ్చును. ఆయనకు ఇంకా స్త వుండినా, ఆశ్చర్యపడను. సహజంగా, ఆయనకు ఒక ధోరణి వుండేది. ఆయన ఒక ఉద్యమంలో పాల్గొన్నప్పుడు అందులో నిమగ్నమైపోతూ, అవతలి మనిషి ఎవరు, పూర్వాపరాలు ఏమిటి అనేది చూడకుండా సంపూర్ణమైన దీక్షతో ఉండడం నన్ను ముగ్ధుడను చేసింది. ఒకసారి గుంటూరు బహిరంగ సభలో వారు బహు కొద్దిగానే మాట్లాడారు. ఆ మాటలు కూడా హృదయపూర్వకంగా మాట్లాడి నటువంటివి. రాజకీయాలు ఒక్కొక్కప్పుడు గమ్మత్తుగా ఉంటూ వుంటాయి. ముందు ఎలా మారుతుందో పరిస్థితి అనే ధోరణిలో మాట్లాడడం జరుగుతూ ఉంటుంది. కానీ కాకాని వెంకటరత్నంగారు ఎప్పుడైనా ఒక విషయాన్ని విశ్వసించారు అంటే ఆయన అందులో లోతుగానే వెళతాడు అనుకోవలసివుంటుంది. ఆయన తన సర్వాన్నీ త్యాగంచేసి, శక్తినంతనూ ధారపోసి గొప్ప నాయకునిగా వ్యవహరించిన వ్యక్తిగా నాకు కనబడినారు. అతి సమీపకాలంలో జరిగిన విషయాలు యివి. మహత్తరమైన మార్పులతో జరిగిన విషయాలు. ఇప్పుడు వచ్చే మార్పులేమిటో నాకు అర్థంకావడం లేదు. ఈ మార్పులకు సంతోషించేవారుంటారు. కానీ నా మట్టుకు నాకు, యీ మార్పుల కాలంలో జీవించేటప్పుడు దీనికి వున్న సంబంధాలను తలచుకుంటూ వుంటే కాకాని గారు వారి జీవిత సాఫల్యానికే మననుండి వెళ్ళిపోయారేమోననిపిస్తోంది. సంపూర్ణమైన జీవితాన్ని గడపిన వ్యక్తిగా వారిని గురించి నేను భావిస్తున్నాను. ఆయన చనిపోవడం వలన తీరనినష్టం సంభవించింది. మేము నెల్లూరులో ఉండగా వారు చనిపోయారనే వార్త తెలిసి యిది నిజమా, అబద్ధమా అనుకున్నాము. వారి అంతిమయాత్రలో, ఆఖరి దర్శనం చేసుకోడానికి చాలా మంది మిత్రులు బెజవాడ వెళ్ళారు. మేము కూడా బయలుదేరాము, కానీ మా కారు దోవలో చెడిపోయింది. అయితే నేనీ విషయాలను అంత ఎక్కువగా పట్టించుకొనేవాడను కాను. చాలామంది నన్ను ఒకవిధంగా విమర్శించారు : నేను సమయానికి అక్కడకు చేరుకోలేదని. నా కారు దారిలో చెడిపోయింది.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

కానీ శాసనసభలో మనతో సహచరుడుగా వున్న మహానాయకుడు చనిపోయిన తరువాత—ఏదో ఉద్ధరించడానికి మన రాజకీయ నాయకులు పూనుకున్నట్లుగా నాకు కనబడుతున్నది. అదృష్టమో, దురదృష్టమో—ఇందులో పాల్గొనే అవకాశం నాకు సంప్రాప్తించింది. ఆంధ్రప్రజలకై తన జీవితాన్ని త్యాగంచేసిన యీ మహానాయకునికి శ్రద్ధాంజలిఅర్పించే తీర్మానాన్ని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినారు. నేను ఉడతాభక్తిగా నా హృదయపూర్వకమైన శ్రద్ధాంజలి అర్పిస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, కాకాని వెంకటరత్నంగారిని గురించి గౌరవసభ్యులు ఎన్నో విషయాలు చెప్పారు. నేను వారితో ఏకీభవిస్తూ, కాకాని వెంకటరత్నంగారి మరణానంతరం జరిపిన సంతాప సభలో కాకాని వెంకటరత్నం గారు ఏ ఉద్దేశంకోసం తమ ప్రాణాలను అర్పించారో ఆ ఉద్దేశం [illegible] తమ అభిప్రాయాలను వెల్లడించారు. [illegible] [illegible] ఒకసారి [illegible] నేను అంటే [illegible] [illegible]

కాకాని అని అన్నప్పుడు అక్కడ శపథం తీసుకున్న వారికి కాకానిగారు ఎదురుగా నిలబడి వున్నట్లు ఉంటుందేమో, యీ పరిస్థితులలో వారు భయపడుతూ కూడ వుండ వచ్చు. శపథం తీసుకున్నాము. దానికి నిలబడలేకపోతున్నాము, ప్రజలకు ఏమి చెప్పాలి అనే బాధకూడ వారికి ఉండవచ్చు. ఏమైనా, మానవుడు అనేక పొరపాట్లు చేస్తూ ఉంటాడు, మనం కూడ పొరపాటు చేసివుండవచ్చు. కానీ ఒక నిష్కల్మషమైన వ్యక్తి, నాయకుడు, ఆదర్శపురుషుడు అయినవారి అడుగుజాడలలో నడుస్తామని ప్రమాణం చేసినవారు మాత్రం వారి ఆత్మకు ద్రోహం చేయడం అంత మంచిది కాదు. అందువల్ల అట్లా దీక్షబూనిన వ్యక్తులు మరొకసారి ఆత్మ విమర్శ చేసుకోవడం అవసరమని నేను భావిస్తున్నాను. శాసనసభలో కాకాని వెంకటరత్నంగారు ప్రశ్నల కాలంలో వాదోపవాదాలు వచ్చినప్పుడు, పట్టుదలతో యిస్తుండే సమాధానాలు ఇప్పుడు జ్ఞాపకానికి వచ్చి వారు నిజంగా యీ సభలో వున్నారా అనిపించేటట్లుగా ఉన్నది. నిజంగా వారిని మనం మరువలేము. ఆయన కాకలు తీరిన ఉక్కు కాకాని. వారి ఆత్మకు శాంతి కలగాలని సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని నా గ్రూపు పక్షాన హృదయపూర్వకంగా బలపరుస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు):—అధ్యక్షా, కాకాని వెంకటరత్నంగారి మరణంపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి మరణంవల్ల ఆంధ్రప్రజానీకం చాలా నష్టపడిందనీ, ఆ లోటును భర్తీచేయడం సాధ్యం కాదనికూడా మనవిచేస్తున్నాను. సహృదయుడైన కాకాని ఉద్యమకర్త. వారు అనేక ఉద్యమాలను సృష్టించారు. అనేకమంది కార్యకర్తలను క్రమశిక్షణతో మెలగేటట్లుచేసి, ఉద్యమాలలో పాల్గొనేటట్లు చేసి మరుగున పడివున్నవారినికూడా ప్రజల మనుషులుగా చేసిన కాకాని వెంకటరత్నంగారి హయాములో రైతాంగానికీ, బీద ప్రజానీకానికీ, బలహీనవర్గాల వారికి చాలా మేలు కలిగింది. వారు వైట్ రివల్యూషన్ తీసుకువచ్చి—డైరీ డెవలప్‌మెంటు డిపార్టుమెంటుద్వారా అనేకమంది ఆర్థిక వనరులు బాగుపడేటట్లు చేశారు ఎరువుల పంపిణీ విధానంలోనూ, సస్య రక్షణలోనూ వారి దృష్టికి తీసుకు రాగానే ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకొనేవారు. ఇక్కడ నేను కాల్ ఎటెన్షను మోషన్ను తీసుకువస్తే —హిస్పా తెగులు వచ్చినప్పుడు ఆయన వచ్చి పొలాలలోకి దిగి, దుబ్బులను పీకి చూచి అధికారులతో అక్కడికక్కడ చర్చించి తగు చర్యలు తీసుకొని తెగుళ్ల నివారణ చేస్తుండేవారు. గ్రీన్ రివల్యూషన్ తెచ్చి వైట్ రివల్యూషనుకు తోడ్పడిన వ్యక్తి. ఎరువుల పంపిణీలో కూడా వారు శ్రద్ధ చూపించారు. కార్యదీక్ష కలిగినవారు లేనిలోటు యీనాడు చాలా వుందని మనవిచేస్తున్నాను. జాతస్య మరణం ధృవం అన్నారు. ఆయన చనిపోయినప్పటికీ మృతజీవియని భావిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎ. వీరప్ప (వల్లమడ) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో వీర కాకాని ఉక్కు కాకాని గురించి కొన్ని మాటలు చెప్పదలచుకున్నాను. ఎవరైనా వారు బ్రతికిన బ్రతుకు, చేసిన సేవ వారి చావుతో తెలుస్తుందని పెద్దలు చెబుతారు. ఈనాడు కాకాని విషయంలో మనం పూర్తిగా గమనించవచ్చును. వారి జీవితంలో ఏ మహానాయకునికి

జరుగనంత సన్మానం జరిగింది. వారి భౌతిక కాయాన్ని ప్రొసెషన్‌గా తీసుకువెడుతున్నప్పుడు దారిపొడుగునా ప్రజలు యిచ్చిన వీడ్కోలు, అశ్రుధారలు ఏ నాయకునికి అటువంటి గౌరవం జరిగి ఉండదని నేను అనుకుంటాను. మంచి ఐనా చెడు అయినా, తాను నమ్మినదానికై, తాను అనుకున్నదానికై పట్టుదలతో ధయిర్యంతో మొగమాటం లేకుండా కార్యరంగంలో దూకేవారు ఆయన. వారి జీవితం, వారి కార్యక్రమం స్వతంత్ర సమరంతో ప్రారంభమై ఆంధ్ర ఉద్యమంతో అఖరైనది. తన జీవితమంతా పోరాటంతోనే గడిపినవారు ఆయన. అట్టి పోరాటంలోనే అసువులు బాసిన వ్యక్తి ఆయన. ఒకే రాష్ట్రంలో ఉండే ప్రజలందరికి సమానహక్కులుండాలని ఆయన ప్రారంభించిన పోరాటం అది వారి నాయకత్వంక్రింద ప్రతిజ్ఞ తీసుకున్న సభ్యులు పునరాలోచన చేయాలని ఇప్పుడు కొంతమంది అభిప్రాయం వెలిబుచ్చారు. వారు అనుకున్న ధ్యేయాన్ని వారికి అంకితమైన సభ్యులు నెరవేర్చారని చెప్పడానికి నేను సంకోచించడం లేదు. కాకాని పట్టుదలకల మనిషి. అమరజీవి. వారి మరణానికి మా సంతాపాన్ని తెలియజేస్తూ నాకీ అవకాశమిచ్చినందుకు కృతజ్ఞత తెలుపుకుంటున్నాను.

శ్రీ జి. సైదయ్య (గజ్వేల్) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. కాకానిని ఉక్కు కాకాని అంటారు. వారు చేసిన పనులు చాలా మంచివి ఉన్నాయి. ఆయన వ్యవసాయ మంత్రిగా ఉండగా మా గజ్వేలు తాలూకాకు తీసుకువెళ్ళినాము. అక్కడ డాక్ బంగళాలో కూర్చుండబెట్టి మా గజ్వేలు తాలూకాగురించి చెప్పినాము. అక్కడ ప్రజల కష్టాల గురించి ఆయన ఎంతో శ్రద్ధతీసుకున్నారు. అక్కడ పాలకేంద్రం శంఖుస్థాపన చేశారు. మంత్రిగారు వస్తున్నారని చుట్టుప్రక్కల గ్రామాలనుండి ప్రజలు పదివేలమందివరకు ఆయనను చూడ్డానికి వచ్చారు. వారిని ఊరేగిస్తూ శంఖుస్థాపనకు తీసుకువెడుతుంటే ఆ వెనుకబడ్డ తాలూకా ప్రజలు ఎట్లా బ్రతుకుతున్నారో తెలుసుకుని ఆశ్చర్యపడినారు. వారు శంఖుస్థాపన చేసిన తరువాత ఆరు నెలలకే పాల కేంద్రం భవనం తయారయినది. చుట్టుప్రక్కల ఉండే సిద్ధిపేట, నర్సాపురం తాలూకాలలో ప్రజలు తప్పకుండా బఱ్ఱెలు పెంచుకోవాలని దానివల్ల అభివృద్ధి కలుగుతుందని అనుకుంటున్నారు. ఆ పాల కేంద్రానికి చాలమంది పాలు తెచ్చి యిచ్చి అభివృద్ధి చెందుతున్నారు బొంబాయిలో కాంగ్రెసు సమావేశాలు జరిగినప్పుడు నేమా వారి వెంబడి ఉన్నాను. అక్కడ నా డబ్బులు కొట్టేశారు. వారికి నేను డబ్బులు పోయాయని చెప్పుకున్నాను. ఒరేయ్ ఇక్కడ దొంగలు కూడ ఉన్నారురా అని నా ఖర్చుకు పైసలు యిచ్చినారు. ఆ విషయం నాకు జ్ఞాపకం ఉంది. వారు చాలా ప్రేమ చూపేవారు నేను ఏదైనా చెబితే ఆయన వెనుకకు పెట్టేవారుకాదు. సంతోషపెట్టి పంపేవారు. వారు హఠాత్తుగా చనిపోయారు మాకయితే వారు యింకా బ్రతికి ఉన్నట్లే ఉంది. ఈ సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారాయణ :—అధ్యక్షా, పూజ్య కాకాని అకాల మరణం సందర్భంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా

బలపరుస్తున్నాను. స్వర్గీయ కాకాని పుట్టింది అతి సామాన్య రైతు కుటుంబంలో, పెరిగింది ప్రజా ఉద్యమాలలో, అందుకున్నది వీర కాకానిగా వీరోచిత స్వాగతాలు అలరారింది ఉక్కు కాకానిగా, మరణించింది పూల కాకానిగా. శాసన సభ్యునిగా ఆంధ్ర దేశంలో ప్రజల మనిషిగా ప్రజా రంజకునిగా అమర వీరునిగా కాకాని గుణ గణాలు గురించి అందరూ చెప్పారు. ఆయన మాటలలో పిన్న, చేతలలో పెద్ద. వారి మనసు వెన్న, మాట కటువు. మిత్రులు అక్కినేని భాస్కరరావుగారు చెప్పినట్లు, ఆయన మిత్రులను శత్రువులను ఒకే మాదిరిగా చూచేవారు. అయితే ఆయన కార్యక్రమం నిర్మాణం చేసుకునేటప్పుడు, శత్రువులకు మంటగా మిత్రులకు పంటగా ఉండేది. తాను అనుకున్న ఆశయం సిద్ధించిన తరువాత శత్రువులను మిత్రులను ఒకే మాదిరి చూచేవారు. వారు చదువులో పిన్న, ఇప్పటికి సంస్కారంలో చాలా పెద్దవారు. వారు స్వతంత్ర పోరాటంలో దేశానికి సేవ చేయడమే కాక భగవంతుడు వారికి పరిపాలనలో అవకాశం ఇచ్చినప్పుడు ప్రజా రంజకునిగా ప్రగతి శీలకమైన కార్యక్రమాలు చేపట్టి పది కాలాల పాటు భావి తరాల వారికి నిలిచేట్లు చేసారు. ఆయన రైతు కూలీల ప్రగతికి అవసరమైన పాడి పంటల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఎరువుల పంపిణీ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. ఆయన అడుగుజాడలలో నడవడానికి వీలుగా ప్రజా మరణం పొందారు. ఆయన నిరాడంబరంగా జీవించారు. నిష్కల్మషమైన వ్యక్తి. పుట్టింది మారుమూల గ్రామమైనప్పటికి మరణించేటప్పుడు పుణ్య కృష్ణవేణీ తీరాన. వారి ఆశయాలు, కార్యక్రమాలు భావి తరాల వారికి ధృవతారగా ఉండగలవని చెబుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ దుఃఖ సాగరంలో ఉన్న వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

జై హింద్.

మిస్టర్ స్పీకర్ :—కీర్తి శేషులు శ్రీ కాకాని వెంకటరత్నంగారి మరణంపట్ల సంతాపం తెలుపుతూ సభానాయకులు ముఖ్యమంత్రిగారు తీర్మానం ప్రవేశపెడుతూ వెలిబుచ్చినటువంటి మాటలతో అలాగే వివిధ పక్షాలకు చెందినటువంటి నాయకులు గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. శ్రీ కాకాని వెంకటరత్నంగారు నిజంగా తెలుగు బిడ్డలలో విశిష్ట వ్యక్తిగా మనలను విడిపోయినాడని చెబితే చాలనుకుంటాను. ఆయన జీవితంలో సామాన్య కార్యకర్తగా సామాన్య రైతు కుటుంబంనుంచి పెరిగి పెద్దవాడై అత్యంత ఉన్నత స్థాయికి వచ్చి తెలుగు దేశానికి ప్రత్యేకంగా ఎనలేని సేవ చేసినాడని అన్నట్లయితే అది యదార్థమని మనందరికి తెలుసును. వారి జీవితంతో నాకు కూడా చాలా అత్యంత సన్నిహితమైన పరిచయం ఉంది. ప్రత్యేకంగా ఆయన క్విట్ ఇండియా ఉద్యమం అనంతరం ఆ కాలంలో డిటెన్యూగా మూడు సంవత్సరాలు ఒకే ప్రదేశంలో గడిపినటువంటి సన్నిహిత పరిచయం కూడా ఉంది. ఆంధ్ర దేశంలో ఇంకా ఆంధ్రులకు ఎంతో సేవ చేయగలిగిన వ్యక్తి లేకపోవడం చాలా విచారకరం. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ [illegible] [illegible] ఆమోదము తెలుపుతున్నాను.

Mr. Speaker :—The question is :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Kakani Venkataratnam, Member, Andhra Pradesh Legislative Assembly and former Minister and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted NEM CON.

re : Demise of Sri A. Balarami Reddy M. L. A. EX. MINISTER.

re : Demise of Sri Arege Ramaswami, Ex. M. L. A. and EX. MINISTER.

శ్రీ జె. వెంగళరావు :—ఈ క్రింది విషయములను ప్రతిపాదిస్తున్నాను. "ఆంధ్రప్రదేశ విధాన సభ సభ్యులు మాజీ మంత్రి అయిన శ్రీ ఎ. బలరామిరెడ్డి మృతి పట్ల ఈ సభవారు తమ గాఢ సంతాపమును వెలిబుచ్చుచు శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ఈ సభవారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేయుచున్నారు".

(2) "ఆంధ్రప్రదేశ విధానసభ మాజీ సభ్యులు మరియు మాజీ మంత్రి అయిన శ్రీ అరిగె రామస్వామిగారి మృతిపట్ల ఈ సభవారు తమ గాఢ సంతాపమును వెలిబుచ్చుచు శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ఈ సభవారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నారు."

Mr. Speaker ;—Motions moved.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, శ్రీ బలరామిరెడ్డిగారు ఇక్కడ మంత్రిగా ఉన్నారు. శాసన సభ్యులుగా ఉన్నారు. ఇక్కడే కాక మదరాసు శాసనసభలో శాసన సభ్యులుగా ఉంటూ ఆ నాడు శ్రీ సంజీవరెడ్డిగారికి అవకాశం యివ్వడానికి శాసనసభ సభ్యత్వానికి రాజీనామాచేసి అవకాశం యిచ్చారు. కాళహస్తి నియోజకవర్గం చిత్తూరు జిల్లాకు చెందినది. ఆ జిల్లాలో వారు చాలా పలుకుబడికలిగిన వ్యక్తి. ఆ నాడు ధైర్యముగా శాసనసభ స్థానానికి రాజీనామా చేసి యిచ్చినట్టి కీర్తి ఆయనకు దక్కింది. వారు రాజ్యసభ సభ్యులుగా తరువాత ఉండినారు. చిత్తూరు జిల్లా పరిషత్తు ప్రథమ అధ్యక్షులుగా కూడా వారు సేవ చేసినారు. మన రాష్ట్రం లో అగ్రికల్చరు మినిష్టరుగా సివిల్ సప్లయిస్ మినిస్టరుగా ఫారెస్టు మినిష్టరుగా ఎడ్యుకేషను మినిష్టరుగా కూడా వారు సేవచేశారు. వారు గతసారి శాసనసభకు ఇండిపెండెంటు సభ్యులుగా ఎన్నికయి నారు. అయినప్పటికి కూడా వారు మంచి స్నేహితులు. అందరితో సఖ్యంగా మెలగుతూండేవారు. వారు కేన్సరు వ్యాధిగ్రస్తులయి అకాలమరణం పొందారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి సంతాపాన్ని తెలియచేస్తున్నాను. అట్లాగే తెలంగాణాలో పెద్ద హరిజననాయకులు శ్రీ అరిగే రామస్వామిగారు కూడా పూర్ణాయుర్దాయాన్ని అనుభవించిన తరువాత కీర్తి శేషులయ్యారు. వారి మరణంవల్ల తెలంగాణాకేకాకుండా ఆంధ్రప్రదేశ్‌కు తీరని లోటు ఏర్పడింది. రామస్వామిగారు 25 సంవత్సరాలు శాసన సభ్యులుగా ఉన్నారు. ఇదివరకు హైదరాబాదు ప్రభుత్వంలో ఉపమంత్రిగా తరువాత మంత్రిగా ఉండేవారు. వారు సంఘ సంస్కర్త, పండితుడు ఎంతో అనుభవం కలిగినవారు. వర[illegible]

చేయించడంలో వారికి అభిలాషమెందు. వారి చేతులు మీదుగా వందల వర్ణాంతర వివాహాలు జరిపించారు. అటువంటి సందర్భంలో విద్యావేత్తలు సంస్కర్తలు హరిజనసేవకులు అరిగె రామస్వామిగారు చనిపోవడం మన రాష్ట్రానికి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి సంతాపాలను తెలియచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీ కృష్ణ :—అధ్యక్షా, కీర్తిశేషులు బలరామిరెడ్డిగారు మదరాసు శాసన సభనుంచికూడా నాతో పరిచయం ఉన్నటువంటి వ్యక్తులు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు శాసన సభకు ఎన్నికయి ఒక స్థానం పార్టినాయకునికి కావలసివచ్చినప్పుడు త్యాగంచేసి రాజీనామాచేసి స్థానం కల్పించినటువంటి వ్యక్తి. వారికి కేన్సరు వ్యాధి రావడం రాయవెల్లూరు ఆసుపత్రిలో ఉండడం నేనువెళ్లి ఒక మిత్రుని చూడాలనుకోవడం తటస్థించింది. డాక్టరు ఎట్లాగూ-అయన బ్రతకడు కనుక ఉన్నంతకాలం ధైర్యంగా ఉండేనిమిత్తం మాట్లాడమన్నారు. నేను వెళ్లి ఆయనతో మాట్లాడాను. వారు కేన్సరుతో మరణించారు. వారి మరణం పట్ల చింతిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలిపే ముఖ్యమంత్రిగారి తీర్మానంతో ఏకీభవిస్తూ బలపరుస్తున్నాను. అరిగే రామస్వామిగారు తెలంగాణాలో అనేక ఉద్యమాలలో మొదటినుంచి ఉండేవారు. కొండా వెంకట రంగారెడ్డిగారి సహచరులుగా పనిచేశారు, మన రాష్ట్రంలో మంత్రిగా ఉంటూ హరిజన సేవకు పూనుకున్నారు వారు జాతీయవాదిగా హైదరాబాదులో ఎంతో పేరుతెచ్చుకున్నారు. వారి మరణానికి సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :—అధ్యక్షా, అద్దూరు బలరామిరెడ్డిగారు 1967 సంవత్సరంలో ఓడిపోవడం మళ్లా 1972లో ఇండిపెండెంటు అభ్యర్థిగా గెలచిన ఒక నెలరోజులలో శాసన సభ సమావేశం జరిగే సమయంలో రక్తం వాంతి చేసుకోవడం జరిగింది. వెంటనే మదరాసుకు వెళ్లి చూపించుకున్నారు. తరువాత కేన్సరు వ్యాధి అని నిర్ణయం జరిగినప్పటినుంచికూడా రోగంతో పోరాడినారు. ఎంతోకాలం పోరాడలేకపోయినారు. అనతి కాలంలోనే వారు గతించడం జరిగింది. ఆయన వ్యవసాయశాఖమంత్రిగా, విద్యా మంత్రిగాకూడా పరిపాలనాదక్షులు అనిపించుకున్నారు. నీలం సంజీవరెడ్డి కేబినెట్టులోను బ్రహ్మానందరెడ్డి కేబినెట్టులో కూడా స్టేటు మినిస్టరుగా ఉన్నప్పటికీ కూడా ప్రముఖ పాత్ర నిర్వహించి తన పోర్టుఫోలియోను క్షుణ్ణంగా అర్థం చేసుకుని నిర్ణయాలు తీసుకోవడం పరిపాలనాధ్యక్షుడుగా పేరుపొందారు. రాజ్యసభ మెంబరుగా రాణించినారు. ఆపద సమయంలో ఆదుకోవాలన్నప్పుడు నాయకునికి ప్రతియోజకవర్గం చూపించవలసి వచ్చినప్పుడు నేను రాజీనామా చేస్తాను అని శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన వ్యక్తి. చిత్తూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా విద్యాభివృద్ధికి, రహదారుల అభివృద్ధికి, చాలా కృషిచేసినటువంటి వ్యక్తి. అటువంటి వ్యక్తి మరణించడం విచారకరమైన విషయం. కనీసం ఈ టరం అంతా లేకుండా ఒక నెలలోనే గతించడం జరిగింది. ఇక అరిగే రామస్వామిగారు 84 సంవత్సరాలు పూర్తయి 85వ సంవత్సరం దాదాపు జరుగుతూండగా మంత్రిగా సాంఘిక సంక్షేమశాఖను

నిర్వహిస్తూ ఆయన గ్రామాలు సంచరిస్తూ, అనేకచోట్ల ఆయన పద్యాలు పాడేవారు వినుర వేమ అన్నట్లు అరిగె రామ అని కొసన పెట్టి పద్యాలు చదువుతుంటే వినడానికి ఎంతో యింపుగా ఉండేవి. బూర్గుల రామకృష్ణరావుగారి మంత్రి వర్గంలో కూడా వారు మంత్రిగా వున్నట్లు జ్ఞాపకం. హరిజననాయకుడుగా హరిజనులకు, గిరిజనులకు ఎంతో సేవ చేసిన వారు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ సేవ చేసినవారు. వీరి యిరువురి మరణానికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ సభానాయకులు ప్రవేశపెట్టి తీర్మానాలను బలపరుస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానమును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. స్వరాజ్యము రాకపూర్వము ఇక్కడ హరిజనులు అనండి. తక్కువ కులాలవారు అనండి వారు ముస్లిమ్స్‌గా కన్వర్టు అయ్యే రోజులలో శ్రీ అరిగ రామస్వామిగారు ఆర్య సమాజ్‌లో వుండి హిందూధర్మము గురించి ప్రబోధించేవారు. వారు మంత్రిగా కూడ తెలంగాణాకు ఎంతో సేవ చేశారు. మేము ఎదో ఒక కార్యక్రమముపైన వారి దగ్గరకు వెడితే అయ్యా నేను రంగములోకి దూకిన సైనికునిగా కాంగ్రెసులో వుండి సేవ చేశాను. మంత్రిగా వుండి సేవచేసే అధికారము నాకు లేకపోయింది. అస్త్రశస్త్రాలులేని సైనికునివలె మంత్రిని చేశారు. హరిజనులకు సేవ చేయలేకపోతున్నానని వారు ఎంతో వాపోయేవారు. వారి సేవలు ఆంధ్రప్రదేశ్‌కి లభించినందుకు సంతోషము. ఈ సంతాప తీర్మానమును బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కల్గాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానములను బలపరుస్తున్నాను, అద్దూరి బలరామిరెడ్డిగారిని వారు విద్యామంత్రిగా వున్నప్పటినుంచి ఎరుగుదును. 1972 లో ఇండిపెండెంట్ సభ్యునిగా ఎన్నికై వచ్చారు. ఇక్కడ మాతో కూర్చొనేవారు. ఇక్కడ 1, 2 సార్లు చూశాను. కాన్సర్‌తో బాధపడి చనిపోయారు. వారి కుటుంబానికి నా తరఫున, మా పార్టీ తరఫున సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ అరిగ రామస్వామిగారు నాకు బంధువు. బూర్గులరామకృష్ణరావుగారి మంత్రి వర్గంలో మంత్రిగా పని చేశారు. అప్పటినుంచి సభ్యునిగా వుండేవారు. వారికి 85 సం. లు వున్నప్పటికి గట్టిగా పనిచేసేవారు. ఏజ్ ఫీలింగ్ వారిలో లేకుండే. అప్పుడప్పుడు పద్యాలు చదివేవారు. ప్రతిసారి అసెంబ్లీ ఎన్నికల తరువాత మొదటి సమావేశములో స్పీకర్ ఎలక్షనుకు ముందు వారే అధ్యక్షస్థానమును అలంకరించి స్పీకర్ ఎన్నిక జరిగిన తరువాత అక్కడినుంచి దిగివచ్చేవారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ యమ్. ఓంకార్ :— అధ్యక్షా, కీ. శే. బలరామిరెడ్డిగారి, అరిగ రామస్వామి గార్ల మృతిపట్ల సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానములను బలపరుస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ సి. దాస్. (సత్యవేడు) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానములను బలపరుస్తున్నాను. కీ. శే. బలరామిరెడ్డిగారు చిత్తూరు జిల్లాలో ఒక సామాన్యమైన, గౌరవమైన వ్యవసాయ కుటుంబంలో పుట్టి పట్టభద్రులై, జిల్లాలో

మొట్టమొదటి జిల్లాపరిషత్తు అధ్యక్షునిగా అయినవారు. జిల్లాలో మారుమూల గ్రామాలలో కూడ ఉన్నత పాఠశాలలు నెలకొల్పినారు. విద్యాశాఖామంత్రిగా, అటవీశాఖామంత్రిగా ఆహారశాఖామంత్రిగా వుండి సేవచేశారు. వారు రాజ్యసభ సభ్యులుగా కూడ వుండి మంచి అనుభవమును, కీర్తిని గడించిన వ్యక్తి. వారి అకాల మరణము చాల దురదృష్టకరమైనది. వారు ఇంకా జిల్లాకు, రాష్ట్రమునకు, దేశానికి సేవ చేయువలసిన తరుణము వుంది. కాని ఈనాడు మనమధ్య లేరు. మా జిల్లాలో పూజ్యనాయకులైన సంజీవరెడ్డిగారికి అవకాశము కల్పించడానికి వారి సభ్యత్వమునకు రాజీనామా చేసిన త్యాగమూర్తి. ఈనాడు వారులేని కొరత ఏర్పడినది. ఇక అరిగ రామస్వామిగారు నిరాడంబరజీవి. మంత్రిగా వుండి ఎంతో నీతి, నిజాయితీతో హరిజనులకు ఎంతో సేవ చేసినవారు. వారి మరణముపట్లకూడ నా సంతాపమును తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి కల్గాలని భగవంతుని ప్రార్థిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ మొగల్ సైపుల్లాబేగ్ (సీలేరు) :—అధ్యక్షా, కీ. శే. బలరామిరెడ్డిగారితో నాకు చిరకాల పరిచయము వుంది. జిల్లాలో సామాన్య కాంగ్రెసు కార్యకర్తగా, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా, జిల్లాపరిషత్తు అధ్యక్షులుగా, మంత్రిగా అనేక పదవులలో వుండి ఎంతో చేసినవారు. వారు ఎంతో శాంతమూర్తి, త్యాగమూర్తి. కాళహస్తి నియోజకవర్గమునుంచి ఎన్నికై, వారి సభ్యత్వానికి రాజీనామా యిచ్చి సంజీవరెడ్డిగారికి స్థానమును కల్పించిన త్యాగమూర్తి అని అందరకు తెలుసు. వారికి కోపము రావడము నేను ఎప్పుడూ చూడలేదు. వారు ఆసుపత్రిలో వుండగా మేము పోయి చూసినపుడు ఇదేమి చేస్తుందిలే. త్వరలోనే నయమవుతుందన్నారు. ఈ రాక్షసి జబ్బు వస్తే మనిషి బ్రతకడం కష్టమని తెలుసు. వారు ఎంతో సంతోషముగా ఏమాత్రము చలించకుండా సమాధానం చెప్పి పంపించేవారు. త్యాగ పురుషుడు. వారి మృతిపట్ల నా ప్రగాఢ సంతాపమును తెలియచేస్తున్నాను. అరిగ రామస్వామిగారి మృతిపట్ల ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును కూడ బలపరుస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. శాంతయ్య (పాలేరు) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానములను బలపరుస్తూ రెండు విషయాలను చెప్పదలచుకొన్నాను. బలరామిరెడ్డిగారిని గురించి చాలమంది సభ్యులు వివరించారు. నేను సభ్యునిగా వచ్చినప్పటినుంచి నేను వారిని ఎరుగుదును. వారు పేదవారికి, హరిజనుల విషయములోను ఏ కార్యక్రమమును చేపట్టినా ఎంతో సహాయమును చేస్తూ వుండేవారు. అధికారములోకి వచ్చినతరువాత పేదవారికి సహాయము కల్పించడము చాలమందికి తక్కువగా ఉంటుంది. కాని వీరు అట్లా కాదని చెబుతూ వారి మరణానికి నా సంతాపమును చెబుతున్నాను. అరిగ రామస్వామిగారు తెలంగాణా ప్రాంతములో మొదటి హరిజన నాయకుడు. 25 సంవత్సరాలు శాసనసభ్యునిగా ఉన్నారు. అట్లా వున్నవారు ఇక్కడ ఏ ఒకరిద్దరో కన్పిస్తారనుకొంటాను. 85 సంవత్సరాల వయస్సు వచ్చినప్పటికీ ఆయన స్వయంగా కారు నడుపుతూ ఉండేవారు. ఆయన హిందూమత ప్రచార విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకొనేవారు. హరిజనులు హిందూమతాన్ని వదలి క్రైస్తవ మతంగాని, మహమ్మదీయ మతంగాని తీసుకొంటుంటే ఎంతో [illegible] హిందూధర్మశాస్త్రం గురించి వారికి బోధించి హిందూమతం స్వీకరించేటట్లు

చేసేవారు. హరిజన పిల్లలకు వర్ణాంతర వివాహాలను జరిపించేవారు. అటువంటి కార్యక్రమాలలో విశేషంగా పాల్గొనేవారు. ఆయన తిరుపతి దేవస్థానం బోర్డుకు సభ్యులుగా చివరి పదవిని నిర్వహించారు. వారి ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించు గాక యని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తూ ఈ తీర్మానాలను బలపరుస్తున్నాను.

శ్రీ ఓ. వెంకటసుబ్బయ్య (వెంకటగిరి) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన ఈ రెండు సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను. బలరామిరెడ్డిగారు నా ప్రక్క నియోజకవర్గ శాసనసభ్యులుగా ఉండి. వారు చేసిన సేవ నా కళ్లారా చూశాను. కాళహస్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధిలోనికి తీసుకువచ్చారు. వారు పైకి కఠినంగా కన్పించినప్పటికి అవసరమైన పనులను పట్టుదలతో సాధించేవారు.

ఇక రామస్వామిగారు మరణించడం మన రాష్ట్రానికి, ముఖ్యంగా హరిజనులకు తీరని లోటని మనవిచేస్తున్నాను. వారు వర్ణాంతర వివాహాలను జరిపించి ఎన్నో కుటుంబాలను ఆదుకొన్నవారు. వారి రెండు కుటుంబాలవారికి నా సానుభూతి తెలియచేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాలను బలపరుస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం:—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినసంతాపతీర్మానాలతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను బలరామిరెడ్డిగారు కాళహస్తి వాస్తవ్యులు చిత్తూరుజిల్లా నివాసులు. వారు సంజీవరెడ్డిగారి శిష్యులు. సంజీవరెడ్డిగారు ఓడిపోయినతరువాత వీరు శాసనసభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి బై ఎలక్షన్‌లో సంజీవరెడ్డిగారిని గెలిపించారు. తరువాత ఆంధ్రప్రదేశ్‌కు విద్యాశాఖామంత్రిగా, వ్యవసాయశాఖామంత్రిగా పనిచేశారు. వారి హయాములో స్వర్ణముఖి, కళాశాల సాధించారు. వారి నియోజకవర్గాన్ని, జిల్లాను ముందుకు తీసుకువచ్చారు. కాంగ్రెసులో విభేధాలు వచ్చిన తరువాత 72 వ సంవత్సరంలో వారు నాతో పాటు ఇండిపెండెంట్ సభ్యులుగా ఎన్నికయ్యారు. దురదృష్టవశాత్తూ వారు క్యాన్సర్ వ్యాధితో మరణించారు. వారి మరణం మా జిల్లాకు రాష్ట్రమునకు తీరనిలోటు. వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగచేయాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తున్నాను.

ఇక, అరిగె రామస్వామిగారిని గురించి చెప్పాలంటే 1967 వ సంవత్సరములో స్పీకర్ ఎలక్షన్ వారి ఆధ్వర్యంలో జరిగింది. వారు సౌమ్యులు, మేధావులు, ఎంత చిన్నవారు కన్పించినా బాగున్నావా నాయనా అని ఎంతో ఆత్మీయతతో పలుకరించేవారు. వారు సోషల్ వెల్ఫేర్ మంత్రిగా వున్నప్పుడు నేను త్రోవలో కన్పిస్తే వారి కారులో వారింటికి తీసుకువెళ్ళి సత్కరించారు. ముఖ్యంగా వారిలో పటాటోపం అనేది లేదు. అందరు మంత్రులు వారిలాగా వుంటే ఎంత బాగుంటుందని అనుకొనేవాణ్ని. వారిని ఆదర్శంగా తీసుకొని మంత్రులందరూ పటాటోపం లేకుండా వుండాలని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. అలా ప్రవర్తిస్తే అలాంటి వారి ఆత్మ శాంతిస్తుందని చెబుతూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ వి. బి. తిరుమల్లయ్య (వికారాబాద్) :—అధ్యక్షా, రామస్వామిగారిని ఇండిపెండెంట్ సభ్యుల స్థానంలో కూర్చున్నప్పుడు చూశాను. [illegible] వ్యక్తి.

వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తు వారి మరణం పట్లనా విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను.

ఇక, అరిగె రామస్వామిగారు మా తాలూకానుండి మూడుసార్లు పోటీ లేకుండా ఎన్నికయ్యారు. నైజాం కాలం నుండి స్వతంత్ర్య పోరాటంలో పాల్గొని తరువాత ప్రజా పరిపాలనలో మంత్రులుగా వున్నారు. హరిజనులకు ఎంతో సేవ చేసిన వ్యక్తి. తిరుపతి దేవస్థానం బోర్డుకు మెంబరుగా పని చేశారు. ఆయన మరణం తెలంగాణా ప్రాంతానికి తీరనిలోటు. అటువంటి మహనీయవ్యక్తి విగ్రహాన్ని ఎక్కడయినా ప్రతిష్ఠిస్తే బాగుంటుందని సభానాయకులకు మనవిచేస్తున్నాను. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియ చేస్తు వారి అత్మకు భగవంతుడు శాంతి కలుగచేయాలని ప్రార్థిస్తు తీర్మానంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

శ్రీ ఇ. అంజనేయులు (తాడేపల్లిగూడెం) :—అధ్యక్షా, సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాలను బలపరుస్తున్నాను. పూజ్యులు బలరామిరెడ్డి గారితో తక్కువ పరిచయము అయినప్పటికి నేను ఒకటి రెండు సార్లు వారిని కలవడము జరిగింది. వారు కార్యదక్షత కలిగినటువంటి వారు. అటువంటి వారు మన మధ్యన లేకపోవడము తీరని లోటు. వారికి ఆత్మ శాంతిని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. పూజ్యులు అరిగె రామస్వామి గారితో నాకు పది సంవత్సరాల నుండి బాగా పరిచయము వుంది. వారు, వర్ణాంతర వివాహాలు చేయడానికి ప్రతి సంవత్సరము మా తాడేపల్లిగూడెము వచ్చేవారు. అక్కడికివచ్చి అక్కడ వుండే వారందరిని సమీకరించి వర్ణాంతర వివాహాలను గురించి చెప్పి ఎన్నో వర్ణాంతర వివాహాలు చేయించారు. నవ దంపతులను ఆశీర్వదించి సత్కరించేవారు. అంతేగాకుండా ఆయన అచల మతం అనే దానిని స్థాపించి ఆ మతాన్ని గురించి చాలా మందికి చెప్పి ఆ మతములో చాలా మంది శిష్యులను శిష్యరాండ్రను చేర్చుకొని ప్రతి సంవత్సరము ఒక సమావేశము జరిపి దానిని చాలా అభివృద్ధి పరిచారు. అటువంటి మహావ్యక్తి హెచ్చు వయస్సు అయినప్పటికి—పోవడము చాలా విచారకరము. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు వారు ఎంతో సేవ చేశారు. పేదలు చెప్పేది చాలా శ్రద్ధగా వినేవారు. శాంత స్వభావులు. వారికి ఆత్మ శాంతిని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు (మెదక్) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాలను బలపరుస్తున్నాను. బలరామిరెడ్డిగారు వివిధ స్థాయిలలో రాష్ట్రానికి చేసిన సేవ చిరస్మరణీయమైనది. మా ఇండిపెండెంటు సభ్యుల మధ్యన కూర్చుని మాట్లాడే వారు. మొన్న ఎన్నికలలో ఎన్నిక అయిన తరువాత వారికి క్యాన్సర్ వ్యాధి వచ్చి దానితో బాధపడుతూ అకాల మరణం చెందారు. వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను. అరిగె రామస్వామిగారు తెలంగాణ ప్రాంతములో వృద్ధనాయకులు వివిధ రంగాలలో కృషి చేసిన వ్యక్తి. పేద హరిజన కుటుంబములో పుట్టి ఉన్నత స్థాయిని అలంకరించి రాష్ట్రానికి ఎంతో సేవ చేశారు. వర్ణాంతర వివాహాల గురించి ప్రత్యేక శ్రద్ధ చూపించారు. మంత్రిగా వున్నప్పుడు కూడా చాలా నిరాడంబరముగా జీవిస్తూ వుండేవారు. వారి ఆదర్శాన్ని మనమందరము తీసుకొని వారి మాదిరిగానే

re: Demise of Sri D. Anjaneyulu, M.L.A.
re: Demise of Sri T. Chandrasekhara Reddy, M.L.A.
re: Demiee of Sri V. Kasiram, M.L.A,
re: Demise of Sri A. Madhava Rao, Ex. M. L. A.
re: Demise of Sri Siddaiah Naidu. Ex-M.L.A.
re. Demise of Sri B. P. Seshareddi, Ex-M.L.A.
re: Demise of Sri Kalluri Subba Rao, Ex-M.L A.
re. Demise of D. V. Ramaswamy, Ex-M L.A.
of Composite Madras State Legislative Assembly.
re: Demise of Sri Addukula Lakshmi Naidu, Ex-M.L.A.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, నేను యీ క్రింది సంతాప తీర్మానములను ప్రతిపాదిస్తున్నాను.

"ఆంధ్రప్రదేశ విధానసభ సభ్యులు శ్రీ డి. ఆంజనేయులు నాయుడుగారి మృతిపట్ల యీ సభవారు తమ గాఢ సంతాపమును వెలిబుచ్చుచు శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు యీ సభవారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నారు."

"ఆంధ్రప్రదేశ విధానసభ సభ్యులు శ్రీ టి. చంద్రశేఖరరెడ్డిగారి మృతిపట్ల యీ సభవారు తమ గాఢ సంతాపమును వెలిబుచ్చుచు శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు యీ సభవారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నారు."

"ఆంధ్రప్రదేశ విధానసభ సభ్యులు శ్రీ వి. కాశిరాంగారి మృతిపట్ల యీ సభవారు తమ గాఢ సంతాపమును వెలిబుచ్చుచు శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు యీ సభవారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నారు."

"ఆంధ్రప్రదేశ విధానసభ మాజీ సభ్యులు శ్రీ ఎ. మాధవరావు గారి మృతిపట్ల యీ సభవారు తమ గాఢ సంతాపమును వెలిబుచ్చుచు, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నారు."

"ఆంధ్రప్రదేశ విధానసభ మాజీ సభ్యులు శ్రీ సిద్దయ్య నాయుడుగారి మృతిపట్ల యీ సభవారు తమ గాఢ సంతాపమును వెలిబుచ్చుచు శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నారు."

"ఆంధ్రప్రదేశ విధానసభ మాజీ సభ్యులు శ్రీ బి. వి. శేషారెడ్డిగారి మృతిపట్ల యీ సభవారు తమ గాఢ సంతాపమును వెలిబుచ్చుచు శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు యీ సభవారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నారు."

"ఆంధ్రప్రదేశ విధానసభ మాజీ సభ్యులు శ్రీ కల్లూరి సుబ్బారావు గారి మృతిపట్ల యీ సభవారు తమ గాఢ సంతాపమును వెలిబుచ్చుచు శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు యీ సభవారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నారు."

"అవిభాజ్య మద్రాసు రాష్ట్ర విధానసభ మాజీ సభ్యులయిన శ్రీ డి. వి. రామస్వామిగారి మృతిపట్ల యీ సభవారు తమ గాఢ సంతాపమును

కల్లూరి సుబ్బారావుగారు రాజకీయాలలో భీష్మాచారి వంటివారు. ప్రకాశంగారు పట్టాభిగారివంటి నాయకుల కోవకు చెందినవారు. వారు మద్రాసులో కూడ యం. యల్. ఏ. గా ఉన్నారు. మనం ఈ రోజు ఇలాగ ఉన్నామంటే వారి త్యాగమే కారణం. వారి ఆత్మకు శాంతికలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తున్నాను.

డి. వి. రామస్వామిగారు మద్రాసులో యం. యల్. ఏ గా ఉన్నారు. వారు వైజాగునుంచి ఎన్నికయారు. వారు గిరిగారితో కలిసి పనిచేశారు. వారి మరణం పట్ల విచారం వ్యక్తపరుస్తూ వారి ఆత్మకు శాంతికలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తున్నాను.

లక్ష్మయ్యనాయుడుగారు శ్రీకాకుళం జిల్లా ట్రయిబల్ ఏరియాస్ అభివృద్ధికి ఎంతగానో పనిచేశారు. వారి ఆత్మకు శాంతికలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తీర్మానాలు చాలా ప్రవేశపెట్టారు నేను వాటిని పునశ్చరణ చేయనవసరంలేదు. పెద్దలు కల్లూరి సుబ్బారావు గారు, రామస్వామిగారు ఇతర శాసనసభ్యులుకూడ ఇందులో వున్నారు. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ తీర్మానములు బలపరుస్తూ వారి కుటుంబాలకు మా సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అంజనేయులు నాయుడుగారి, చంద్రశేఖరరెడ్డి, కాశీరాం, మాధవరావు సిద్దయ్యనాయుడు, శేషారెడ్డి, కల్లూరి సుబ్బారావు, డి. వి. రామస్వామి లక్ష్మయ్యనాయుడుగారల మృతిపట్ల ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలియచేస్తూ ఒకరిద్దరి గురించి చెప్పుతాను. మాధవరావుగారు నెల్లూరునుంచి జన సంఘం పార్టినుంచి ఎన్నికయ్యారు. 1967 తో వారు ఎన్నికయారు. వారు నిష్కపటి. అర్బన్ బాంకు అధ్యక్షులుగా ఉన్నారు. 67 లో శాసనసభకు ఎన్నికయినారు.

కల్లూరు సుబ్బారావుగారు ప్రముఖవ్యక్తి. మంచివ్యక్తి. నేను ఆంధ్ర యూనివర్శిటీలో విద్యార్థి అధ్యక్షునిగా ఉన్నప్పుడు వారు డిప్యూటి స్పీకరుగా ఉన్నప్పుడు విద్యార్థులతో వారివద్దకు వెళ్లాను, వారు మా విషయములన్నీ అడిగి సమంజసమయిన సమాధానాలు ఇచ్చారు. వారు అప్పట్లో ఇచ్చిన సమాధానాలు నన్ను దిగ్భ్రాంతి చేసినవి. వారి మరణంపట్ల నా విచారం వ్యక్తంచేస్తూ వారి కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నాను,

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, అంజనేయులునాయుడు, చంద్రశేఖరరెడ్డి, కాశీరాం, మాధవరావు, సిద్దయ్యనాయుడు, శేషారెడ్డి, కల్లూరు సుబ్బారావు, డి. వి. రామస్వామి, లక్ష్మయ్యనాయుడుగార్ల మృతిపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (ధర్మవరం) :—అధ్యక్షా, కల్లూరి సుబ్బారావుగారి గురించి చెప్పాలంటే ఎంతయినా చెప్పవచ్చు. వారు రాయలసీమ రాజకీయ రంగములో ప్రముఖ పాత్ర వహించారు. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు 1940 లో ఆయన ఉపన్యాసములకు ప్రభావితుడనయినాను. ఆయన మంచి వక్త, ఆ రోజులలో ఆయన ఉపన్యాసములకు హాజరుకాని విద్యార్థి అంటూ ఉండేవారుకారు అనడంలో అతిశయోక్తి లేదనుకుంటాను. స్వాతంత్ర్య ఉద్యమములో ఆయన ఉపన్యాసములు ప్రతి యువకుని ఉత్తేజపరిచేవిగా ఉండేవి. ఆయన జీవితం చాలావరకు ప్రజలయొక్క సమస్యలతోనే ముడిపడి ఉంది, వ్యక్తిగతమైన జీవితం అంటూ ఎన్నడూలేదు. ఆయన వ్యక్తిత్వం, సంస్కార ప్రియత్వం సారస్వత ప్రియత్వం అన్నీ కలిసి ఉన్నాయి. ఆయన 1955 లో శాసనసభకు వచ్చినప్పుడు మాలాంటి యువకులుకూడా ఉండేటటువంటి అదృష్టం కలిగింది. ఆయన విమర్శించే తీరు చాలా తమాషాగా ఉంటుంది: నీవు ఏమిచేస్తున్నావు-ప్రాక్టీసు చేస్తున్నావా-మాల్ ప్రాక్టీసుకూడా మొదలు పెడతావా అన్నారు. ఇన్‌ఫ్లూయన్సుని ఉపయోగించుకొని ప్రాక్టీసును, మాల్ ప్రాక్టీసు చేస్తావా అన్నటువంటి మాటను నేను మరువలేదు. నేనుఆయనకు హామీ ఇచ్చాను. అలా చేయనని. ఆయనకు ఇచ్చినటువంటి హామీని తప్పకుండా శిరసావహిస్తూ వచ్చాను ప్రకాశంగారిలాంటి నాయకుడిని ఆంధ్రకేసరిని ఆంధ్రకేసరి అనేటటువంటి శక్తి ఆయనలో మూర్తీభవించి ఉంది. ఆయన పొందినటు వంటి పదవి డిప్యూటి స్పీకర్. తరువాత ఆయన ఏ పదవీ అలంకరించలేదు. పోయిన యుగానికి ఈ యుగానికి పోల్చి చూస్తే జీవితంలో ఆయన పొందిన పదవులు చూస్తే అర్థం అవుతుంది. ఎలాంటి ప్రజాసేవ తన క్రేడిట్‌లో లేకుండా పదవులు పొందినటువంటివారు చాలామంది ఉన్నారు. కల్లూరి సుబ్బారావుగారు 16 మాసములు మాత్రమే డిప్యూటీ స్పీకర్ పదవిని అలంకరించినారు. ఆయనకు కుటుంబం అంటూలేదు, కుటుంబంఅంటూఉంటే అది అనంతపూర్, రాయలసీమ, ఆంధ్ర రాష్ట్రం. అది అంతా ఆయన కుటుంబమే. ప్రత్యేకంగా ఒక కుటుంబానికి సానుభూతి తెలియజేయడం అంటూ ఉండదు.

టి. పి. శేషారెడ్డిగారు నా జిల్లాలో ప్రముఖ వ్యక్తి. సుబ్బారావుగారు స్వాతంత్రోద్యమంలో ముందుకు ఉరికిన వ్యక్తి. కాని శేషారెడ్డిగారు జస్టిస్ పార్టీలో ఉండినటువంటి వ్యక్తి. అందరి ప్రేమను, అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి ఆయన. ఆయన కారక్టర్ అటువంటిది. ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో పదవులను అధిరోహించినారు. ఆశ్రిత పక్షపాతము, బంధుప్రీతి అనేటటువంటివి ఎన్నడూ లేవు. ఆయన జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా ఎన్నిక అయినారు. మొన్నటివరకు కూడా డిస్ట్రిక్టు కోపరేటివ్ మార్కెటింగు సొసైటీ అధ్యక్షులుగా ఉన్నారు. ఆయన ఈ పదవులను తన స్వార్థంకోసం వినియోగించుకున్నారనేటటువంటి వారు ఎవరూ లేరు. ఆయన తెల్లవారి సాంప్రదాయాలను తు. చ. తప్పకుండా అనుసరించడమే కాకుండా వారి గుణాలను చాలా నేర్చుకున్నారు. కార్యదీక్ష, పంక్చుయాలిటీ నేర్చుకున్నారు. దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని 50 సంవత్సరాల క్రితం వచ్చిందంటే అది ఆయన పుణ్యమే. దేశానికి ఉపయోగించే పద్ధతి ఏది ఎట్లా అనే టటువంటిది, కనుక్కొనేటటువంటివి ఆయనకే ఉంది. అంతేగాకుండా ఆయన ఎన్నో దానాలు చేశారు. ఇన్ని దానాలు చేసారు—ఆ పద్ధతిలో, ఈ పద్ధతిలో చేసారు

అని చెప్పలేకుండా చేసారు. బేతంచెర్లలో పెద్ద హైస్కూలు ఒకటి కట్టించారు. అలాంటి బిల్డింగు ఎక్కడాలేదనే పద్ధతిలో కట్టించారు. పశువుల ఆసుపత్రి కట్టించారు. దేవాలయాలు కట్టించారు. కళ్యాణ మంటపం కట్టించారు. అక్కడ చాపలు, చిరు చాపలు, పాత్రలు అన్ని ఏర్పాటు చేసారు. పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు ఎక్కడ ఉండాలో అవి అన్నీ బాగా స్టడీచేసి యరేంజి చేసినారు. వధూవరులు పోతే చాలు అన్నీ అక్కడే దొరుకుతాయి. తాను చనిపోతానని తెలుసుకొని అక్కడనుంచి ఎక్కడికీ తీసుకొని పోవాలో, ఏమేమి చేయాలో, ఖర్మరోజు ఎవరెవరికి భోజనాలు పెట్టాలో మొదలైనవన్ని వివరంగా వ్రాసి పెట్టారు. ఈ విధంగా 50 కవర్లు పెట్టారు. ఒక్కొక్క కవరులో ఎవరెవరికీ ఎంత ఇవ్వాలో అంతా సేవ చేసినవాళ్లకు పర్సులతో సహా పెట్టారు. శవ పేటికను శ్మశానానికి తీసుకొని వెళ్ళేటప్పుడు చిమ్మడానికికూడా డబ్బులు పెట్టారు.

ఇక చంద్రశేఖరరెడ్డిగారి గురించి, వారి అలంపూరికి మా కర్నూలుకు అయిదు మైళ్ళే దూరము. వారు కూడ గొప్పవారే. ఏది చేసినా సాహసముతో చేయడమే కాకుండా పట్టుదలతో చేసేవారు. వారి పొలాన్ని చూస్తే అలంపూరు తాలుకాలో ఇంత అభివృద్ధి పొందినటువంటి రైతు ఉన్నాడా అనిపిస్తుంది. విదేశాలనుండి ఎవరైనా గాని మనదేశానికి వస్తే, చంద్రశేఖరరెడ్డిగారి భూమిని, తరువాత ఆ భూమీ మధ్యలో ఉన్నటువంటి ఆయన కట్టినటువంటి భవనమును చూపిస్తే, హిందూ దేశములో ప్రోగ్రెసివ్ ఫార్మర్సుకు ఏమాత్రము కొరతలేదని తెలుస్తుంది. ముఖ్యంగా ఆయన ఒక మోస్టు మాడర్న్ అప్-టు-డేట్ రైతు. రైతు ఏవిధంగా నివసించాలో, ఏ విధంగా తన పొలాన్ని కాపాడుకొనాలో అనేదిఅలంపూర్‌లో ఆయన యింటికి పోయిన వారికి తెలుస్తుంది : గాని ఇతరత్రా చెప్పడానికి వీలులేదు. ఆయన కట్టిన బిల్డింగు కూడ చాలా బాగున్నది, అన్ని సౌకర్యాలతో. అది చూచినట్లయితే ఈనాటి యువ తరానికి గ్రామ ప్రాంతాలలో ఉంతడము, నివసించడం అసమంజసం కాదని తెలుస్తుంది. ఆవిధంగా వ్యవసాయ రంగములో ఒక విశిష్టత చూపించాడు. చాలా చిన్న వయస్సులోనే ఆయన అకాలమరణం చెందడం మన పార్టీకి చాలా నష్టము. వీరందరి ఆత్మలకు శాంతి కలగాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఆర్. సీతారామయ్య (కమలాపురం) :—అధ్యక్షా, కల్లూరు సుబ్బారావుగారు అయ్యపరెడ్డిగారు చెప్పినట్లు ఆంధ్రరాష్ట్రమునకే కాకుండా మొత్తము దేశానికి ఆదర్శమైన కాంగ్రెసువారు. స్వాతంత్ర పోరాటములో రాయలసీమ జిల్లాలలో మాలాంటివారు ఆ ఉద్యమములో పాల్గొనగలిగామంటే వారియొక్క నాయకత్వములోనే. వారు ప్రతి తాలూకాలోను గ్రామగ్రామానికి వెళ్ళి స్వాతంత్ర ఉద్యమాన్ని నడిపించినటువంటి మహనీయులు. నిస్వార్థమైన ప్రజాసేవకులు అటువంటివారు మరణించారు అంటే మన కాంగ్రెసుకు, మన దేశానికి చాలా నష్టమైన విషయము. సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకరోజు భోజనానికి పోతూ రాత్రిపూట తమాషాగా మాట్లాడుకొంటూ వచ్చాడు. ఆ సందర్భంలో కల్లూరు చంద్రమౌళిగారు, ప్రకాశంగారు ఆర్యదేవరకాశేశ్వరరావుగారు వారు ఎట్ల నడిచేది, ఎట్ల మాట్లాడేది అదంతా చాలా తమాషాగా చూపించారు. ఆవిధంగా అన్ని విషయాలతో ఆయన సర్వజ్ఞుడని చెప్పవచ్చు.

ఆయనది నిరాడంబరమైన జీవితము దేశము ఎట్లా బాగుపడుతుంది అనే దాన్ని గురించి సర్వదా ఆయన దేశాన్ని దృష్టిలో పెట్టుకొన్నటువంటి మహానీయుడు. అటువంటి వ్యక్తి. గౌరవనీయ అయ్యపరెడ్డిగారు చెప్పినట్లుగా, వారు రావలసిన అధికారానికి రాలేకపోయాడు. దానిని గురించి వ్యాఖ్యానించవలసిన అవసరం లేదు. ఎవరికి ఎంతెంత ప్రాప్తో అంతేవారికి వస్తుందని నా అభిప్రాయము. వారివారియొక్క గొప్పతనాన్నిబట్టి వారికి తగిన అధికారము రావడం అనేది ప్రపంచ చరిత్రలో లేదు. నేను చాలా కాలము వారివద్ద సభలలో పాల్గొనడం జరిగింది, వారితో గ్రామాలకు వెళ్ళడం జరిగింది. అటువంటి దేశభక్తుని కోల్పోయినందుకు గాఢ విచారాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి భగవంతుడు ఆశీస్సులను ఇవ్వవలెనని వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ జి. సోమశేఖర్ (హిందూపురం):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. కల్లూరు సుబ్బారావుగారు నా నియోజక వర్గమువారు. వారి గ్రామానికి మా గ్రామానికి 4 మైళ్ల దూరము. సుబ్బరావుగారు చిన్నప్పటినుండి, ఈ కాంగ్రెసు సంస్థకు స్వాతంత్ర్యము రాకముందునుంచి కూడ ఎనలేని సేవ చేశారు. సంజీవరెడ్డిగారు ఇంటర్‌మీడియట్ చదివేటప్పుడు, పరీక్ష వ్రాస్తూ ఉన్నప్పుడు వారిని కాంగ్రెసు ఉద్యమములోనికి లాగారు. తరువాత ఒకప్పుడు వారు ఢిల్లీకి వెళ్లతూఉంటే అప్పుడు వారికి ఛార్జికి కూడ డబ్బు లేకపోతే ఎవరితోనో వారికి టికెట్ ఇప్పిస్తే వెళ్లారు. తరువాత మీకు ఎవరు మంత్రిగా ఉండాలని సుబ్బరావుగారిని అడిగినప్పుడు, తమ శిష్యులైన సంజీవరెడ్డిగారిని మద్రాసు రాష్ట్రములో మంత్రిగా చేసిన సందర్భములో అది ఒప్పుకొన్నాడు. నా శిష్యుడు మంత్రి అయినాడని చాలా సంతోషపడ్డాడు. సుబ్బరావుగారు రాయలసీమ పితామహుడు పద్మశ్రీ అనే బిరుదు కూడ పొందారు. వారివల్లనే ఆంధ్ర రాష్ట్రములో అనంతపురము జిల్లా అనేది ఉన్నదని ఇండియాలో అందరికి తెలియడం జరిగింది. వారు చనిపోయినప్పుడు వారి శవాన్ని కాల్చడానికి కూడ యింటిలో చిల్లిగవ్వ కూడ లేదు. అప్పుడు పెద్దలందరు వసూలు చేసి ఆయన కర్మలు జరిపించారు. తరువాత వారి యింటికి ముఖ్యమంత్రిగారు వచ్చి పరిస్థితులు చూచిన తరువాత, వారు సేవలను గుర్తించి వారి కుటుంబానికి 500 రూపాయలు ఫామిలీ పెన్షన్ కూడ ముఖ్యమంత్రిగారు శాంక్షన్ చేశారు. అందుకు వారికి నా హృదయపూర్వక వందనాలు తెలుపుతున్నాను. సుబ్బరావుగారు హిందూపురములో సేవా మందిరము కట్టించారు. ఇప్పుడు మంత్రిణిగా ఉన్న లక్ష్మిదేవిగారిని అక్కడే చదివించారు. ఆమె బీద స్థితిలో ఉండగా ముఖ్యంగా సుబ్బరావుగారే వారిని అక్కడ చేర్పించి, వారు బి.ఎ., బి.ఇడి. అయ్యేవరకు కూడ సుబ్బరావుగారే వారికి డబ్బులు ఇచ్చి చదివించారు. ఎంతోమంది, బ్రహ్మానందరెడ్డిగారు, పి. వి. నరసింహారావుగారు కూడ ఆయన పరువులు మోశారు. నేను చూశాను. నేను ఇంత వాడైనానంటే ఆయనే ముఖ్యకారకుడు. మా తండ్రిగారికి వారితో చాలా పరిచయము. నీ కుమారుని నా దగ్గరకు పంపించమని చెప్పి [illegible]

వచ్చాడంటే అందులో ఏమీ సందేహము లేదు. వారిని నేను గురువుగా భావిస్తున్నాను, గురువుకు పంగనామాలు పెట్టేవారు కూడ ఉన్నారు. వారిని గురించి ఈ సందర్భంలో మాట్లాడదలచుకోలేదు. తరువాత లేపాక్షి నా నియోజక వర్గంలోనిదే. సుబ్బరావుగారు దానిని చాలా అభివృద్ధి చేశారు. వారు లలిత కళలను కూడ చాలా అభివృద్ధి చేశారు. వారు కవులు, మహా త్యాగశీలురు కూడ. నీతినిజాయితీకి పేరు పొంది ప్రకాశం తదితరుల కోవకు చెందినటువంటి వారు. కాంగ్రెసు సంస్థలో నీతినిజాయితీగా ఉంటూ దేశానికి చాలా సేవ చేసినటువంటి మహానుభావులు సుబ్బరావుగారు. వారికి పెరాలిసిస్ వచ్చి బాధపడుతూ ఉండగా ప్రసిడెంటు గిరిగారు కూడ అక్కడికి వచ్చి చూచిపోయారు, చూచి వారు కూడ చాలా బాధపడ్డారు. మన ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో కూడ మనము సమైక్యంగా ఉంచేనే బాగుంటుందని వారు ఒక స్టేట్‌మెంటు కూడ ఇచ్చినారు. ఆంధ్ర దేశము సమైక్యతగా ఉండడమే మంచిదని, వారికి అప్పుడు మాట్లాడడానికి చేతగానప్పటికి, వ్రాత ద్వారా స్టేట్‌మెంటు ఇచ్చినారు. ముఖ్యంగా వారు నీతికి, ధర్మానికి, కట్టుబడి కాంగ్రెసు సంస్థను పటిష్టము చేసినవాళ్ళలో వీరు ముఖ్యులు అని మనవిచేస్తూ వారి కుటుంబానికి శాంతి చేకూరవలెనని, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానంతో నేను ఏకీభవిస్తున్నాను. పద్మశ్రీ కల్లూరు సుబ్బారావుగారు ఒక మాసం క్రిందట దివంగతులైనారు. వారు సుమారు 50 సంవత్సరాలు ప్రజాసేవ చేశారు. గాంధీగారి నాయకత్వంలో అచంచలమైన విశ్వాసంతో, ఆత్మశుద్ధితో మన దేశ స్వాతంత్ర్యానికై ఉత్తేజకరమైన బ్రహ్మాండమైన ఉద్యమాన్ని వారు సాగించినారు. ఒక అనంతపురం జిల్లాలోనే కాకుండా మొత్తం రాయలసీమ, ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రతి గ్రామంవారు తిరిగి దేశ స్వాతంత్ర్య సముపార్జనకొరకు ఉత్తేజకరమైన ఉపన్యాసాలు ఇచ్చి పాటుపడినారు. వారి ఉపన్యాసాలు విని ఏమీ తెలియని పామరులుకూడ స్వాతంత్ర్యయోధులుగా తయారై దేశ స్వాతంత్ర సముపార్జనకొరకు జైళ్లకు వెళ్ళటానికి తయారైనారంటే కల్లూరు సుబ్బారావుగారు ఎంతటి మహానుభావులో బోధపడుతుంది. వారియొక్క గంభీరమైన ఉపన్యాసము యువకులను ఉత్తేజపరచి, ఎంతోమంది సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైళ్ళకు పోయే పరిస్థితులు ఏర్పడినవి. అనంతపురం జిల్లాలో వారు రాజకీయ విద్యాలయాలు నెలకొల్పి యువకులను క్రమశిక్షణ కలిగిన యోధులుగా తయారుచేసి బ్రిటీష్ ప్రభుత్వంపైన సమరం సాగించేదానికి పాటుపడ్డారు. వారికి ఉన్న క్రమశిక్షణ చూస్తే ఎంతో ఆనందంగా ఉంటుంది. మన మాజీ ముఖ్యమంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్‌గా ఉండినటువంటి సంజీవరెడ్డిగారు ప్రప్రథమంగా వారి శిష్యరికంలో ఉండి- మనదేశంలో మహానాయకులుగా అయినారంటే- కల్లూరి సుబ్బారావుగారి దయాదాక్షిణ్యంవల్ల, వారి బలువవల్ల అయినారని చెప్పకతప్పదు వారి శిష్యులు ఎంతోమంది ప్రముఖులైన నాయకులు అయినారు, కల్లూరు సుబ్బారావుగారు చేసిన తపస్సు, పడిన కష్టము ఫలితము ఇంకొకరు అనుభవించారు. వారు పెద్ద పదవులలోకి పోలేదుగాని యితరులు పెద్ద పదవులలోకి రావటానికి

పాటుపడ్డారు. వారు తమకోసం ఏమీ ప్రయోజనం పొందలేదు. వారు ప్రజాఉద్యమంలో పాల్గొనటమేకాకుండా, కళాకారులను, కవులను సమావేశపరచి, సన్మానంచేసి, గౌరవించి కళాపోషణ చేశారు. కవిత పెంపొందటానికి ప్రయత్నంచేశారు. లేపాక్షి దేవాలయములోని శిల్పకళా సంపద దేశంలో ఉన్న ముఖ్యమైన శిల్ప కళలలో ఒకటిగా ఉన్నదని దేశంలో ప్రచారం చేసి- ఆ శిల్పకళా నైపుణ్యాన్ని అందరికి చూపించారు. మొదట మా ప్రాంతాన్ని దత్తమండలం అని పిల్చేవారు. మాది దత్తమండలంకాదు, కృష్ణదేవరాయలు ఏలిన ప్రాంతం, రాయలసీమ- అని దత్తమండలమును రాయలసీమగా పేరు రావటానికి కావలసిన కృషి చేశారు. మాలాంటి యువకులు ఈనాడు ఈ స్థితికి వచ్చామంటే వారు పెట్టిన భిక్ష అని చెబుతాను. ఈనాడు చైతన్యవంతమైన యువకులు ఇంత ఉత్సాహకరంగా ముందుకువచ్చి పనిచేస్తున్నారంటే వారు చేసిన సేవయే కారణము. వారు గత కొద్ది మాసాలుగా పార్శ్వవాయువుతో మంచంపట్టి బాధపడినారు, వారికి చాలా కష్టమైన దినాలు ఏర్పడ్డాయి. రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరిగారు ప్రత్యేకంగా హిందుపురం వెళ్ళి వారిని చూశారంటే—కల్లూరి సుబ్బారావుగారి ఎడల వారికి ఎంత ప్రగాఢమైన విశ్వాసం ఉన్నదో, సుబ్బారావుగారు దేశానికి చేసిన సేవ ఎంత ప్రగాఢమైనదో మనకు బోధపడుతుంది. ఈనాడు వారి కుటుంబం చాలా దీనావస్థలో ఉంది. అది చూసి, మన ముఖ్యమంత్రిగారు వారి కుటుంబానికి నెలకు రూ. 300 లు చొప్పున శాంక్షన్ చేయటం చాలా సంతోషము. వారి కుటుంబ పోషణకు ప్రభుత్వం ఇంకా తోడ్పడితే బాగుంటుంది. వారి పిల్లలు చాలా అధ్వాన్న స్థితిలో వున్నారు, ప్రభుత్వం వారి పిల్లల బాగు చూడవలసిన అవసరం ఉంది. కల్లూరు సుబ్బారావుగారు మనకు లేరు. వారియొక్క ఆశయాలు మనకు మిగిలిపోయాయి మనం వారియొక్క ఆశయాలను పాటించి దేశం ముందుకు పోవటానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. వారి ఆదర్శాలను పాటించి మనమంతా ప్రజాసేవ చేయటానికి తోడ్పడాలని కోరుతూ, వారి ఆత్మకు శాంతి కలుగుగాక-అని సర్వేశ్వరుని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ, నాకు యీ అవకాశం యిచ్చిన తమకు కృతజ్ఞతలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటరెడ్డి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను కల్లూరు సుబ్బారావుగారి విషయం తెలియనివారు యిక్కడ ఎవరూ లేరు. పూజ్యులు కల్లూరు సుబ్బారావుగారిని కీర్తిశేషులని పిలుస్తున్నందుకు చాలా విచారంగా బాధగా ఉంది కల్లూరు సుబ్బారావుగారు జాతీయ నాయకులలో ప్రథమ శ్రేణికి చెందిన నాయకులని మనవిచేస్తున్నాను. వారు పేదల మనిషి, బీదల మనిషి, ప్రజల మనిషి అని మనవిచేస్తున్నాను. కల్లూరు సుబ్బారావుగారి జీవితం ప్రకాశంగారి జీవితం మాదిరే గడిచింది అని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. వారు స్వాతంత్రసమరంలో అనేక కిష్టాలకు, ఇబ్బందులకు గురికావటమే కాకుండా అనేకమంది కార్యకర్తలను ఎంతోమంది నాయకులను కూడ తయారుచేసిన గొప్ప నాయకులని మనవి చేస్తున్నాను. వారు తయారుచేసిన నాయకులలో సంజీవరెడ్డిగారు ఒకరు అని మనవిచేస్తున్నాను. సుబ్బారావుగారు ఒక్క రాజకీయ రంగంలోనేకాదు, కళారంగంలో, సాహిత్యరంగంలో ఎంతో సేవచేసిన

మహానాయకులు. వారితో నాకు సాన్నిహిత్యం నా విద్యార్థిదశనుంచి ఉంది. వారు 1960 వ సం. లో హిందూపురం నియోజకవర్గంనుంచి ఎన్నికలలో పోటీచేయటం జరిగింది. ఆ ఎన్నికలలో నేను జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా వారికి ప్రచారం చేయటం నాకు ఒక అదృష్టమని మనవిచేస్తున్నాను. ఒక సంవత్సరంనుంచి వారు పార్శ్వవాయివుతో బాధపడతూ మంచంమీదనే జీవితంఅంతా గడుపుతూ, చివరకు మంచంపైననే వారు పోవటం జరిగింది. వారియొక్క బీదతనం గమనించి మన ప్రభుత్వం వారి కుటుంబానికి నెలకు రూ. 300 లు పింఛన్‌గా మంజూరు చేసినందుకు మన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. వారియొక్క మరణం మన రాష్ట్రానికే కాదు, మన దేశానికే తీరని లోటని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. అంజనేయులుగారితోనాకు 1969 సంవత్సరంనుంచి పరిచయం యున్నది. చాల సౌమ్యుడు, మితభాషి. 1969 లో అనంతపురం నియోజకవర్గంలో పోటి చేసిన సందర్భంలో వారు చితూరుజిల్లా నుంచి జీపుతీసుకువచ్చి ఆ రోజు అనంతపురంలో గడిపి వారుచేసిన సహాయాన్ని మరచిపోలేకుండా ఉన్నాను. సాటి సభ్యులలో కూడ చాలమంచిపేరు తెచ్చుకున్నారు. చిత్తూరు జిల్లాలోకూడ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారు. వారు చిత్తూరు నియోజకవర్గం శాసనసభ్యులు వారి యొక్క మరణానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నాము.

చంద్రశేఖరరెడ్డిగారు అలంపురం నియోజకవర్గమునకు చెందినవారు. శాసన సభలో చూస్తూ ఉన్నాను. వారు చాల చక్కగా మాట్లాడేవారు వారియొక్క మరణంకూడ తీరనిలోటని మనవి చేస్తున్నాను.

శేషారెడ్డి కర్నూలు జిల్లాకు చెందిన పెద్ద నాయకులు. వారు అనేక పదవులు కడు సమర్థతతో నిర్వహించిన వారు. వారియొక్క మరణం వారి జిల్లాకే కాదు. మన రాష్ట్రానికి తీరనిలోటని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులందరు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, నా సంతోషాన్ని వారి కుటుంబాలకు తెలియజేయాలని ప్రార్థిస్తున్నాను.

Sri H. Satyanarayana (Adoni) :—Mr. Speaker, Sir, I join the Chief Minister and other Members and agree with the sentiments that have been expressed by the other Hon. Members of this house Of the several people on the list, I know only 2 or 3 people about whom I would like to speak.

First and foremost, of Mr. Kalluri Subbarao, I can say in one sentence-he was really a leader of leaders. Perhaps most of his friends who are here were swept off our feet only due to Mr. Subbarao's oratory In these days, in the years 1930 to 1932 and also in the latter years when I was in the college I had the opportunity to hear him. Probably his speeches were responsible, as my friend Mr. Ayyapu Reddy has said, for his friends to get into this vortex of politics. Mr. Kalluri Subbarao was not only a great orator in Telugu, but he was equally great in Kannada also; many people may not know this. Whenever we met, we used to speak

in Kannada. He had also a sense of humour ; while he could laugh at others, the greatest thing was that he could laugh at himself; most of our politicians lack this, but in Mr. Subbarao I found that He was not only a leador of Rayalaseema but he was a leader of the entire Andhra Pradesh, if not India. I pray God that his soul may rest in peace.

The other gentleman is Mr. D. Rama swamy. It may be very strange to say that I know him because he comes from Visakhapatnam district and I from Kurnool ; but we met in strange circumstances in Alipuram Jail in 1942. He was exceptionally a good man, a spiritual man. It was he who used to recite slokas of Geetha and all of us used to repeat them. Probably it was his influence that made most of us some sort of spiritual people and the strange thing is he could even influence my friend, Com. A.S.K. Iyengar who used to say "See, this old man is also influencing me." His sauvemanners and fine courtesies we cannot forget. His care for dress was meticulous and we used to all him "Prince Charming" of Alipuram jail. Such was his nature and I pray God- "Let their souls be in peace".

శ్రీ ఇ. గోపాలరెడ్డి (సూర్యాపేట) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ అంజనేయులుగారి గురించి కొన్ని వాక్యాలు చెప్పిముగిస్తున్నాను. అంజనేయులుగారు చిత్తూరు వియోజకవర్గ శాసనసభ్యులు. సామాన్య కాంగ్రెస్ కార్యకర్తగా వారితో పని చేసే భాగ్యం నాకు కలిగింది. వారు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అయిన తరువాత కూడ నేను పి. సి సి. లో మెంబర్‌గా ఉండి వారి అడుగుజాడలలో కాంగ్రెస్‌కు సేవ చేసినాను. వారు చాల పేద కుటుంబం నుంచి వచ్చినవారు. కాని ధనికవర్గం అంతా ఎదిరించి ఓడించాలని అనుకొన్నా వారు భయపడలేదు. వారిని అశేషమైన జనం బలపరుస్తూ వచ్చారు. వారు కాంగ్రెస్ అధ్యక్షులుగా జిల్లాకు చేసిన సేవ ఎనలేనటువంటిది. మరచిపోలేనటువంటిది. వారు శాసనసభ్యులు అయిన తరువాత, పార్లమెంట్ సభ్యులు అయిన నరసింహారెడ్డిగారు జిల్లా అధ్యక్షులు అయిన తరువాత నేను సెక్రటరీగా పని చేసినాను. వారిది చాల నిరాడంబరమైన జీవితం. చాల నిస్వార్థపరుడు. వారు మనస్సు బాగాలేకపోతే, ప్రతి ఆదివారం అంజనేయస్వామి గుడికి వెళ్లేవారు మమ్మల్నికూడ తీసుకుపోయేవారు. వారికి భక్తి కూడ ఎక్కువ అటువంటివారు లేకపోవడం చాల విచారకరమైన విషయం. నిరాడంబరంగా నిస్వార్థంతో సేవచేసిన మహానీయుడు.

కల్లూరి సుబ్బారావుగారు మన అందరికి తెలుసు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా యావద్భారతదేశానికి కూడ, ఉద్యమాలన్నిటిలో పాల్గొని అనేక సలహాలు యిచ్చినటు వంటి వారు మనలో లేకుండా పోయినారు. వారి మరణానికి సంతాపాన్ని తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు కూడ సంతాపాన్ని తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని నేను భగవంతుని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె ముత్యాలు (సాలూరు) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. 1957-62 మధ్య కాలంలో శ్రీ లక్ష్మి నాయుడుగారు శాసనసభలో సభ్యుడుగా ఉన్నారు. అక్కడంతా గిరిజనులు,

గుమ్మలక్ష్మీపురం ఏరియా. నక్సలైట్ ఏరియా ఏ గ్రామానికికూడ రోడ్ లేని రోజులు. అప్పుడు నాకు ఆయనతో పరిచయం కలిగింది. అప్పుడు నేను ఏజెన్సీ ఏరియాలో టీచర్‌గా పని చేసే వాడిని. టీచర్స్ అసోసియేషన్ సెక్రటరీగా ఆయనను సన్మానించవలసిన సందర్భంలో, గిరిజనుల కష్టసుఖాలు, ఆ ఏరియా కష్టసుఖాలు చెప్పవలసిన సందర్భంలో వారితో నాకు పరిచయం కలిగింది. అప్పటికి ఆయన చాలా వయసు మారిన వ్యక్తి అయినప్పటికి, ప్రతి గ్రామానికి, పల్లె పల్లెకూ తిరిగి గిరిజనుల శ్రేయస్సు కొరకు కృషి చేస్తూ వుండేవారు. వైజాగ్ గిరిజన కార్పొరేషన్‌లో యాక్టివ్ మెంబరుగా వుండేవారు. ఆ విధంగా ఆయన ఎంతో సేవ చేసినవారని మనవిజేస్తున్నాను. నువ్వు గిరిజనుడివి, వారి శ్రేయస్సుకు, అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. అక్కడ నుంచి పిల్లలను హైదరాబాదుకు తీసుకువచ్చి, రేడియో ప్రోగ్రామ్ - బుర్రకథ మొదలైనవి - ఏర్పాటు చేయించారు. గిరిజనుల శ్రేయస్సు కొరకు, వారి అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేసిన వ్యక్తి. వారి మృతికి నా సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన యీ సంతాప తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. వీరిలో మా జిల్లాకు చెందిన శ్రీ టి. చంద్రశేఖరరెడ్డిగారు మాకు బాగా సుపరిచితులు. వారు చాలా ధైర్యశాలి. వారు జీవితములో, చాలా పట్టుదలతో, ఏ కార్యమైనా సాధించేవారు. ఈ పర్యాయం వారు ఎన్నుకోబడినప్పటికి, దురదృష్టవశాత్తూ కొన్ని సంవత్సరాలుగా వారు జబ్బుకు లోనై, బాధపడుతూ మృతిచెందారు. వారియొక్క ధైర్యానికి ఎన్నో ఉదాహరణలు వున్నాయి. రజాకార్ మూవ్‌మెంట్ సమయంలో వారు బోర్డర్‌లో వుండి, వారు అనుచరులతో తుపాకులు పట్టుకుని పోరాటం జరిపిన వీరుడు. వారు అకాల మరణానికి గురికావడం ప్రత్యేకంగా మా జిల్లాకు చాలా నష్టమని నేను తెలియజేయడంలో సందేహించడం లేదు. మనిషనేవాడు మరణించడం సహజం; కాలగర్భములో కలిసిపోవడం జరుగుతూ వుంటుంది. కాని, అకాల మరణానికి గురి అయినప్పుడు మాత్రం మనం బాధపడతాం. వారి ఆత్మకు శాంతి చేకూర్చవలసినదిగా భగవంతుని ప్రార్థిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయ పూర్వకంగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :—శ్రీ డి. ఆంజనేయులునాయుడుగారు, శ్రీ టి. చంద్రశేఖర్ రెడ్డిగారు, శ్రీ వి. కాశీరామ్‌గారు, శ్రీ ఎ. మాధవరావుగారు, శ్రీ సిద్దయ్యనాయుడుగారు, శ్రీ [illegible] పి. శేషారెడ్డిగారు, శ్రీ కల్లూరు సుబ్బారావుగారు, శ్రీ డి. వి. రామస్వామిగారు - శ్రీ అడ్డూరు లక్ష్మనాయుడు........యీ పెద్దలంతా ఎంతో సేవ చేసి, మనలను విడిచిపోయినందుకు ఎంతో విచారం, దుఃఖం కలుగుతున్నది. ప్రత్యేకంగా శ్రీ కల్లూరు సుబ్బారావుగారు — వారు నాకు కూడా గురుతుల్యులు — ఆయనను గుర్తించి కూడా గౌరవ పత్రములు ప్రస్తావన చేశారు. కాని, ఒకటి మాత్రం చాలా [illegible] కారణభూతమైనది. ఇంతటి, ఎనలేని సేవ చేసిన, విశిష్ట వ్యక్తి,

ఆఖరు సమయములో ఎంతటి దీనస్థితిలో, కష్టదశలో వున్నారో తెలుసుకున్నప్పుడు చాలా విచారం కలుగుతున్నది. ఈ పరిస్థితులు తెలుసుకుని ప్రభుత్వం వెంటనే వారి కుటుంబానికి సహాయం చేసినందుకు చాలా సంతోషం.

ఇట్లాగే కర్నూలు జిల్లా నుంచి (శ్రీ) బి. పి. శేషారెడ్డి గారు ఆయన ఏ రాజకీయ పక్షములో వున్నప్పటికి, మంచి సేవచేసినవారు, ఎంతో గౌరవానికి పాత్రులయిన పెద్దలు. ఇతర మిత్రులంతా కూడా, మన శాసనసభ ద్వారా, యితరత్రా కూడా ఎంతో సేవజేసి, యీ నాడు లేకపోయినందులకు విచారిస్తూ, సభా నాయకులు, ప్రతిపక్షనాయకులు, గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ వారందరి ఆత్మకు సర్వేశ్వరుడు శాంతి చేకూర్చాలని కోరుతూ, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ, రెండు నిమిషాలు మౌనాన్ని పాటించి, వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ, యీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిద్దాం.

(గౌరవ సభ్యులు తమతమ స్థానాలలో నిలువబడి రెండు నిమిషాలసేపు మౌనాన్ని పాటించిరి)

The question is :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri D. Anjaneyulu Naidu, Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved famlly."

The Motion was adopted nem con all members standing.

The question is :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri T. Chandrasekhara Reddy, Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The Motion was adopted nem con all members standing.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demisee of Sri V. Kasi Ram, Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The Motion was adopted nem con all members standing.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri A. Madhava Rao, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sypmathy to the members of the bereaved family."

The Motion was adopted nem con all members standing.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Siddaiah Naidu, a former Member of the Andhra Pradesh Legisletive Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The Motion was adopted nem con all members standing.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri B. P. Sesha Reddy, a former Member of the Andhra Pradesh Legislative Assembly and conveos its deep sense of sympathy to the members of the bereaved family."

The Motion was adopted nem con all members standing.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Kallur Subba Rao, a former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The Motion was adopted nem con all members standing.

The question is :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri D. V. Ramaswamy a former Member of the Composite Madras State Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The Motion was adopted nem con all members standing.

The question is :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri A. Lakshmi Naidu, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympath y to the members of the bereaved family."

The Motion was adopted nem con all members standing.

మిస్టర్ స్పీకర్ :— ఈ సభ ఇంతటితో వాయిదా పడుతున్నది. తిరిగి పునస్సమావేశం సోమవారం, 21-1-74న, ఉదయం 8—30 గంటలకు,

(The House then adjourned to meet again at 8-30 A. M. on Monday, the 21st day of January 1974.)